విద్యా మంత్రిత్వశాఖ
MINISTRY OF EDUCATION

# మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్

## నీలి పుస్తకం

**Telugu - తెలుగు**

# జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి

**జి-7, సెక్టార్-10, ద్వారక, న్యూఢిల్లీ -110075**

మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్) చిహ్నం మార్గదర్శకునికి, మార్గదర్శకత్వ పొందేవ్యక్తికి మధ్య సహకార వ్యవస్థను సూచిస్తుంది. పరస్పర వృత్తిపరమైన అభివృద్ధి కోసం నేర్చుకోవడం, ప్రతిబింబించడం, సామర్థ్య నిర్మాణం కోసం పంచుకోవడం వంటి విషయాల్లో స్ఫూర్తిదాయకతను ఈ వ్యవస్థ పెంపొందిస్తుంది. ఈ చిహ్నంలోని నారింజ రంగు సానుకూలత, ఆశావాదం, చైతన్యం, ఉత్సాహం, ఆత్మీయతలను ప్రతిబింబిస్తుంది. రాయల్ బ్లూ రంగు జ్ఞానం, నిజాయితీ, విశ్వసనీయత, బాధ్యతలను సూచిస్తుంది. ఈ లక్షణాలన్నీ మార్గదర్శకత్వానికి అవసరం.

**Dharmendra Pradhan**
Hon'ble Minister for
Education; Skill Development
and Entrepreneurship
Government of India
Shastri Bhawan
New Delhi-110001

**ధర్మేంద్ర ప్రధాన్**
గౌరవనీయ విద్య, నైపుణ్యాభివృద్ధి
& వ్యవస్థాపన శాఖల మంత్రి
భారత ప్రభుత్వం
శాస్త్రి భవన్
న్యూఢిల్లీ-110001



# సందేశం

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020 ప్రతి విద్యార్థికి సమ్మిళిత, సమాన అభ్యసన వాతావరణాన్ని సృష్టించడానికి ఉపాధ్యాయులకు అధికారం ఇచ్చే పరివర్తనాత్మక విద్యా వ్యవస్థను ఊహించింది. కానీ ఈ దృష్టి ఒక ముఖ్యమైన అంశం మీద ఆధారపడి ఉంటుంది. ఆ అంశం సాధికారత కలిగిన ఉపాధ్యాయులు.

మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను ఈ విద్యా విధానం గుర్తిస్తుంది. ఈ దార్శనికతకు అనుగుణంగా మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్) భారతదేశంలోని పాఠశాల ఉపాధ్యాయులందరికీ మార్గదర్శకత్వ సహకారాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను మెరుగుపరించేందుకు, వృత్తిపరమైన వృద్ధిని వికాసాన్ని అందించేందుకు ఉపాధ్యాయులకు సహకరించి, సాధికారత కల్పించే మార్గదర్శకుల అనుసంధానాన్ని రూపొందిస్తుంది. ఈ వ్యవస్థ కేవలం సహకారం అందించేందుకే కాదు - ఉపాధ్యాయుల సామర్థ్యాలను వెలికితీసేందుకు కూడా. కఠినమైన, నిరంతర మార్గదర్శకత్వం పొందడం ద్వారా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలరు. తద్వారా వారి విద్యార్థుల విభిన్న అభ్యసన అవసరాలను తీర్చగలరు. విద్యార్థుల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని సృష్టించగలరు.

జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సిటిఈ), మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్.ఎమ్.ఎమ్.) పై నీలిపుస్తకం అభివృద్ధి చేసింది. ఈ సమగ్ర పత్రం కరదీపిక కంటే ఉన్నతమైంది. ఉపాధ్యాయులకు, మార్గదర్శకులకు స్పష్టమైన లక్ష్యాలు, ప్రభావవంతమైన వ్యూహాలు, ఆచరణాత్మక మార్గదర్శకాలను రూపొందించడాన్ని వివరించింది. మన ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో పెంపొందించుకోవాల్సిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను సమకూర్చడానికి ఇది నిర్మాణాత్మక చట్రాన్ని అందిస్తుంది. చలనశీల ప్రపంచంలో మనుగడ సాగించడమే కాకుండా అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్న తరాన్ని నిర్మిస్తుంది.

ఈ చొరవకు నాయకత్వం వహించినందుకు జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలికి(ఎన్సిటిఈ)నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ పత్రం ఉపాధ్యాయులకు, మార్గదర్శకులకు ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుందని, బోధన,అభ్యసనలలో ఉత్తమత్వానికి మార్గనిర్దేశం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

(ధర్మేంద్ర ప్రధాన్)

NMM
NATIONAL MISSION FOR MENTORING




**అన్నపూర్ణా దేవి**

గౌరవనీయులైన విద్యాశాఖ

సహాయ మంత్రి

విద్యామంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం


# సందేశం

జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సిటిఈ)శ్రద్ధగా రూపొందించిన (ఎన్ఎమ్ఎమ్) పై ఈ నీలిపుస్తకం  వినూత్న మైలురాళ్లను సూచిస్తుంది. మార్గదర్శకత్వం పొందే పాఠశాల ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా పలువురు నిపుణులను మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్(ఎన్ఎమ్ఎమ్) గుర్తించింది. ఈ విధంగా విద్యలో పరివర్తనాత్మక విధానాన్ని పరిచయం చేసింది. చలనశీల మార్గదర్శకులకు, మార్గదర్శకత్వం తీసుకునేవారికి మధ్య పరస్పర చర్యల కోసం సాంకేతికతను ఉపయోగించుకునేలా ఈ వ్యవస్థ కృషి చేస్తుంది. పరస్పర వృత్తిపర వికాసాన్ని  రూపొందించడంలో ఉపాధ్యాయులు పోషించే అమూల్యమైన పాత్రను ఈ వ్యవస్థ నొక్కి చెబుతుంది. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సిటిఈ)బృంద  అంకితభావాన్ని ప్రతిబింబించే ఈ అద్భుతమైన ఉపాధ్యాయ-కేంద్రీకృత కార్యక్రమం గురించి సమగ్ర అంతర్దృష్టులను ఈ పత్రం అందిస్తుంది.

నేను వారి ప్రయత్నాలను అభినందిస్తున్నాను.  అధ్యాపకులను శక్తిమంతులను చేయడం, మన దేశంలో వివేకవంతమైన విద్య  భవిష్యత్తును పెంపొందించడంలో మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్)  నిర్వహించే పాత్ర కోసం ఎదురు చూస్తున్నాను.
మీరు విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

**************************************************************************************************




**సంజయ్ కుమార్ ఐ ఎ ఎస్**

కార్యదర్శి

పాఠశాల విద్య & అక్షరాస్యత

విభాగం

విద్యా మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం


# సందేశం


బోధనాభ్యసనల్లో సరళత, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన విద్య ప్రాధాన్యతను జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి)2020  నొక్కి చెబుతుంది. ఉపాధ్యాయుల కోసం రూపొందించిన మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్(ఎన్ఎమ్ఎమ్) వృత్తి నిపుణులు, సామర్థ్యం కలిగిన వారి కోసం వేదికలను  అందిస్తుంది. ఇక్కడ వారు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ తమ జ్ఞానం, నైపుణ్యాలు, సమర్థతలను ఉపాధ్యాయులతో పంచుకోవచ్చు. సమర్థులైన ఉపాధ్యాయులుగా పరివర్తనం చెందే దిశగా ఉపాధ్యాయుల ప్రయాణంలో వారికి సహాయపడవచ్చు.

భావనీకరణకు,  సహకార కసరత్తు విషయంలో మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్) కోసం రూపొందించిన ఈ నీలిపుస్తకానికి  నేను ఎన్సిటిఈ ని అభినందిస్తున్నాను

**శుభాకాంక్షలు.**

NMM

NATIONAL MISSION FOR MENTORING




**ప్రొ. యోగేష్ సింగ్**

అధ్యక్షులు,

జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి,

న్యూఢిల్లీ


## సందేశం

విద్యాపరమైన ఆకాంక్షలను నెరవేర్చడంలో సమర్థవంతమైన ఉపాధ్యాయుల కీలక పాత్రను జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి)2020 నొక్కి చెప్తుంది. మార్గదర్శకత్వం, సంబంధాల శక్తిని గుర్తించడంతో పాటు 21వ శతాబ్దపు డిమాండ్లను నెరవేర్చేందుకు అధ్యాపకులు, నాయకులకు సహకరిస్తుంది. నిర్మాణాత్మక మార్గదర్శక సంబంధాల ద్వారా వ్యవస్థాగత సహకారాన్ని అందించడానికి మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్) కట్టుబడి ఉంది. ఎన్.ఎమ్.ఎమ్. పై రూపొందించిన ఈ నీలిపుస్తకం ఈ వ్యవస్థ భవిష్యత్ నిర్మాణానికి; విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని, సానుకూల వైఖరులను పెంపొందించడానికి ఉపాధ్యాయులకు సాధికారతనందిస్తుంది. ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ కృషిలో చురుగ్గా భాగస్వాములు కావాలని నేను కోరుతున్నాను.

ఈ పత్రాన్ని రూపొందించడంలో విశిష్టమైన పని చేసినందుకు జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సిటిఈ) బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మన పాఠశాలల్లో, విస్తృత బోధనాసమాజంలో మార్గదర్శకత్వం, సహకారాల సంస్కృతిని సామూహికంగా సృష్టిద్దాం.

---

## సందేశం




**కేసాంగ్ వై. షెర్పా ఐ ఆర్ ఎస్**

సభ్య కార్యదర్శి

జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి,

న్యూఢిల్లీ


జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)2020 మూలస్తంభాలుగా ఉపాధ్యాయులను జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సిటిఈ) గుర్తిస్తోంది. అందువల్ల ఉపాధ్యాయ సహకార వ్యవస్థలో ఒక నమూనా మార్పు కోసం మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్) ను అమల్లోకి తెస్తోంది. సాంకేతికతను ఉపయోగించి ఎన్ఎమ్ఎమ్ "మార్గదర్శకులకు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు" మధ్య సుహృద్భావ సంబంధాలను ప్రోత్సహిస్తుంది. భౌగోళిక సరిహద్దులను అధిగమిస్తుంది. భౌతిక అడ్డంకులను తొలగిస్తుంది. ఈ అంకాత్మక అనుసంధానం వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా సన్నిహిత, నిరంతర మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. వర్చువల్ సంప్రదింపులు, సహకార వేదికల ద్వారా మార్గదర్శకత్వం పొందేవారికి మార్గదర్శకులుగా అనుభవజ్ఞులైన నిపుణులు మార్గనిర్దేశం చేస్తారు. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎమ్) రూపొందించిన ఈ నీలిపుస్తకం కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర అంతర్దృష్టులను అందిస్తుంది.

ఉపాధ్యాయులను శక్తిమంతులను చేసేందుకు, భారతీయ విద్యకు ఉజ్వల భవిష్యత్తును రూపొందించేందుకు సహకరిస్తున్న సీనియర్లకు; అంకితభావంతో పని చేస్తున్న జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సిటిఈ) బృందానికి, ఎన్.ఎమ్.ఎమ్. భాగస్వాములకు నా కృతజ్ఞతలు.

NMM

NATIONAL MISSION FOR MENTORING

## విషయ సూచిక


ముందుమాట I-V

విషయ సూచిక VII

చిత్రాల జాబితా X

పట్టికల జాబితా X

కార్యనిర్వాహక సారాంశం XI

**అధ్యాయం I: భారతదేశంలో విద్య**

1.1. భారతదేశంలో విద్య: సమకాలీన పరిస్థితి 2

1.2. ఉపాధ్యాయుల పాత్ర 3

1.3. క్లిష్ట సమస్యలు, కొత్త సవాళ్లు 4

1.4. ఔచిత్యం, సందర్భం 4

1.5. జాతీయ విద్యా విధానం 2020: మార్గదర్శకత్వ దృక్కోణం 4

1.5.1. విద్యార్థుల కోసం 5

1.5.2. ఉపాధ్యాయుల కోసం 5

1.5.3. పాఠశాల నాయకుల కోసం 5

1.5.4. విద్యా నాయకులు, సంస్థల కోసం 5

**అధ్యాయం-II: మార్గదర్శకత్వానికి పరిచయం**

2.1. మార్గదర్శకత్వ భావన 8

2.2. మార్గదర్శకత్వ సూత్రాలు 9

2.3. మార్గదర్శకత్వంతో ముడి పడి ఉన్న సాధారణ అపోహలు 10

**అధ్యాయం-III:** మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ **- పరిచయం**

3.1. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ - ఆవశ్యకత 12

3.2. లక్ష్య సాధన ఎలా జరుగుతుంది? 12

3.3. మిషన్ ఆశించిన ఫలితాలేమిటి? 15

**అధ్యాయం-IV: మార్గదర్శకత్వానికి పరిష్కారాలు**

4.1 మార్గదర్శకుని ఎంపిక 18

4.1.1. మార్గదర్శకుని ఎంపిక ప్రక్రియ 18

4.2. మార్గదర్శకుల లక్షణాలు 18

4.3. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి లక్షణాలు 21

4.4. మార్గదర్శకుని వికాసం 22

*4.4.1.1. మార్గదర్శకత్వం పునాదులు (ప్రధాన నైపుణ్యాలు)* 22

*4.4.1.2. మార్గదర్శకత్వం రకాలు* 23

4.4.2. మార్గదర్శకుల కోసం నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి 26

4.5. మార్గదర్శకత్వ క్షేత్రాలు 26

4.6. మార్గదర్శకత్వంలో పరస్పర చర్యలు 29

## అధ్యాయం-V: మార్గదర్శకత్వ కార్యక్రమ అంశాలు

5.1. కార్యక్రమ రూపకల్పన, ప్రణాళిక 32

5.1.1. మార్గదర్శకుని పురోగతి 32

5.2. కార్యక్రమ నిర్వహణ 33

5.3. కార్యక్రమ కార్యకలాపాలు 33

5.3.1. పాత్రలు, బాధ్యతలు 34

5.3.2. మార్గదర్శకత్వ శిక్షణలో వివిధ దశల్లో నిర్వహించవలసిన కార్యకలాపాలపై ప్రతిపాదనలు 35

5.4. కార్యక్రమ మూల్యాంకన 36

5.5. వ్యవస్థీకరణ 39

5.6. ప్రోత్సాహకీకరణ 39

5.7. మార్గదర్శకత్వ కార్యక్రమాలకు సవాళ్లు 40

5.8. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం 42

## అధ్యాయం -VI: జాతీయ మార్గదర్శకత్వ మౌలిక సదుపాయాల వ్యవస్థ

6.1. పరిచయం 44

6.2. రూపకల్పన సూత్రాలు 44

6.3. మార్గదర్శకుడు - మార్గదర్శకత్వం పొందేవ్యక్తి పరస్పర చర్యలను ప్రారంభించడం 46

6.4. సాంకేతిక అంశాలు 47

6.5. ఐక్య మార్గదర్శకత్వ వినిమయ సీమ 46

6.5.1. కనుగొనగల సామర్థ్యం 49

6.5.2. విశ్వాసం 49

6.6. ఐక్య మార్గదర్శకత్వ యంత్రాంగం 49

6.7. ప్లాట్ ఫాం నిర్వహణ 49

**అధ్యాయం-VII: ప్రయాణం, భవిష్యత్ మార్గం**

7.1. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ ప్రయాణం 52

7.2. భవిష్యత్ మార్గం 52

**ఆధారాలు 54**

**అనుబంధాలు 55**

అనుబంధం - I 56

అనుబంధం - II 59

అనుబంధం - III 61

అనుబంధం - IV 62

# చిత్రాల జాబితా


చిత్రం 1.1: భారతదేశంలో విద్య 2

చిత్రం 1.2: ఉపాధ్యాయుని పాత్ర 3

చిత్రం 3.1: వ్యవహర్తలు పరస్పర చర్యల్లో పాల్గొంటూ ఒక విభాగంగా లక్ష్యం వైపు పురోగమించడం 13

చిత్రం 3.2: మార్గదర్శకత్వ వ్యవహర్తలు 14

చిత్రం 3.3: భాగస్వాముల మధ్య పరస్పర చర్యల సూత్రాలు 14

చిత్రం 3.4: మిషన్ లోని ముఖ్య దశలు 15

చిత్రం 5.1: మార్గదర్శకుని పురోగతి 33

చిత్రం 5.2: మార్గదర్శకత్వం కోసం మూల్యాంకన కొలమానాలు 37

చిత్రం 6.1: జాతీయ మార్గదర్శకత్వ మౌలిక వ్యవస్థ రూపకల్పన సూత్రాలు 45

*చిత్రం 6.2: సాంకేతిక సదుపాయాలు వీలు కల్పించే కీలక కార్యకలాపాలు* 47

*చిత్రం 6.3: ఐక్య మార్గదర్శకత్వ నెట్‌వర్క్ (యూనిఫైడ్ మోనిటరింగ్ యంత్రాంగం- యు.ఎం.ఎన్)–విభాగవారీ వీక్షణం* 48

చిత్రం 7.1: భవిష్యత్ మార్గం 53


# పట్టికల జాబితా


పట్టిక 4.1: నైపుణ్యాలు, అంశాలు & వివరణ 23

పట్టిక 4.2: మార్గదర్శకత్వ పద్ధతులు 25

పట్టిక 4.3: మార్గదర్శకుని శిక్షణ & నైపుణ్యాల స్థాయి 26

పట్టిక 4.4: మార్గదర్శకత్వ క్షేత్రాలు- నిర్వచనం 27

పట్టిక 5.1: భాగస్వాములు & బాధ్యతలు 34

పట్టిక 5.2: లక్ష్యం, ప్రభావాల సూచిక 38

పట్టిక 5.3: ప్రోత్సాహకాల రకాలు 40

పట్టిక 6.1: విధానం, ప్రశ్నలు 50

# కార్యనిర్వాహక సారాంశం

విద్యార్థుల అభ్యసనలో సమర్థవంతంగా తోడ్పడేందుకు ఉపాధ్యాయులకు నిరంతర అభ్యాసం, వికాసం అవసరమని భారతదేశంలో వివిధ స్థాయిలలోని విద్యా కార్యకర్తలు భావించారు. మార్గదర్శకత్వంపై రూపొందించిన ఈ నీలిపుస్తకం నానాటికీ పెరుగుతున్న ఈ అవసరాన్ని తీర్చేందుకు చేసిన ప్రయత్నాల ఫలితమే. '*మార్గదర్శకత్వం*' అనే పదం పనిలో అనుభవం ఉన్న వ్యక్తి (మార్గదర్శకుడు)కీ, ఆ అనుభవం నుండి నేర్చుకోవాలనుకునే వ్యక్తి (మార్గదర్శకత్వం పొందేవ్యక్తి)కీ మధ్య పరస్పర చర్యను సూచించడానికి ఉపయోగించే పదం. ఈ నీలిపుస్తకానికి ఇదే ప్రధానమైంది విద్యా వ్యవస్థలోని విభిన్న భాగస్వాములు అందుబాటులో ఉన్న నైపుణ్యాన్ని ప్రభావితం చేయడానికి, వారికి మార్గదర్శకునిగా పనిచేయడానికి ఒక 'మార్గదర్శకత్వం ' పరిష్కారంగా భావిస్తారు.

ఈ నీలిపుస్తకాన్ని ఏడు వేర్వేరు అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

అధ్యాయం I భారతదేశంలో విద్యా స్థితిపై క్లుప్తంగా సమాచారం అందజేస్తుంది. ఇది ఇప్పటివరకు ప్రభుత్వ కార్యక్రమాల విజయాలను పేర్కొంటుంది. కొన్ని ప్రభావ సూచికలను, విద్యలో కొనసాగుతున్న దేశవ్యాప్త విధానాలు, విద్యా పథకాల లక్ష్యాలను ప్రముఖంగా ప్రస్తావిస్తుంది. ఎన్ఈపి 2020కి అనుగుణంగా మార్గదర్శకత్వం అవసరాన్ని వివరించడంతో పాటు విద్యా వ్యవస్థలో తలెత్తుతున్న సవాళ్లను కూడా ప్రధానంగా పేర్కొంటుంది.

అధ్యాయం II మార్గదర్శకత్వ భావనపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. మార్గదర్శకత్వ కార్యక్రమం దృశ్యమానం అయ్యే సూత్రాలను ప్రముఖంగా నొక్కి చెప్తుంది. మార్గదర్శకత్వం గురించి సాధారణ అపోహలను కూడా ఈ అధ్యాయం ప్రస్తావిస్తుంది.

అధ్యాయం III మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ అవసరాన్ని ప్రముఖంగా వివరిస్తుంది. ఇది మార్గదర్శకులు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు, 'పరిపాలన' మార్గదర్శకత్వం నిర్మాణంలో కీలక పాత్రధారులుగా గుర్తిస్తుంది. వారి మధ్య పరస్పర చర్యల గురించి మాట్లాడుతుంది. ఇంకా, ఈ వ్యవస్థ లక్ష్యసాధన కోసం వివిధ దశలను నిర్మించవచ్చని సూచిస్తుంది.

అధ్యాయం IV మార్గదర్శకులు - మార్గదర్శకుల ఎంపిక, మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల గుణాలు వంటి వివిధ అంశాలను పరిశీలిస్తుంది. ఇది మార్గదర్శక నైపుణ్యాలు, మార్గదర్శక విధానాలు, మార్గదర్శకుల నిరంతర వృత్తిపరమైన వికాసం పునాదిపై కూడా దృష్టి పెడుతుంది. ఈ విభాగం మార్గదర్శకత్వం నిర్వహించగలిగే ముఖ్యమైన రంగాలను కూడా ప్రధానంగా ప్రస్తావిస్తుంది.

అధ్యాయం V కార్యక్రమ రూపకల్పన, ప్రణాళిక; కార్యక్రమ నిర్వహణ; భాగస్వాముల పాత్రలు, బాధ్యతలు; మార్గదర్శక కార్యక్రమ వివిధ దశల నిర్వహణ కోసం ప్రతిపాదనలు; కార్యక్రమ మూల్యాంకన; పాఠశాల/సంస్థలపై కార్యక్రమ ప్రభావాన్ని నొక్కిచెప్తుంది. ఇది కార్యక్రమ వ్యవస్థీకరణ, ప్రోత్సాహకాలను కూడా ప్రముఖంగా పేర్కొంటుంది.

అధ్యాయం VI మార్గదర్శకత్వానికి జాతీయ మౌలిక సదుపాయాల స్థాపన; రూపకల్పన సూత్రాలు, సాంకేతిక అంగాలను ప్రధానంగా వివరిస్తుంది. ఇది ఐక్య మార్గదర్శకత్వ వ్యవస్థ (యుఎమ్ఐ) గురించి కూడా పేర్కొంటుంది.

అధ్యాయం VII ఎన్ఎన్ఎమ్ ప్రయాణం, భవిష్యత్ మార్గం పైన దృష్టిపెడుతుంది.

NMM

NATIONAL MISSION FOR

MENTORING

# అధ్యాయం I

# భారతదేశంలో విద్య




# అధ్యాయం-I: భారతదేశంలో విద్య

## 1.1 భారతదేశంలో విద్య: సమకాలీన పరిస్థితి

భారతదేశంలోని విద్యా కార్యక్రమాలు పురోగతికి కీలకమైన ఫలితాలను సాధించడానికి చాలా చర్చించబడిన సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడ్డాయి. అనేక వినూత్న విద్యా కార్యక్రమాలు గతంలో జరిగాయి. అమలు విషయంలో సంక్లిష్టతతో సంబంధం లేకుండా సానుకూల మార్పులకు దోహదపడ్డాయి. ప్రాథమిక స్థాయిలో బలమైన పునాదిని నిర్ధారించడంతోపాటు విద్యను విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉంచడంపై దృష్టి సారించింది. సమాజంతో సర్దుబాటు అయ్యే విధంగా, సంపూర్ణ విశ్వాసంతో ఉండే పెద్దలుగా పిల్లలు వికసించేందుకు వీలు కల్పించే పిల్లల-స్నేహపూర్వక స్థలాల రూపకల్పన ఆచరణలో ఉంది. అభ్యాసకులు వారి పురోగతిని అంచనా వేయడంలో సహాయపడే నిర్మాణాలు, ఉపాధ్యాయులను వారు సులభతరం చేసే సహాయకారులుగా చూడటంతోపాటుగా ఒక సహకార వాతావరణాన్ని సృష్టించడంతో ప్రభావవంతంగా ఉన్నట్లు నిరూపించడం జరుగుతుంది.

ఉపాధ్యాయుల పాత్ర నిస్సందేహంగా విద్యావ్యవస్థ దృశ్యాన్ని మార్చగలదిగా రూపొందింది. నాణ్యత, అందుబాటు, యోగ్యత మేరకు సమానావకాశాలను సమతుల్యం చేయడంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు వ్యవస్థను శక్తిమంతం చేయగల ముఖ్యమైన అంశంగా ఉద్భవించింది. యూ-డైస్ *(UDISE)*తాత్కాలిక డేటా ప్రకారం భారతదేశం లోని పాఠశాలల్లో దాదాపు *95* లక్షల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వీరిలో శాశ్వత, ఒప్పంద, పారా ఉపాధ్యాయులు (శిక్షా మిత్ర, నియోజిత్ శిక్షక్) ఉన్నారు. విద్య నాణ్యతను, దేశాభివృద్ధిలో విద్య సహకారాన్ని నిర్ణయించడంలో ఉపాధ్యాయుల సామర్థ్యం, స్వభావం కీలక పాత్ర పోషిస్తాయి. ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, శిక్షణ పై ఎన్ఈపి 2020 ప్రధానంగా పేర్కొంది. ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాల్లోని వివిధ అంశాలకు మార్గనిర్దేశం చేసేందుకు ఉపాధ్యాయ విద్య కోసం జాతీయ పాఠ్యక్రమ రూపురేఖా చట్రం (నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్.సి.ఎఫ్.టి.ఇ.) ముసాయిదా ఇందులో ఉంది. 'ఉపాధ్యాయ సాధికారత సంస్కృతీకరణ'కు కూడా తగిన ప్రాముఖ్యత ఉంటుంది. పాఠశాల లక్ష్యాలు, విధానాలను నిర్దేశించడంలో ఉపాధ్యాయులు పాల్గొనే హక్కును ఇవ్వడంతో పాటు బోధించవలసిన అంశం, బోధనాతీరులపై వారి వృత్తిపరమైన తీర్పును ఉపయోగించుకునే హక్కును అందించడం, *ఏది -ఎలా బోధించాలి* అనేది ఇందులో తప్పనిసరిగా ఉంటుంది.





చిత్రం 1.1: భారతదేశంలో విద్య

ఎన్ఈపి 2020, ఎస్ డి జి 4 ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం నాణ్యమైన సార్వత్రిక విద్య, జీవితకాల అభ్యసన లక్ష్యాలను పంచుకుంటాయి. ఇంకా, ఎస్ డి జి 4 సుస్థిర అభివృద్ధి లక్ష్యం అందుబాటులో నాణ్యమైన విద్యకు అవకాశాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తుంది. విద్యలో వివక్షను తొలగించడంతో పాటు మౌలిక విషయాలతో కూడిన అక్షరాస్యతను, సంఖ్యాజ్ఞానాన్ని సాధించడంపై దృష్టి పెడుతుంది. భారత ప్రభుత్వ ప్రధాన పథకాలు సమగ్ర శిక్ష, నిపుణ భారత్ విద్యార్థులందరికీ నాణ్యమైన సార్వత్రిక విద్యను సాధించాలనే లక్ష్యంతో ఉన్నాయి. పోషకాహార సహకారం, ఉన్నత విద్య, ఉపాధ్యాయ విద్యల్లో లక్ష్య పథకాలు ఈ ప్రయత్నాన్ని పూర్తి చేస్తాయి. మౌలిక సదుపాయాల స్థాయిలో అడ్డంకులను తొలగించేందుకు అంకాత్మక అభ్యసన, మౌలిక సదుపాయాలు, సామర్థ్య నిర్మాణం కోసం విభాగాల ఏర్పాటుకు వనరులను కేటాయిస్తున్నారు.

పాఠశాల మూసివేత సమయంలో అంకాత్మక వనరులు విద్యాపరమైన జీవనాధారాలుగా ఉన్నాయి. కోవిడ్ మహమ్మారి ఆన్‌లైన్ అభ్యసనను త్వరగా స్వీకరించేలా పర్యావరణ వ్యవస్థపై ప్రభావాన్ని ఏర్పరచింది. అంకాత్మక సాంకేతికతల ద్వారా అందిన అవకాశాలు మహమ్మారి సమయంలో తాత్కాలిక పరిష్కారంగా ఉపయోగపడ్డాయి. ప్రజలు ఏమిటి, ఎలా, ఎప్పుడు, ఎక్కడ నేర్చుకుంటారనే విషయాలపై విద్యావేత్తలు, నాయకులు, యావత్ సమాజం వారి అవగాహనను అభివృద్ధి చేసుకోవడానికి వీలు కల్పించింది. అధ్యాపకుల పాత్ర జ్ఞానాన్ని అందించడం నుండి జ్ఞాన సహ-సృష్టికర్తలుగా, మార్గదర్శకులుగా, సలహాదారులుగా, మూల్యాంకనకర్తలుగా మారింది.

## 1.2. ఉపాధ్యాయుల పాత్ర

విద్యార్థి కేంద్రంగా ఉండటంతో అభ్యసన ఫలితాలను సాధించే బాధ్యత సాధారణంగా ఉపాధ్యాయులపై ఉంటుంది. వారు తమ పాఠశాల లేదా పాఠశాలల సాంస్కృతిక సారాన్ని భౌగోళిక శాస్త్ర బోధనలో నిర్వచించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తారు. ప్రతిస్పందన నుండి ఏవైనా సవాళ్లకు మరింత చురుకైన వ్యూహాత్మక ప్రతిస్పందన దిశగా తమ దృష్టిని వారు నిరంతరం మార్చాలి. నిర్మాణాత్మక మార్పును సులభతరం చేయడం, ఆ మార్పును తీసుకురావడం వల్ల ఏర్పడే మార్పులను సమర్థవంతంగా నిర్వహించడం ఉపాధ్యాయుల నుండి అత్యంత సాధారణంగా ఊహించే అంచనాలు. పాఠశాలలో నిర్మాణాలు, విధానాలు, బోర్డులు లేదా అభ్యాసాల ఆధారంగా ఉపాధ్యాయులు బోధనాభ్యసన ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారు.




చిత్రం 1.2: ఉపాధ్యాయుని పాత్ర

గతంలోని సవాళ్ల అనుభవాలు నిరంతర అభ్యసనను, నైపుణ్య నిర్మాణాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటిస్తాయి. ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం, నిరంతర వృత్తిపరమైన అభివృద్ధిపై దృష్టి సారించే అనేక కార్యక్రమాలు గతంలో ప్రారంభమయ్యాయి. నిరంతర అభ్యసనకు, వికాసానికి ఊతమిచ్చే ఈ బహుళ నిర్మాణాలు ఉన్నప్పటికీ వికేంద్రీకృత, సందర్భోచిత సామర్థ్య నిర్మాణానికి అడ్డంకులుగా మన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్లు ఇప్పటికీ ఉన్నాయి.

## 1.3. క్లిష్ట సమస్యలు, కొత్త సవాళ్లు

ఉపాధ్యాయుల అభ్యసన అవకాశాలు కాలానుగుణంగా ఏర్పడ్డ అవసరాలకు అనుగుణంగా రూపొందాయి, నిర్దేశితమయ్యాయి. అయినప్పటికీ, తమ వృత్తిపరమైన అభివృద్ధిలో భాగంగా చర్చలు, సదస్సులు లేదా అభ్యసన వేదికలను ఎంచుకునే అవకాశాన్ని వారు చాలా తక్కువ సార్లు పొందుతారు. సమాజాలలోని నైపుణ్యం గుప్తంగా ఉంది. అందువల్ల దాన్ని ఉత్తమ మార్గంలో ఉపయోగించడం కష్టతరమైంది.

నేర్చుకోవడంలో ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు వేర్వేరు, విభిన్న నేపథ్యాలకు చెందినవారు. అందువల్ల ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారు కూడా కలిసి పనిచేయడం, చర్చించడం, సమస్యను పరిష్కరించడానికి స్వీయ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం కష్టం. క్లిష్టమైన, వినూత్నమైన, ఎప్పటికప్పుడు ఏర్పడే సమస్యల సాధనకు ప్రయత్నిస్తున్నప్పుడు ఎవరైనా ఒంటరిగా ఉన్నట్టు భావిస్తారు. నిరుత్సాహానికి గురవుతారు. ఇది చివరికి పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. సాధారణ సమస్యల పరిష్కారానికి అభ్యసనలు, అనుభవాలు, సవాళ్లు, పరిష్కారాలను నిరంతరం పంచుకునే శక్తిమంతమైన సమాజం ప్రాముఖ్యతను మహమ్మారి బలోపేతం చేసింది. కొన్ని సమయాల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడంలో ఆలస్యం జరుగుతుంది. సమస్యల సాధనలో వెనుకంజ వేస్తారు. సరైన వేదికలను, సాంకేతికతను, నిపుణుల సలహాలను ఎలా పొందవచ్చో ఉపాధ్యాయులకు తెలియకపోవడం వల్ల ఇలా వెనుకంజ వేయడం జరుగుతుంది.

ఉపాధ్యాయులు తాము నిర్వహిస్తున్న పాత్రలలో భాగంగా బహువిధ బాధ్యతలను తీసుకుంటారు. తమ పాత్రలు డిమాండ్ చేసే లక్ష్యాలను సమతుల్యం చేసుకుంటూ సామర్థ్యం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం సమయాన్ని వెచ్చించడం సవాలుగా మారుతుంది. ప్రత్యేకించి వారి భౌతికపరమైన ఉపస్థితి అవసరమైనప్పుడు ఈ సవాలు ఎక్కువగా ఉంటుంది.

## 1.4. ఔచిత్యం, సందర్భం

వివిధ భౌగోళిక ప్రాంతాలు, పాత్రలు, క్షేత్రాల్లో ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి అవసరం ఆయా సందర్భాలు, సవాళ్లు, ఆసక్తుల ఆధారంగా మారవచ్చు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు తమ సమస్యలను పరిష్కరించడానికి విభిన్న ధోరణులను, సమూహాలను కోరవచ్చు. కొంతమంది ఉపాధ్యాయులు సన్నిహితుల నుండి నేరుగా నేర్చుకోవడాన్ని ఇష్టపడతారు. మరికొందరు ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్న పెద్ద సమూహంతో అనుసంధానమవుతారు. కొన్ని సందర్భాల్లో నిపుణుల అభిప్రాయంలో వారికి పరిష్కారం దొరుకుతుంది. అందువల్ల వృత్తిపరమైన సహకారాన్ని పొందగలిగే వేదిక ఉపాధ్యాయులకు అవసరం.

## 1.5. జాతీయ విద్యా విధానం (2020): మార్గదర్శకత్వానికి దృక్కోణం

**ఎస్ డి జి 4** సుస్థిర అభివృద్ధి లక్ష్యం నాణ్యమైన విద్యకు అనుగుణంగా విద్యా వ్యవస్థలోని అన్ని అంశాలను పునరుద్ధరించాలని ఎన్ఈపి2020 ప్రతిపాదించింది[1]. ఫలితాల నాణ్యతను మెరుగుపరచడానికి వివిధ స్థాయిలలో ఒక పరిష్కారంగా మార్గదర్శకత్వాన్ని ఇది పేర్కొంటుంది.

[1] Ministry of Human Resource Development. (2020, July 29). National Education Policy 2020. Government of India.

## 1.5.1. విద్యార్థుల కోసం

పాఠశాల మానివేసినవారి సూచిని తగ్గించి, అందరికీ విద్య అందుబాటులో ఉండేలా చూసే ప్రయత్నంలో పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు, సమాజ సభ్యులు మార్గదర్శకత్వం చేస్తారు. ఇది మెరుగైన అభ్యసన ఫలితాలకు, స్థిరమైన ఆసక్తికి దారి తీస్తుంది.

## 1.5.2. ఉపాధ్యాయుల కోసం

ఉపాధ్యాయుల సంసిద్ధతా ప్రక్రియను "*బహుళ విభాగ దృక్పథాలు, జ్ఞానం; స్వభావాలు, విలువల ఏర్పాటు; ఉత్తమ మార్గదర్శకుల సాహచర్యంలో అభ్యాసాన్ని అభివృద్ధి చేయడం" అని ఎన్ఈపి 2020 గుర్తించింది.*[2] అందువల్ల ఇది అన్ని చోట్లా ఉపాధ్యాయ వికాసానికి అనుబంధంగా మార్గదర్శకత్వాన్ని ప్రతిపాదిస్తుంది.

అ) నిరంతర మదింపు కోసం నెలవారీ సమావేశాలతో పాటు పాఠశాల విద్యా శాఖ సముదాయ వనరుల కేంద్రాల ద్వారా అంగన్‌వాడీలు/బాలవాటికలలో పూర్వ ప్రాథమిక విద్య, సంరక్షణ బాధ్యతలు (ఇ.సి.సి.ఇ.) నిర్వహించే ఉపాధ్యాయులకు మార్గదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని జాతీయ విద్యా విధానం సూచిస్తుంది. వృత్తిపరంగా అర్హత కలిగిన ఇ.సి.సి.ఇ. ఉపాధ్యాయులను సిద్ధం చేయడానికి దీర్ఘకాలిక ప్రతిపాదన చేసింది. ఇందులో భాగంగా వృత్తిపరమైన శిక్షణ, మార్గదర్శక నెట్‌వర్క్, కెరీర్ మ్యాపింగుల సమ్మిళిత పద్ధతిని ఉపయోగిస్తారు.

ఆ) వృత్త్యంతర శిక్షణ పొందే ఉపాధ్యాయులకు తగిన, పటిష్టమైన మార్గదర్శకత్వానికి ఏర్పాట్లు జరుగుతాయి.ప్రయోగాత్మక శిక్షణకు ఇది అదనం. విద్యార్హతలు పెంచుకోవాలని భావించే ఉపాధ్యాయులకు కూడా సరైన మార్గదర్శకత్వం లభిస్తుంది.

ఇ) ఉపాధ్యాయులకు దీర్ఘకాలిక వృత్తిపరమైన సహకారాన్ని అందించేందుకు మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ స్థాపన జరుగుతుంది. అత్యుత్తమ నిపుణుల సమూహం ఈ వ్యవస్థలో భాగంగా ఉంటుంది

## 1.5.3. పాఠశాల నాయకుల కోసం

విద్యా నాయకుల సామర్థ్యనిర్మాణం కోసం బోధనాపరమైన నాయకులుగా మార్గదర్శక నిర్మాణాలను ఇది సూచిస్తుంది. బోధన - అభ్యసన ప్రక్రియను నిర్వహించడానికి, నిరంతర నాణ్యత మెరుగుదల కోసం నియమాలను ఏర్పాటు చేయడం, ఉపాధ్యాయుల అభివృద్ధికి నిరంతర సహకారం అందించడం, దీనితోపాటుగా ఒక సహకార అభ్యసన సంస్థను కూడా సృష్టించడం.

## 1.5.4. విద్యా నాయకులు, సంస్థల కోసం

విద్యా నాయకత్వానికి భాగస్వామ్యం కల్పించడం ద్వారా విద్యా సంస్థలన్నిట్లో మార్గదర్శకత్వం అందించవలసిన అవసరాన్ని ఎన్ఈపి 2020 నొక్కి చెబుతుంది. సమర్థవంతమైన పాలన, మెరుగైన నాయకత్వం దిశగా ఉన్నత విద్యా సంస్థల పునర్నిర్మాణం, దృఢత్వం కోసం మార్గదర్శకత్వం అందించవలసిన ఆవశ్యకతపై ఎన్ఈపి 2020 ప్రధానంగా దృష్టి సారించింది.

[2] Ministry of Human Resource Development. (2020, July 29). National Education Policy 2020. Government of India.

అ) ఉన్నత విద్యా సంస్థల్లో సాధికారత, స్వతంత్ర ఆవిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించడానికి, గ్రేడెడ్ అక్రిడిటేషన్ ను మంజూరు చేసే నెట్‌వర్క్ ఏర్పాటవుతుంది. దీని కోసం కళాశాలలు నిర్దేశిత అంశాలలో సామర్థ్యం పెంచుకోవడానికి మార్గదర్శకత్వం లభిస్తుంది. ప్రతి విశ్వవిద్యాలయం తన పరిధిలోని అనుబంధ కళాశాలలకు డిగ్రీని స్వయంగా మంజూరు చేసే విధంగా స్వయం ప్రతిపత్తి హోదా లభించే స్థాయికి పరివర్తన చెందడానికి అవసరమైన మార్గనిర్దేశం చేస్తుంది. "విద్యాపరమైన, పాఠ్యాంశ సంబంధిత అంశాలు; బోధన, మదింపు; పాలనా సంస్కరణలు; ఆర్థిక పటిష్టత; పరిపాలనా సామర్థ్యా"లలో ఈ మార్గదర్శకత్వం లభిస్తుంది.

ఆ) అదనంగా అన్ని రంగాల్లో నాణ్యమైన విద్యా పరిశోధనను ఉత్ప్రేరకపరచడానికి విద్యాసంస్థలకు మార్గదర్శకత్వం వహించడం జాతీయ రీసెర్చి ఫౌండేషన్ ప్రాథమిక విధుల్లో ఒకటి.

ఎన్ఈపి 2020 ప్రతిపాదనలతో పాటు భారతదేశంలోని విద్యా పర్యావరణ వ్యవస్థ అంతటా వివిధ ప్రయోజనాల కోసం మార్గదర్శక వ్యవస్థను స్థాపించడానికి అపారమైన అవకాశాలున్నాయి. వివిధ భాగస్వాముల జ్ఞానం, నైపుణ్యాల సంపదను విద్యా పర్యావరణ వ్యవస్థలోని వివిధ స్థాయిల్లో ప్రభావవంతంగా, సమర్థవంతంగా సమాచారం, మార్గదర్శకత్వాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగించవచ్చు.

# అధ్యాయం II

# మార్గదర్శకత్వానికి పరిచయం



# అధ్యాయం-II: మార్గదర్శకత్వం- పరిచయం

## 2.1. మార్గదర్శకత్వ భావన

మార్గదర్శకత్వం – ఒక పనిలో అనుభవం ఉన్న వ్యక్తి, ఆ అనుభవం నుండి నేర్చుకోవాలనుకునే వారి మధ్య పరస్పర చర్యను వివరించడానికి ఈ పదం చాలా కాలంగా ఉపయోగించబడుతోంది. మార్గదర్శకుడు (మెంటర్), మార్గదర్శకత్వం పొందేవ్యక్తి (మెంటీ)- ఉభయులూ వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిని సాధించడానికి ఇది ఉత్తమ మార్గం.[3] మార్గదర్శకత్వం పొందేవారి ప్రశ్నలకు ప్రతిస్పందించడం, సహకారం అందించడం, లోతైన కౌన్సెలింగ్ తో పాటు సంక్లిష్టమైన, సవాళ్లతో కూడిన సమస్యలను పరిష్కరించడం మొదలైనవి ఈ పరస్పర చర్యలలో ఉండవచ్చు. మార్గదర్శకత్వం సుదీర్ఘ, నిర్మాణాత్మక సహజీవన సంబంధం. ఇది ప్రాథమికంగా మార్గదర్శకత్వం పొందేవారి లక్ష్య సాధన దిశగా వృత్తిపరమైన వికాసానికి దారి తీస్తుంది. సారూప్య రంగాలకు చెందిన వృత్తి నిపుణుల మధ్య పరస్పర చర్యలపై ఇది ఆధారపడి ఉంటుంది.

**మార్గదర్శకుడు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తి (మెంటర్- మెంటీ) పరస్పర సంబంధాల కథలు**

మార్గదర్శకత్వం మూలాలు ప్రపంచవ్యాప్తంగా పురాతన చరిత్రలో ఉన్నాయి. 'Mentor' అనే ఆంగ్ల పదానికి సంబంధించి నమోదైన మొదటి సాక్ష్యం గ్రీకు గ్రంథంలో కనిపించింది. ధర్మ మార్గాన్ని అనుసరించవలసిందిగా, యుద్ధభూమిలో తన విధులను న్యాయంగా నిర్వహించవలసిందిగా మహాభారతంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు మార్గనిర్దేశం చేశాడు. బౌద్ధమతంలోని లోటస్ సూత్రం మార్గదర్శకుడు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తి సంబంధాన్ని ప్రాథమికమైనదిగా పరిగణిస్తుంది. "ప్రజల సంతోషం కోసం కలిసి పనిచేయడానికి, వారిని బాధల నుండి విముక్తి చేయడానికి భాగస్వామ్య ప్రతిజ్ఞ" [4] గా ఈ మార్గదర్శకుడు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తి సంబంధాన్ని లోటస్ సూత్రం పేర్కొంటోంది.

వ్యక్తుల మధ్య భాగస్వామ్య సంభాషణగా మార్గదర్శకత్వం ప్రదర్శితమైంది. వారిలో ఒకరు ఆలోచనలను రేకెత్తించే ప్రశ్నలు వేస్తారు. మరొకరు తమ స్వంత ప్రశ్నలను అడగడం ద్వారా సంభాషణలో నిమగ్నమై ఉంటారు. చర్చల ద్వారా విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించే సోక్రటిక్ పద్ధతి లాంటిదే ఇది కూడా. భారతీయ చరిత్రలో గురుకుల వ్యవస్థ ద్వారా విద్యలో మార్గదర్శకత్వం పోషించిన ముఖ్యమైన పాత్రను ఇది అనుసరిస్తుంది. మార్గదర్శకత్వం అందించేది గురువు. మార్గదర్శకత్వం పొందేది శిష్యుడు. మార్గదర్శకత్వం పొందేవ్యక్తిని వారి సామర్థ్యాన్ని గ్రహించే విషయంలో మరింత చేరువ కావడానికి ప్రోత్సాహం, ప్రేరణ ద్వారా ఈ వ్యవస్థ మార్గనిర్దేశం చేసింది.[5] పాటలీపుత్ర రాజుగా, గొప్ప చక్రవర్తిగా అయ్యేందుకు చంద్రగుప్త మౌర్యుడికి చాణక్యుడి మార్గదర్శకత్వం ప్రస్తావనను వివిధ గ్రంథాలలో చూడవచ్చు.

ప్రాచీన చరిత్ర నుండి ముందుకు వెళుతున్నప్పుడు ఆధునిక చరిత్రలో విజయవంతమైన ప్రజా నాయకులందరి జీవితాల్లోనూ మార్గదర్శకులు ప్రముఖ పాత్ర పోషించారు. ప్రపంచ విజేత అలెగ్జాండర్ కు అరిస్టాటిల్ మార్గదర్శకత్వం అందించడం దగ్గరి నుండి మార్టిన్ లూథర్ కింగ్‌కు డాక్టర్ బెంజమిన్ ఇలైజా మేస్ మార్గదర్శకత్వం వహించడం వరకు అనేక ఉదాహరణలు చూడవచ్చు. అభ్యసన పెంపుదల, నైపుణ్యాభివృద్ధిలో ఒక ముఖ్యమైన, సమర్థవంతమైన పద్ధతిగా మార్గదర్శకత్వం మళ్లీ అభివృద్ధి చెందడం ప్రారంభించింది.[6]

---

[3] Together Platform. "Mentor Handbook." Together Platform.
[4] Soka Gakkai. (2020). The Oneness of Mentor and Disciple. Soka Gakkai (Global).
[5] Hansman, C. A. (2002). Critical Perspectives on Mentoring. Center on Education and Training for Employment, College of Education, The Ohio State University.
[6] Hansman, C. A. (2002). Critical Perspectives on Mentoring. Center on Education and Training for Employment, College of Education, The Ohio State University.

వ్యక్తిగత, వృత్తిపరమైన అవసరాలకు అనుగుణంగా ఉపయోగించబడే అదృఢ అనుసరణలు మార్గదర్శకత్వంలో ఉండవచ్చు. అయినా "అభ్యసన నిర్వహణలో ప్రజలకు సహకరించి, ప్రోత్సాహం అందించే" నిర్మాణంగా మార్గదర్శ- కత్వాన్ని నిర్వచించవచ్చు. "*తద్వారా వారు వారి సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. నైపుణ్యాలను పెంపొందించు కోవచ్చు. పనితీరు మెరుగుపరుచుకోవచ్చు. తమ ఇచ్ఛ మేరకు మారవచ్చు.*"[7]

## 2.2. మార్గదర్శకత్వ సూత్రాలు

పరస్పర చర్య సమయంలో పాల్గొనేవారి అవసరాలకు అనుగుణంగా మార్గదర్శకత్వం వివిధ రకాలుగా ఉండవచ్చు. అయితే కొన్ని మార్గదర్శక సూత్రాలు ఈ వ్యవస్థ సారాంశాన్ని నిర్వహించడానికి సహాయపడవచ్చు. మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి – ఉభయులు ఈ ప్రక్రియలో నిమగ్నమైతే మార్గదర్శక నిర్మాణం అత్యంత విజయవంతమవుతుంది. కింది సూత్రాల జాబితా నోల్స్ పేర్కొన్న వయోజన అభ్యసన సూత్రాలకు అనుగుణంగా రూపొందింది. అవి మార్గదర్శక నిర్మాణంలో పాల్గొనేవారికి అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తాయన్న భావనను దృష్టిలో పెట్టుకుని ఈ రూపకల్పన జరిగింది.[8]

అ. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి నిర్దేశితం: మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల తమ అభ్యసనకు సంబంధించిన ప్రణాళికలో, అమలులో, మూల్యాంకనలో భాగస్వాములు కావాలి. సంబంధాలను పెంచుకోవాలి. తమ అభివృద్ధికి మరింత బాధ్యత వహించేలా మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ప్రోత్సహించాలి. మార్గదర్శకత్వం చర్యలకు మార్గదర్శకుడు ఎజెండా లేదా బలవంతం చేయడం చోదక శక్తి కాకూడదు. స్వీయ లక్ష్యాలను ఏర్పరచుకోవడానికి, సవాళ్లను గుర్తించడానికి, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతనిచ్చేలా మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి మార్గదర్శకులు మార్గనిర్దేశం చేయాలి.

ఆ. ఉత్పన్నం: మార్గదర్శక ప్రక్రియలో మార్గదర్శకత్వం పొందేవ్యక్తి జీవిత అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలి. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అనుభవాలను ప్రతిబింబించేలా ఉండాలి.

ఇ. అనువర్తన ఆధారితం: నిజ జీవిత సమస్యలు లేదా ప్రక్రియలకు సంబంధించిన అంతర్దృష్టులను అమలు చేయడంలో మార్గదర్శకత్వం సహాయపడాలి.

ఈ. సులభతరం: స్వీయ నిర్దేశ, ఉత్పన్న, అనువర్తన ఆధారిత మార్గదర్శక అనుభవానికి అవసరమైన పరిస్థితులను ప్రోత్సహించే, సహకరించే అంశాలను సులభతరం చేయడం వైపు మార్గదర్శకుల దృష్టి ఉండాలి.

ఉ. సురక్షితం: మార్గదర్శకత్వం అనుభవం పాల్గొనే వారందరికీ స్వచ్ఛందంగా ఉండాలి. వ్యవస్థను సురక్షితంగా రూపొందించడానికి నిరంతర ప్రయత్నం చేయాలి. నమ్మకం, గోప్యత, పరస్పర గౌరవం, సున్నితత్వాన్ని స్థాపించడానికి వ్యవస్థ అనుమతించాలి. మార్గదర్శకులు తమ మధ్య ఏవైనా దూరాలను భర్తీ చేయడానికి వ్యవస్థకు హద్దులను ఏర్పరచాలి. మార్గదర్శకత్వం పొందేవ్యక్తితో ప్రాథమిక నియమాలను అంగీకరించడం ద్వారా ప్రారంభించాలి.

[7]Parsloe, E., & Leedham, M. (2009). Coaching and mentoring: Practical conversations to improve learning. Kogan Page Publishers.
[8]Knowles, M. S. (1980). The modern practice of adult education: From pedagogy to andragogy. Englewood Cliffs, NJ: Cambridge Adult Education.

ఊ. సహజీవనం: మార్గదర్శకత్వం పొందేవ్యక్తి, మార్గదర్శకుడు – ఉభయుల నిరంతర అభివృద్ధిపై మార్గదర్శకత్వం ప్రక్రియ దృష్టి కేంద్రీకరించాలి. అవసరమైనప్పుడు మార్గదర్శక పరస్పర చర్యలను కొనసాగించడానికి సలహా లేదా సహాయాన్ని పొందవచ్చు. మార్గదర్శకులు ఈ ప్రక్రియ నుండి తాము లాభం పొందుతామని గుర్తించడం ద్వారా పరస్పర చర్య నుండి ఉత్తమ ప్రయోజనం పొందుతారు.

## 2.3. మార్గదర్శకత్వంతో ముడిపడి ఉన్న సాధారణ అపోహలు

మార్గదర్శకత్వంతో ముడిపడి ఉన్న సాధారణ అపోహలు కింది విధంగా ఉంటాయి.

**అ. మార్గదర్శకత్వం సంబంధం నుండి మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మాత్రమే ప్రయోజనం పొందుతారు.** మార్గ- దర్శకత్వం ఒక సహజీవన ఏర్పాటు. ఇందులో మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి మరింత స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నట్టు కనిపించినప్పటికీ మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఇద్దరూ ఒకరి నుండి ఒకరు నేర్చుకుంటారు.

**ఆ. మార్గదర్శకత్వం సంబంధం ముఖాముఖిగా ఉండాలి.** మార్గదర్శకత్వం విషయంలో ముఖాముఖి పరస్పర చర్యలో కొన్ని ప్రయోజనాలుంటాయి. అయితే మార్గదర్శక సంబంధాన్ని స్థాపించడానికి అసమకాలిక, ఆన్‌లైన్ పద్ధతులను కూడా ఉపయోగించవచ్చు.

**ఇ. ఒక మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి ఏకకాలంలో ఒక మార్గదర్శకుడు మాత్రమే ఉంటాడు.** వివిధ మార్గదర్శకులు వారి ప్రత్యేక జ్ఞానం, నైపుణ్యాలను మార్గదర్శక సంబంధానికి జోడిస్తారు. ఇది ఒక వ్యక్తి వృత్తిపరమైన అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది.


**ఈ. అవసరమైనప్పుడల్లా మార్గదర్శక సంబంధాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు వీలు కాదు.** ఒక మార్గదర్శక సంబంధం సహజంగా అభివృద్ధి చెందుతుంది. అవసరమైనప్పుడు అందుబాటులోకి తెచ్చుకోవచ్చు. ముందుగా నిర్ణయించిన కాలపరిమితుల ముగింపులో పూర్తి చేయాల్సిన లక్ష్యాల జాబితా ఒక నిర్మాణాత్మక మార్గదర్శక సంబంధంలో ఉంటుంది.

**ఉ. మార్గదర్శకులు తప్పనిసరిగా మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల కంటే పెద్దవారై ఉండాలి.** మార్గదర్శకులను ఎంచుకోవడానికి సరైన మార్గం వారి నైపుణ్యం, సామర్థ్యాలు, యోగ్యతాపత్రాలు, సమష్టి అభ్యసన ఆలోచనల ఆధారంగా వారిని మదింపు చేయడం.

**ఊ. ఒకరు మార్గదర్శకుడు గానో లేదా మార్గదర్శకత్వం పొందేవ్యక్తి గానో ఉండవచ్చు.** ఫలవంతమైన మార్గదర్శక సంబంధాలను సొంతంగా నిర్మించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను పొందేందుకు, మార్గదర్శకులకు వారి స్వంత మార్గదర్శకులు అవసరం. మార్గదర్శకులకు తరచుగా వారి స్వంత మార్గదర్శకులు ఉంటారు. ఆ మార్గదర్శకులు వృత్తిపరమైన అభివృద్ధిలో సహాయం చేస్తారు.

# అధ్యాయం III

# మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ - పరిచయం



# అధ్యాయం -III: మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ - పరిచయం

పరస్పర వృత్తిపరమైన అభివృద్ధి కోసం ఆలోచనల నిర్మాణాత్మక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ (మా.జా.మి.), ప్రస్తుతం ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ, భారతీయ విద్యా వ్యవస్థ వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుంది. దీనికి అనుగుణంగా పాఠశాల ఉపాధ్యాయులకు జ్ఞానం, నైపుణ్యాలు, విలువల సముపార్జన, భాగస్వామ్యం మెరుగుపరచడానికి మార్గదర్శకత్వం కోసం జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి దేశవ్యాప్తంగా ఒక వ్యవస్థను ప్రతిపాదిస్తోంది.

## 3.1. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ - ఆవశ్యకత


గతంలో చవిచూడని నేటి కాలపు డిమాండ్లు, సవాళ్ల విషయంలో ఉపాధ్యాయులకు కొత్త పరిష్కారాలు అవసరం. విద్యలో అధ్యాపకుల సమాజం స్వయంగా నిపుణులతో సమృద్ధిగా ఉంది. వారు తమ బృంద సభ్యులకు ఏర్పడే సమస్యలను పరిష్కరించటం, సన్నిహితుల సామర్థ్య నిర్మాణం పెంపొందించడానికి దోహదపడే జ్ఞానం, నైపుణ్యాలు వారిలో ఉన్నాయి. నిరంతరం మారుతున్న వాతావరణానికి అనుగుణంగా ఉండే వ్యవస్థలు పౌరులకు వ్యక్తిగత, వృత్తిపరమైన జీవిత అవసరాలను నెరవేర్చడానికి వీలుగా సరైన నైపుణ్యాల మిశ్రమాన్ని అందించగలవు. ఇది సమ్మిళిత, స్థిర ఆర్థిక వృద్ధికి దారి తీస్తుంది. అందువల్ల ఇప్పటికే ఉన్న అంతరాలను మరింత వికేంద్రీకృత పద్ధతిలో పరిష్కరించడానికి మార్గదర్శక వ్యవస్థ ఒక పరిష్కారాన్ని అందిస్తుంది. నైపుణ్యాన్ని అందుబాటులోకి తెచ్చుకోవడం, నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, సారూప్య సందర్భాల నుండి సన్నిహితులతో అనుసంధానం అవడం, తరగతి-అభ్యసనను ప్రభావితం చేయడానికి వేదిక లేకపోవడం వంటివి ఈ అంతరాలు. అనుభవజ్ఞుడైన నిపుణుడితో అభ్యసనలో పాల్గొనే అవకాశాన్ని మార్గదర్శకత్వం అందిస్తుంది. మార్గదర్శకుడు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తి పరస్పర చర్యల్లో వివిధ మార్గాలు ఉపాధ్యాయుల నైపుణ్యం, సామర్థ్య నిర్మాణాలను పెంపొందించగలవు. ఇది నిపుణులతో అనుసంధానం అయ్యేందుకు అవకాశాలు కల్పిస్తుంది. అభ్యసనలు, ఉత్తమ ఆచరణలను మార్పిడి చేసుకోవడానికి వీలుగా వేదికల్లో పాల్గొనే వీలు కల్పిస్తుంది. ఆయా అభ్యసనలు, ఆచరణల ఫలితాలను పాఠశాల నాయకత్వం, నిర్వహణ, పాఠ్యాంశాలు, బోధనాశాస్త్రం, విద్యా విధానాలు, మదింపులు మొదలైన వివిధ అంశాలలో పంచుకోవడానికి అవకాశాలను అందిస్తుంది.

తరచుగా శిక్షణా కార్యక్రమాలుగా పేర్కొనే క్రమానుగత, ఏకదిశాత్మకంగా పై స్థాయి నుండి కింది స్థాయికి వచ్చే సమాచారం, అభ్యసన ప్రస్తుత విద్యా వ్యవస్థలో ప్రబలంగా ఉన్నాయి. సోపానక్రమాల సరిహద్దులను తొలగించడానికి, ప్రాథమిక నమూనా మార్పును తీసుకురావడానికి మార్గదర్శకత్వం ఒక అవకాశాన్ని ఏర్పరుస్తుంది. ఇది అభ్యసనను సన్నిహితులతో పొందేదిగా, సమాజ నిర్దేశితంగా చేస్తుంది. ఇది అభ్యసనను మరింత వ్యక్తిగతీకరిస్తుంది. నిరంతరం జరిగేలా చేస్తుంది.

*మార్గదర్శకత్వం భాగస్వాముల మధ్య సహకార వ్యవస్థకు దారితీస్తుంది. ఇక్కడ సమాజం అభ్యసనను ప్రభావితం చేస్తుంది. సామర్థ్య నిర్మాణం దిశగా అభ్యసన, ప్రతిస్పందన, పరస్పర పంపిణీ విషయాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.*

## 3.2. మిషన్ లక్ష్యాన్ని ఎలా సాధిస్తుంది?

ఒక ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి అనేక మంది వ్యవహర్తల పరస్పర చర్యగా ఈ మిషన్ ను పేర్కొనవచ్చు. విద్యా రంగంలోని అన్ని స్థాయిల్లో దీన్ని అమలు చేయవచ్చు.





చిత్రం 3.1: వ్యవహర్తలు నిమగ్నమై పరస్పర చర్యల్లో పాల్గొంటూ ఒక విభాగంగా లక్ష్యం వైపు పురోగమించడం

## వ్యవహర్తలు

ఈ మార్గదర్శక నెట్‌వర్క్‌లో ప్రధాన వ్యవహర్తలు మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు. ఒక రంగంలో వృత్తిపరమైన అభివృద్ధిని కోరుకునే విద్యావ్యవస్థలోని ఒక అధికారస్థాయికి చెందిన వ్యక్తులు - మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు. అదే అధికారస్థాయికి లేదా అంతకంటే పై స్థాయికి చెందినవారు మార్గదర్శకులు. కొంతకాలంగా అదే రంగంలో వృత్తిపరమైన అభివృద్ధిని కోరుకునే వారు. "*కోరుకోవడానికి*" సరిపడే చర్చలు, సంభాషణలను సులభతరం చేయడంలో వీరు ప్రవీణులు.


చిన్నస్థాయి మార్గదర్శకత్వం కార్యకలాపాలను నిర్వహించడానికి మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి పాత్రలు సరిపోతాయి. అయితే పెద్ద స్థాయిలో మార్గదర్శక నిర్మాణాలను సులభతరం చేయడానికి, కొనసాగించడానికి మూడవ వ్యవహర్త కూడా అవసరం. మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య జరిగే అన్ని పరస్పర చర్యల నాణ్యత, కాలపరిమితులను నిరంతరం మెరుగుపరచడానికి నిర్వాహకుడు (వ్యక్తిగత లేదా విభాగం) బాధ్యత వహిస్తారు. అదనంగా వారు మార్గదర్శక నిర్మాణ నిరంతర అభివృద్ధిని, పర్యావరణ వ్యవస్థ ద్వారా దాని వ్యవస్థీకరణను నిర్ధారిస్తారు. విద్యా పర్యావరణ వ్యవస్థలో ఏదైనా మార్గదర్శక కార్యక్రమం విస్తృతంగా ఉండే అవకాశం ఉన్నందువల్ల సాంకేతికతను, ఆన్‌లైన్ వేదికలను అభివృద్ధి చేయడానికి ఇతర వ్యవస్థల భాగస్వాములకు అపారమైన అవకాశం ఉంది.




**చిత్రం 3.2: మార్గదర్శకత్వ వ్యవహర్తలు**

ఈ వ్యవహర్తల మధ్య పరస్పర చర్యలు ప్రధానంగా జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు, ఉత్తమ అభ్యాసాల భాగస్వామ్యం చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. ఉదాహరణకు కొత్త ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఉత్తమ అభ్యాసాల గురించి చర్చను సులభతరం చేయడానికి మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సమూహంతో ఒక మార్గదర్శకుడు సంభాషణలో పాల్గొంటారు. సంఘటన ఆధారిత చర్చను ఎలా సులభతరం చేయాలనే అంశంపై నైపుణ్య నిర్మాణ సదస్సులో మార్గదర్శకుడును వ్యవస్థలోని నిర్వాహకుడు భాగస్వామిని చేస్తారు.

పరస్పర చర్య ప్రభావాన్ని నాలుగు అంశాలు నిర్దేశిస్తాయి. అవి హామీ, ఏకాభిప్రాయం, నిర్మాణం, సాధనాలు.





**చిత్రం 3.3: భాగస్వాముల మధ్య పరస్పర చర్యల సూత్రాలు**

## 3.3. మిషన్ ఆశించిన ఫలితాలు ఏమిటి?

భారతీయ విద్యా వ్యవస్థ అంతటా జ్ఞానం, నైపుణ్యాలు, విలువల సముపార్జన, బదలాయింపును మెరుగుపరచడమనే ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి భాగస్వాములు ఒకరితో ఒకరు పరస్పరం సంభాషించుకుంటారు. విద్యా పర్యావరణ వ్యవస్థలో వివిధ స్థాయిల్లో భారీ ఎత్తున వికేంద్రీకృత, సాంకేతిక-సహాయక మార్గదర్శక నిర్మాణాలను చేర్చడం ద్వారా దీన్ని సాధిస్తారు.

విద్యలో మెరుగైన, వికేంద్రీకృత నాయకత్వం ద్వారా పాఠశాల విద్యను మెరుగుపరచడమే అంతిమ లక్ష్యం. ఉదాహరణకు ఉపాధ్యాయుల్లో జ్ఞాన పునాదులను విస్తరించేందుకు, వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి మార్గదర్శకత్వాన్ని ఉపయోగించాలి. తరగతి గదిలో సవాళ్లను పరిష్కరించడానికి సంసిద్ధం చేయాలి. తద్వారా విద్యార్థుల్లో రోజువారీ జ్ఞాన వ్యాప్తిని మెరుగుపరచాలి. పాఠశాలలు గొప్ప అభ్యసన సంస్థలుగా ఎదగడానికి ఇది వేగవంతమైన, సమర్థవంతమైన మార్గంగా నిరూపితం కావచ్చు. మార్గదర్శకత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్ర లేదా జిల్లా స్థాయిల్లో సంబంధిత భాగస్వాములు/సంస్థలను అనుమతించవచ్చు. ఇలా చేయడం ద్వారా సామర్థ్య నిర్మాణానికి మరింత వికేంద్రీకృత విధానాన్ని అనుమతించే అవకాశం కూడా ఈ మిషన్ లో ఉంది. ఇంకా ఈ మార్గంలో మరింతదూరం పోతే, పాఠశాల నాయకులు, విద్యా నిర్వాహకులకు కూడా మిషన్ మార్గదర్శకత్వం కోసం విస్తరించవచ్చు. అయితే ఈ లక్ష్యాలను సాధించే నిరంతర ప్రయాణంలో, మిషన్ సంబంధించిన కొన్ని నిర్దిష్ట దశలు ఉన్నాయి అవి దాని పురోగతిని సూచిస్తాయి.




**చిత్రం 3.4: మిషన్ కీలక దశలు**

### దశ - 1: సంసిద్ధత

నెట్‌వర్క్‌లోని భాగస్వాములు వృత్తిపరమైన అభివృద్ధి కోసం *అవసరాల మదింపును* నిర్వహించవచ్చు. అవసరాలను తీర్చడానికి మార్గదర్శక కార్యక్రమాన్ని అమలు చేయడానికి తగిన వనరుల కోసం పరిధులను రూపొందించుకోవచ్చు. ఈ సమయంలో అనుసంధాన వ్యవహార్తలు ఈ నీలిపుస్తకం వంటి వనరులను ఉపయోగించవచ్చు. భారీ స్థాయి మార్గదర్శక వ్యవస్థను అమలు చేయడానికి వీలుగా స్వీయ శిక్షణ పొందడానికి ఈ వనరులను వినియోగించవచ్చు.

### దశ 2: సామర్థ్య నిర్మాణం

మార్గదర్శకుల నియామకం తర్వాత అవసరమైన మార్గదర్శక నైపుణ్యాలు, సాంకేతికతలతో పాటు ఈ రంగానికి సంబంధించిన నైపుణ్యాలలో వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ దశ అనుమతిస్తుంది.

### దశ 3: పరిచితం

ఈ దశలో మార్గదర్శకులు నియంత్రిత వాతావరణంలో రెండో దశలో నేర్చుకున్న నైపుణ్యాలను సాధన చేయవచ్చు. రెండో దశలో సామర్థ్య నిర్మాణం కోసం ఉపయోగించే పద్ధతిని మెరుగుపరచడానికి కూడా ఈ దశను ఉపయోగించవచ్చు. మార్గదర్శకత్వంలో భాగంగా పరస్పర చర్యల సమయంలో అందించే నాణ్యత, విలువపై మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల నుండి వచ్చిన ప్రతిపుష్టి ఆధారంగా ఈ మెరుగుదల ఉండాలి.

### దశ - 4: బలోపేతం చేయడం

వ్యవహర్తలు నియంత్రిత పరిసరాల్లో మార్గదర్శక నిర్మాణాలను విశ్వాసంగా అమలు చేసిన తర్వాత మార్గదర్శకులు తమకు నైపుణ్యం ఉన్న రంగాల్లో మార్గదర్శకత్వంలో అనుభవాన్ని పొందడం ప్రారంభిస్తారు. కొనసాగుతున్న సామర్థ్య నిర్మాణ సదస్సుల ద్వారా మార్గదర్శకుల నిరంతర అభివృద్ధిని ఈ దశ అనుమతిస్తుంది. ఈ సమయంలో మార్గదర్శక సంబంధాల అంతిమ ఫలితం వైపు కొలమానాల మూల్యాంకన మార్గదర్శక నిర్మాణ ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి, నిర్దేశించిన ఫలితాలను సాధించడానికి దాన్ని మళ్ళీ సరిచూడడంలో సహాయపడుతుంది.

మార్గదర్శకత్వం కార్యక్రమం కోసం ఉద్దేశించిన లక్ష్యాలతో ఫలితాలను సరిచూడాలి. ఉదాహరణకు ఉపాధ్యాయుల సన్నిహిత మార్గదర్శక సమూహాల ద్వారా పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచే కార్యక్రమాన్నే తీసుకుందాం. పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల ప్రతిభలో పెరుగుదల శాతాన్ని మదింపులు చేయాలి.

### దశ- 5: వృద్ధి, స్థిరత్వం

మార్గదర్శక నిర్మాణాన్ని పరీక్షించడం నుండి మార్గదర్శకత్వంలో అభ్యాస సమాజ నిర్మాణం వైపు ఈ దశ దృష్టిని మారుస్తుంది. నెట్‌వర్క్‌లోని సంబంధితుల భాగస్వామ్యాన్ని, దానిపై వారి నిరంతర ఆసక్తిని నిర్ధారించడానికి మార్గదర్శక నిర్మాణాన్ని ఇప్పుడు కొలవవచ్చు. కింది విధమైన సాధనాలను పరిచయం చేయడం ద్వారా దీన్ని సాధించవచ్చు:

అ. విలువల ప్రదర్శన ద్వారా పాల్గొనవలసిన అవసరాన్ని ప్రేరేపించాలి.

ఆ. ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యేలా వ్యవస్థీకరించాలి

ఇ. సంబంధిత ప్రోత్సాహకాల ద్వారా నిర్మాణాలలో నిరంతర భాగస్వామ్యం కోసం వ్యవహర్తలకు స్ఫూర్తి కలిగించాలి.

మిషన్ లో పైన పేర్కొన్న దశలవారీ వ్యాప్తిని నిర్వహించడానికి మార్గదర్శక వ్యవస్థలోని అందరు భాగస్వాముల మధ్య పరస్పర చర్యల విలువను సమర్థవంతంగా పెంచడానికి కింది విభాగాలు కొన్ని నిర్మాణాలను వివరిస్తాయి.

# అధ్యాయం IV మార్గదర్శకత్వానికి పరిష్కారాలు



# అధ్యాయం-IV: మార్గదర్శకత్వానికి పరిష్కారాలు

## 4.1. మార్గదర్శకుని ఎంపిక

వ్యవస్థను సులభతరం చేస్తూ సుదీర్ఘకాలం పాటు ప్రక్రియ కొనసాగించేందుకు నిర్వాహకుడు (వ్యక్తిగత లేదా విభాగం) కాకుండా, మార్గదర్శక వ్యవస్థ కోసం నియమితులైన మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అవసరం. మార్గదర్శకుల ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుందో ఈ విభాగం తెలియజేస్తుంది. మార్గదర్శకత్వం నిర్మాణాన్ని విజయవంతం చేయడానికి సహాయపడే మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల లక్షణాల గురించిన ఆలోచనలను పేర్కొంటుంది.

### 4.1.1 మార్గదర్శకుని ఎంపిక ప్రక్రియ

మార్గదర్శకత్వం బంధంలో ఉన్న మార్గదర్శకుని నిర్మాణంలో పాల్గొనే ఇతర భాగస్వాములు విశ్వసించాలి. మార్గదర్శకుని ఎంపిక చేయడానికి అనుసరించే ప్రక్రియ మార్గదర్శకులపై నమ్మకాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మార్గదర్శకత్వంలో పరస్పర సాహచర్యాన్ని పొందే విషయంలో కూడా ఈ ప్రక్రియదే ముఖ్యమైన పాత్ర. మార్గదర్శకుడు ఎంపిక ప్రక్రియ కింది వాటిని అనుమతించడం చాలా ముఖ్యం:

అ. సన్నిహితులచే నామనిర్దేశనం చేయటం లేదా బలమైన అభ్యర్థులు ఆసక్తిని వ్యక్తపరచడం

ఆ. మార్గదర్శకుని ఎంపిక ప్రమాణాల ద్వారా అభ్యర్థి దరఖాస్తు మూల్యాంకన

ఇ. మార్గదర్శకుల శిక్షణ, సామర్థ్య నిర్మాణం

సామాజిక శాస్త్రవేత్తలు, మనోవైజ్ఞానిక నిపుణులు, వివిధ క్షేత్రాలు/విభాగాల నుండి విద్యావేత్తలను కూడా తగిన మార్గదర్శకుని ఎంపిక ప్రక్రియను రూపొందించడంలో సహాయపడటానికి తీసుకురావచ్చు. ఇది నెట్‌వర్క్ అవసరాలను బట్టి ఎంపిక ప్రక్రియను సందర్భోచితంగా మార్చడానికి కూడా సహాయపడవచ్చు.

మార్గదర్శకుని ఎంపిక ప్రక్రియ ఉద్దేశించిన అభ్యర్థులందరికీ అందుబాటులో ఉండాలి. ఉదాహరణకు సాంకేతికతతో సౌకర్యవంతంగా ఉండని లేదా సాంకేతికత అందుబాటులో లేని బలమైన అభ్యర్థులు ఉండవచ్చు. అదేవిధంగా మార్గదర్శకత్వం నిర్మాణం అఖిల భారత/ రాష్ట్ర సర్వీసుల అధికారులు వంటి ఇతర రంగాల నుండి మార్గదర్శకులను ఎంచుకోవాలని భావిస్తే దరఖాస్తు చేసుకునేందుకు ఎంపిక ప్రక్రియ వారికి కనిపించేలా ఉండాలి. బలమైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి మార్గదర్శకుడు ఎంపిక ప్రక్రియ అవరోధంగా ఉండకూడదు.

## 4.2 మార్గదర్శకుల లక్షణాలు

మార్గదర్శకత్వం బంధానికి ముందు, మార్గదర్శకత్వం సమయంలో దాని నుండి ఎక్కువ ప్రయోజనం పొందడానికి ఒక మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి ఉండవలసిన కొన్ని లక్షణాలు ఉన్నాయి. మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఆ లక్షణాలు పొందడానికి సిద్ధం కావాలి. ఆ లక్షణాలను నేర్చుకోవాలి. కార్యక్రమ అభ్యసన ఫలితాలకు దారితీసే ఆకాంక్షాత్మక లక్షణాలు మార్గదర్శకుడు లో ఉండాలి. మార్గదర్శకత్వం బంధంలో ఆ పాత్రను పోషించడానికి అవసరమైన కొన్ని లక్షణాలు తప్పనిసరి. అయితే కొన్ని లక్షణాలను మార్గదర్శకుడు శిక్షణ, నిరంతర సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేయవచ్చు.

మార్గదర్శక వ్యవస్థ సందర్భాన్ని బట్టి మార్గదర్శకుని ఎంపికకు ప్రారంభ బిందువుగా పని చేసే లక్షణాల జాబితాను ఇక్కడ చూడవచ్చు. ఈ లక్షణాలు తదుపరి మార్గదర్శకుడు శిక్షణ కోసం ఒక సూచనగా ఉపకరిస్తాయి.

**అ. వైవిధ్యంపై అవగాహన:** ఈ సందర్భంలో వైవిధ్యం గురించి తెలుసుకోవడం అంటే మార్గదర్శకత్వ కార్యక్రమం సమయంలోని వాతావరణంలో వివిధ వ్యక్తులు, సమూహాలు, అభిప్రాయాల ఉనికి గురించి అవగాహన కలిగి ఉండడం. ఇది సామాజిక-ఆర్థిక నేపథ్యాలు, లింగం, వయస్సు, సంస్కృతి, కులమతాలతో పాటు వివిధ రకాల మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వ్యక్తిగత వ్యత్యాసాలు, ఇతర కోణాలకు సంబంధించిన స్పృహ.

**ఆ. సమర్థవంతమైన సమాచార ప్రసారం:** సమర్థవంతమైన సమాచార పంపిణీ మార్గదర్శకునికి ఉండవలసిన ఒక ముఖ్యమైన లక్షణం. అభిప్రాయాలు, భావనలు, జ్ఞానం, ఆలోచనలు, మనోభావాలను క్లుప్తంగా, నమ్మదగిన రీతిలో ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చేయగలిగే సామర్థ్యమిది. అలాగే శ్రద్ధగా వినడం, అర్థం చేసుకోవడం, ఇతరులతో ప్రతిస్పందించడం వంటివి మార్గదర్శకులకు అంతే ముఖ్యమైనవి. అందువల్ల విజయవంతమైన కార్యక్రమ అమలుకు సమర్థవంతమైన సమాచార పంపిణీ అవసరం.

**ఇ. సహానుభూతి:** మార్గదర్శకులు వారి మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల పట్ల సహానుభూతి కలిగి ఉండాలి. వారి దృక్కోణాలు, భావాలు, ఆలోచనలు, అనుభవాలను అర్థం చేసుకోవాలి. వాటితో సంబంధం కలిగి ఉండాలి. ఇది మార్గదర్శకులు తగిన మార్గదర్శకత్వం,సహకారాన్ని అందించడానికి వీలు కల్పిస్తుంది.

**ఈ. అనుభవం:** ఈ పరిస్థితిలో మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు- ఉభయులూ కార్యక్రమ నిర్వహణలో ముఖ్యమైన వ్యవహర్తలు కాబట్టి అనుభవం ముఖ్యం. మార్గదర్శకులు తమ వృత్తిపరమైన అభివృద్ధి సమయంలో సేకరించిన జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాన్ని అనుభవం సూచిస్తుంది. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఎదుర్కొంటున్న సందర్భాలు, సవాళ్లకు సంబంధించి మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి అదే క్యాడర్‌లో మార్గదర్శకులు పొందిన గొప్ప అనుభవం అవసరం. ఉత్తమ అభ్యాసాల ఉదాహరణలను పొందడం, పంచుకోవడం మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు అవసరం.

**ఉ. ప్రావీణ్యం:** ఒక నిర్దిష్ట విషయం, వృత్తి లేదా ప్రాంతంలో అధిక స్థాయి జ్ఞానం, నైపుణ్యం లేదా కౌశలం ఉన్న వ్యక్తిని వివరించడానికి ఉపయోగించే పదం ప్రావీణ్యం. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి తమ అంశంపై లోతైన అవగాహనను పెంపొందించుకోవాలంటే మార్గదర్శకుడు తప్పనిసరిగా సంబంధిత అంశం లేదా సీమ(డొమైన్)లో నిపుణుడిగా ఉండాలి. అంతర్దృష్టులు, ఉత్తమ అభ్యాసాలను అందించగలగాలి.

**ఊ. సరళత:** మార్గదర్శకత్వం విధానంలో సరళత ఉండటం మార్గదర్శకుల ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి. మెంటర్ షిప్ ప్రోగ్రామ్ సమయంలో మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అవసరాలకు అనుగుణంగా మార్గదర్శకులు అంశాన్ని, విధానాన్ని స్వీకరించి, సవరించగలగాలి. మార్గదర్శకత్వం పొందేవ్యక్తులందరూ కంటెంట్‌ను సులభంగా పొందడానికి వీలుగా బహుళ మార్గాలను ఉపయోగించగల సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. మార్గదర్శకత్వం కార్యక్రమంలో ప్రక్రియలో సరళత, విధానం రెండూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

**ఎ. స్ఫూర్తిదాయకం:** విజయవంతమైన మార్గదర్శకుడు తప్పనిసరిగా స్ఫూర్తిదాయకమైన లక్షణాలను కలిగి ఉండాలి. తమ మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ప్రేరేపించే మార్గదర్శకులు అభిరుచి, ఉత్సాహం, చలన శక్తులను రేకెత్తించడం ద్వారా గొప్ప సామర్థ్యాన్ని సాధించడంలో వారికి సహాయపడతారు. ఒక స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకుడు గొప్పతనం కోసం ప్రయత్నించేలా తమ మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ప్రోత్సహిస్తారు. పనితీరుపై అధిక అంచనాలను ఏర్పరుస్తారు. తమ స్వంత చర్యలు, విజయాలను ఉదాహరణగా చెప్పడం ద్వారా గొప్ప విజయాలు పొందవచ్చని ఆత్మవిశ్వాసం కలిగిస్తారు. తమ మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల కంఫర్ట్ జోన్‌లను దాటి వెళ్లి వారి లక్ష్యాలను కొనసాగించేలా ప్రేరేపిస్తారు.

**ఏ. నాయకత్వ నైపుణ్యాలు:** ఒక ఉమ్మడి లక్ష్యం వైపు ఇతరులను నడిపించడానికి, ప్రభావితం చేయడానికి, ప్రేరేపించడానికి మార్గదర్శకులకు నాయకత్వ లక్షణాలు, ప్రవర్తనలు ఉండాలి. మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ప్రోత్సహించడానికి, మార్గనిర్దేశం చేయడానికి వీలుగా మార్గదర్శక సంబంధాలను ప్రభావితం చేయడానికి మార్గదర్శకులకు నాయకత్వ నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి.

**ఐ. తార్కిక ఆలోచన:** తార్కికత, కారణాల ఆధారంగా భావనలు, ఆలోచనలు, పరిస్థితులు మొదలైనవాటిని విశ్లేషించడం, మదింపు చేయడం మార్గదర్శక పాత్ర పోషించే వారికి ప్రధానమైన లక్షణాలు. మార్గదర్శకులు ఎల్లప్పుడూ సమస్యలను తార్కికంగా పరిష్కరించాలి. సాక్ష్యం వెతకకుండా వాస్తవాలుగా పేర్కొనేవాటిని లేదా సమాచారాన్ని అంగీకరించకూడదు. విభిన్న దృక్కోణాలను పరిగణించాలి. సవాళ్లు, అడ్డంకులను పరిష్కరించేందుకు, వారి విధానాలను మూల్యాంకన చేయడానికి, పరిస్థితులకు తగినట్లుగా స్వీకరించడానికి, ప్రతిస్పందించడానికి మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు మద్దతు విషయంలో తార్కిక ఆలోచనావిధానం మార్గదర్శకులకు వీలు కల్పిస్తుంది.

**ఒ. సృజనాత్మకత:** సవాళ్లను అధిగమించేలా మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను తీర్చిదిద్దడానికి వీలుగా కొత్త ఆలోచనలను రూపొందించడానికి, వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి సృజనాత్మకత మార్గదర్శకులను సన్నద్ధం చేస్తుంది. వినూత్న పరిష్కారాలతో ముందుకు రావడానికి వివిధ దృక్కోణాలను అన్వేషించేలా; కొత్త ఆలోచనలు, భావనలు, దృక్కోణాలతో ప్రయోగాలు చేసేలా మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ప్రోత్సహించడం కూడా మార్గదర్శకులకు చాలా ముఖ్యం.

**ఓ. ప్రతిస్పందన:** స్వీయ ప్రతిస్పందనకు, మార్గదర్శకత్వం సదస్సుల మూల్యాంకనానికి, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల నుండి చురుకుగా ప్రతిపుష్టిని కోరడానికి ప్రతిస్పందన నైపుణ్యాలు ఉపయోగపడతాయి. నిరంతరం మార్గదర్శకులుగా ఎదగడానికి వీలుగా అభిప్రాయాలు, ఆలోచనలను సాన బెట్టుకునేందుకు ఈ నైపుణ్యాలు మార్గదర్శకులకు దోహదపడతాయి. తమ వ్యూహాలను మెరుగుపరచడానికి, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అవసరాలపై వారి అవగాహనను మరింతగా పెంచుకోవడానికి, అర్థవంతమైన మార్గదర్శకత్వాన్ని, సహకారాన్ని అందించడానికి ఈ నైపుణ్యాలు మార్గదర్శకులకు సహాయపడతాయి. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల ప్రతిస్పందన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, పెంపొందించుకునేలా ప్రోత్సహించడం కూడా మార్గదర్శకులకు చాలా ముఖ్యం.

పైన పేర్కొన్న లక్షణాలతో పాటు మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సవాళ్లను అర్థం చేసుకోవడానికి, వారికి తగిన సహకారం ఇవ్వడానికి మార్గదర్శకుడు లో తప్పనిసరిగా అధిక భావోద్వేగాలు ఉండాలి.మార్గదర్శకుని వ్యక్తిత్వానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలను కింద చూడవచ్చు.

## మార్గదర్శకుని వ్యక్తిత్వం- 1

శ్రీమతి అస్మితా పంత్ కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపాల్. గత 20 ఏళ్లుగా రెండు పాఠశాలల్లో ఆమె పాఠశాల నాయకురాలిగా ఉన్నారు. పదేళ్ల కిందట కేంద్రీయ విద్యాలయలో ప్రిన్సిపాల్‌గా చేరారు. ఉపాధ్యాయురాలిగా ఆమె కాలక్రమేణా బోధనాశాస్త్రంలో నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. తన జ్ఞానాన్ని, అనుభవాన్ని పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలనుకున్నారు. కొన్ని నాయకత్వ మాడ్యూళ్లను పూర్తి చేయడంతో పాటు బృందాలు, సంస్థల నిర్వహణపై అవగాహనను మెరుగుపరుచుకోవడం ద్వారా ఆమె ఈ పని మొదలుపెట్టారు. ఆమె తన పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలా వారిలో అభివృద్ధి అవసరమైన అంశాలపై అవగాహన పెంచుకున్నారు. సవాళ్లు ఎదుర్కొనే అంశాల గురించి ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడుతున్నప్పుడు ఆమె సానుకూల వైఖరితో విన్నారు. వివిధ అంశాల విషయంలో బలాలు, బలహీనతలు ప్రతి ఒక్కరిలో భిన్నంగా ఉంటాయని అర్థం చేసుకున్నారు. ప్రతిపుష్టి అందిస్తున్నప్పుడు బలాలను, అభివృద్ధి చెందవలసిన రంగాలను ఆమె తప్పకుండా గుర్తిస్తారు. వాటికి ఆధారాలు

ఇస్తారు. నిర్మాణాత్మక విమర్శపై ఆమె దృష్టి పెడతారు. ఆమె తన చర్యలు, వాటి పర్యవసానాలపై తరచుగా ప్రతిస్పందిస్తారు. ప్రతిస్పందన ఆధారంగా అసమర్థతకు, ప్రతికూలతకు దారి తీసే తన చర్యలను, నమూనాలను మార్చుకుంటారు.ఎప్పుడూ మరిన్ని కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఉత్సుకత ప్రదర్శిస్తారు. పాఠశాలలో ఇతరులు కూడా నేర్చుకునేలా స్ఫూర్తినిస్తారు. తన పాఠశాల సిబ్బంది నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కార్యశాలలను నిర్వహిస్తారు. నేర్చుకోవడం కొనసాగితే అభివృద్ధి ఎలా జరుగుతుందనే విషయంపై ఉదాహరణలను ప్రదర్శిస్తారు. ఉపాధ్యాయులు సురక్షితంగా, సౌకర్యంగా ఉన్నారని, అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ సహకారం అందించేలా అందుబాటులో ఉన్నారని నిర్ధారించుకోవడానికి ఆమె తన పరిధిని దాటి కూడా పనిచేస్తారు. సమూహంలో ఆమె భాషణ నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ ఆమె చెప్పేవిషయంపై ఆసక్తిని కలిగిస్తాయి. తగిన చర్య తీసుకునేలా స్ఫూర్తి ఇస్తాయి. ప్రముఖ పాఠశాల అభివృద్ధి పథకాలలో ఎన్నో సంవత్సరాల అనుభవం ఉన్న పాఠశాల నాయకురాలిగా ఆమె దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాల నాయకులకు మార్గదర్శకత్వం వహించేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. వారి విభిన్న అనుభవాల నుండి మరింత తెలుసుకోవడానికి, మెరుగైన పాఠశాలల వైపు పాఠశాల నాయకుల ప్రయాణాల్లో భాగస్వామిగా ఉండడానికి మార్గదర్శకత్వం అందించేందుకు ఉత్సుకత వ్యక్తం చేస్తున్నారు.

### మార్గదర్శకుని వ్యక్తిత్వం- 2

అమర్‌పాల్ బాలెంగ్ సీబీఎస్ ఇ అనుబంధ పాఠశాలలో భూగోళశాస్త్ర ఉపాధ్యాయులు. ఆయన 20 సంవత్సరాలుగా బోధిస్తున్నారు. పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులకు నిరంతరం ప్రేరణగా నిలుస్తున్నారు. ఉపాధ్యాయుడిగా తన నైపుణ్యాలకు అదనంగా తరచుగా ఇతర ఉపాధ్యాయుల అభిప్రాయాలను వింటారు. పాఠశాల సంస్కృతితో అలవాటు పడేందుకు కొత్త ఉపాధ్యాయులకు సహకరిస్తారు. తన సంస్థలో సిబ్బంది బృంద సభ్యులందరికీ సహాయక, సురక్షితమైన స్థల ఏర్పాటు, నిర్వహణలో ఆయనకు నైపుణ్యం ఉంది. స్ఫూర్తిదాయకమైన నాయకుడిగా ఆయనకు విశేషమైన గుర్తింపు ఉంది. పని ప్రదేశంలో ఉన్నత స్థాయి కార్యనైతికతతో కూడిన భద్రత, వృత్తి నైపుణ్యం, ఉన్నత ప్రమాణాల ప్రాముఖ్యతను, ప్రయోజనాలను ఆయన అర్థం చేసుకున్నారు. తన చర్యల ద్వారా ఆ విషయాన్ని స్పష్టం చేస్తారు. ఇతర ఉపాధ్యాయులకు సహకరిస్తూ మార్గనిర్దేశం చేయడానికి, పాఠశాలల్లో వారు ఉత్తమ సేవలందించే విధంగా చూసేందుకు ఇప్పుడు ఆయన తన నైపుణ్యాన్ని ఉపయోగించాలని అనుకుంటున్నారు. వృత్తిపరమైన జీవితాలను నెరవేర్చుకునే దిశగా వారి ప్రయాణంలో భాగస్వామిగా ఉండేందుకు సహాయం చేయాలనుకుంటున్నారు.

## 4.3 మార్గదర్శకత్వం పొందేవ్యక్తి లక్షణాలు

మార్గదర్శక సంబంధం విజయవంతం కావాలంటే మార్గదర్శకత్వం పొందేవ్యక్తి లక్ష్యాధారితంగా ఉండాలి. చొరవ తీసుకోవాలి. సవాళ్లను అన్వేషించాలి. నేర్చుకోవడానికి, బాధ్యతలను అంగీకరించడానికి ఉత్సాహాన్ని చూపాలి. చురుకుగా పాల్గొనాలి. ఉత్తమ బోధకులను నిలుపుకోవాలి. జ్ఞానంతో పాటు కొత్త సామర్థ్యాలను పొందాలి. బాధ్యతలు స్వీకరించాలి. విజయం కోసం బహుళ ప్రభావాలకు సిద్ధంగా ఉండాలి.[9] మార్గదర్శకత్వం పొందేవ్యక్తి వ్యక్తిత్వానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలను కింద చూడవచ్చు.

[9] National Institute of Technical Teachers Training and Research. (2020, September). Making Mentoring Relevant:NEP 2020 PERSPECTIVE.

### మార్గదర్శకత్వం పొందేవ్యక్తి వ్యక్తిత్వం - 1

సెల్వ కుమార్ కేంద్రీయ విద్యాలయంలో ఉపాధ్యాయుడు. ఆయన 12 సంవత్సరాలుగా పాఠశాలలో ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరింత నేర్చుకోవాలన్న కోరిక, వృత్తిపరమైన ఎదుగుదల కోసం ఆయన చూపిన ఆసక్తి పాఠశాల విద్యలో ఆయన కొన్ని కోర్సులు తీసుకునేలా చేశాయి. సామాన్య స్థాయి నుండి శ్రేష్ఠత వైపు ఎదగడానికి, విద్యార్థులందరికీ గొప్ప అనుభవాన్ని సృష్టించడానికి పాఠశాలలో చాలా సామర్థ్యాన్ని ఆయన చూస్తారు. ఇప్పుడు ఆయన తన పాఠశాల అభివృద్ధి ప్రయాణంలో మార్గదర్శకుల నుండి మార్గనిర్దేశం పొందుతారు. ఈ మార్గంలో నేర్చుకోవడానికి ఆయన ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు.

### మార్గదర్శకత్వం పొందేవ్యక్తి వ్యక్తిత్వం - 2

శ్రీమతి సంగీతా ప్రధాన్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు. బోధనలో ఆమె వృత్తిపరమైన శిక్షణ తర్వాత ఉపాధ్యాయురాలిగా ఇది ఆమెకు మొదటి పూర్తికాలిక ఉద్యోగం. ఆమె పాఠశాలలో బోధనావృత్తిని ప్రారంభించినప్పుడు తరగతి గదిలో తన శిక్షణను అనువర్తింపజేయడానికి కొంత సమయం పట్టింది. 7,8 తరగతుల్లో పని చేయడంలో ఆమెకు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విభిన్న తరహాల విద్యార్థులకు బోధించడంలో కూడా ఇబ్బందులెదురయ్యాయి. పరిస్థితులతో సర్దుబాటుకు సమయాన్ని వెచ్చించాలని సంగీతా ప్రధాన్ నిర్ణయించుకున్నారు. సహకారం కోసం పాఠశాలలోనూ ఆమె పరిధిలోని ఇతర ఉపాధ్యాయులతోనూ సంప్రదించారు. ఆమె నేర్చుకోవడం కోసం, మార్గదర్శకత్వం కోసం ఆసక్తిని ప్రదర్శించారు. సన్నిహితులతో సంభాషణలు, కార్యశాలలు, నిరంతర ప్రతిస్పందనల ద్వారా తరగతి గదిలోని ఇబ్బందులను దూరం చేసుకోగలిగారు.

## 4.4 మార్గదర్శకుని వికాసం

విజయవంతమైన మార్గదర్శక సంబంధాలను వృద్ధి చేయడానికి, వీలు కల్పించేందుకు మార్గదర్శకులకు సాధనాలు, అవకాశాలను అందించాలి. మార్గదర్శకుల (మెంటర్స్) వికాసం కింది రెండు దశల్లో ఏదైనా మార్గదర్శకత్వ కార్యక్రమంలో భాగంగా ఉండాలి:

అ. మార్గదర్శకుల ఎంపిక తర్వాత మార్గదర్శకత్వం చర్యలను సులభతరం చేసేలా మార్గదర్శకులను మెరుగ్గా సన్నద్ధం చేయడానికి మార్గదర్శకుడు శిక్షణా కార్యక్రమం సహాయపడుతుంది.

ఆ. మార్గదర్శకత్వ కార్యక్రమం కొనసాగుతున్నప్పుడు, నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి అవకాశాలు మార్గదర్శకులకు సహకరిస్తాయి. మార్గదర్శకులుగా ఎదగడానికి సహాయపడతాయి.

### 4.4.1 మార్గదర్శకుని శిక్షణా కార్యక్రమం

మార్గదర్శకులు క్రమశిక్షణ, సమాచార ప్రసార నైపుణ్యం, సహానుభూతి, భావోద్వేగ మేధస్సు, సమస్యా పరిష్కార నైపుణ్యాలు, సమయ పాలన, నాయకత్వ నైపుణ్యాలు వంటి అనేక రకాల వృత్తిపరమైన నైపుణ్యాలను కలిగి ఉంటారు. ఈ వృత్తిపరమైన నైపుణ్యాలు మార్గదర్శకత్వ కార్యక్రమ సమయంలో వారి మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి సహకారం లేదా మార్గదర్శకత్వం అందించడానికి వీలు కల్పిస్తాయి. ఒక మార్గదర్శకుడు శిక్షణా కార్యక్రమం మార్గదర్శకునికి రెండు రంగాలలో అభివృద్ధికి సహాయపడాలి. అవి : ప్రాథమిక మార్గదర్శక నైపుణ్యాల అభివృద్ధి, మార్గదర్శకత్వ రకాలపై శిక్షణ.

#### 4.4.1.1 మార్గదర్శకత్వం పునాదులు (ప్రధాన నైపుణ్యాలు)

ఈ శిక్షణ పెంపొందించవలసిన కొన్ని నైపుణ్యాలు కింద చూడవచ్చు.

### పట్టిక 4.1: నైపుణ్యాలు, అంశాలు & వివరణ

| నైపుణ్యాలు | అంశాలు | వివరణ |
|---|---|---|
| **సమాచార ప్రసారం** | చురుకుగా వినడం | మార్గదర్శకత్వం, కష్టమైన సంభాషణలు మొదలైన వాటిలో చురుకుగా వినడం ప్రాముఖ్యత, ముఖ్య అంశాలు. |
| | ప్రతిస్పందించడం, అన్వేషక ప్రశ్నలు అడగడం | విభిన్న పరిస్థితుల కోసం వివిధ రకాల ప్రశ్నలను అడగడం ద్వారా అర్థవంతమైన సంభాషణలను నిర్వహించడం |
| | ప్రతిపుష్టిని అందించడం, సేకరించడం | నిర్మాణాత్మక ప్రతిపుష్టిని సమర్థవంతంగా తీసుకోవడం, అందించడం కోసం చిట్కాలు |
| **నాయకత్వం** | పరివర్తన నిర్వహణ | వ్యవస్థాగత మార్పు ద్వారా ప్రజలను సానుకూలంగా నడిపించడానికీ, ప్రేరేపించడానికి మార్గాలు; దాని గురించిన సమాచారాన్ని పంపిణీ చేయడం |
| | దృక్కోణాన్ని, లక్ష్యాలను నిర్ధారించడం | మార్గదర్శక సంబంధం కోసం అర్థవంతమైన దృక్కోణం, ఎస్ ఎమ్ ఏ ఆర్ టి - **స్మార్ట్** (స్పెసిఫిక్, మెజరబుల్, అచీవెబుల్, రిలవెంట్ & టైమ్ బౌండ్ - నిర్దిష్ట, కొలవగల, సాధించగల, సంబంధిత, సమయ పరిమితి) లక్ష్యాలను నిర్ధారించడం |
| | జవాబుదారీతనాన్ని పెంపొందించడం | జట్లలో విజయవంతంగా జవాబుదారీతనాన్ని పెంపొందించడం; ప్రతినిధి బృంద నిర్వహణ, పర్యవేక్షణ, అభిప్రాయ సేకరణ, వెల్లడిలలో నైపుణ్యాలను ప్రదర్శించడం |
| | వృద్ధి మనస్తత్వాన్ని అభివృద్ధి చేయడం | వృద్ధి మనస్తత్వ ఆవశ్యకతను వ్యక్తీకరించడం; ఒకరి స్వీయ, వారి మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వృద్ధి మనస్తత్వాన్ని మెరుగుపరచడానికి సహకార వ్యూహాలను రూపొందించడం |
| | సమయపాలన | సమయం, కార్యకలాపాల నిర్వహణ, ప్రాధాన్యత వారీగా పనుల నిర్వహణ లక్ష్యాలకు చిట్కాలు |
| | సంస్కృతి నిర్మాణం | మెరుగైన బృంద/మార్గదర్శకత్వం పొందేవ్యక్తి బృంద సంస్కృతిని నిర్మించడానికి మార్గాలను గుర్తించి అమలు చేయడం |
| **ఇతర ఆవశ్యక నైపుణ్యాలు** | నెట్ వర్కింగ్ | ఉద్దేశపూర్వక సమస్యా పరిష్కారంలో అనుసంధాన ప్రాముఖ్యతను గ్రహించడం |
| | మార్గదర్శకత్వం, దాని సారాంశం | మార్గదర్శకత్వం, దాని ప్రాముఖ్యతను, మార్గదర్శకుని మార్గాలతో పాటు నిర్వచించడం |

### 4.4.1.2 మార్గదర్శకత్వం రకాలు

మార్గదర్శక చర్యలను వర్చువల్ గా, భౌతికంగా రెండు పద్ధతుల్లో నిర్వహించవచ్చు. ఏకకాలంలోనూ వేర్వేరుగానూ కూడా నిర్వహించవచ్చు. మార్గదర్శకత్వాన్ని కింది రకాలుగా విభజించవచ్చు:

ఒక మార్గదర్శకత్వ అనుభవం నిర్మాణాత్మకం అవ్వడానికి నాలుగు కీలక చర్యలు పరస్పర చర్యలను ఉత్ప్రేరకపరిచినప్పుడు మార్గదర్శకులు, మార్గదర్శకత్వంపొందేవారు వారి సంబంధిత సందర్భాలలో సమస్యలను పరిష్కరించడానికి *అభ్యసించటం, పంచుకోవడం, పరిష్కరించడం, చేర్చుకోడానికి* మార్గదర్శకత్వం పొందేవారి ఏజెన్సీని పునరుద్ధరించాల్సి ఉంటుంది. దిగువ వివరించిన విధంగా ఇది వివిధ రకాల మార్గదర్శకత్వం ద్వారా శక్తివంతమవుతుంది:

## అ. వైయక్తిక మార్గదర్శకత్వం

వైయక్తిక మార్గదర్శకత్వం వ్యక్తిగతీకరించిన జ్ఞాన-భాగస్వామ్య సంభాషణ. ఇందులో భాగస్వాములు తమకు నచ్చిన అంశంపై మార్గదర్శకత్వం చేయవచ్చు. ఇది మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి మధ్య కేంద్రీకృత చర్చ. భాగస్వామ్యం చేయడానికి, తెలుసుకోవడానికి, చర్చించడానికి విశ్వసనీయమైన మార్గదర్శకుడు లేదా సన్నిహితునితో అనుసంధానమయ్యే అవకాశాన్ని మార్గదర్శకత్వం పొందేవ్యక్తి పొందుతారు. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సంపాదించిన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పునర్బలనం చేయడానికి వారికి మార్గదర్శకులు సహాయపడతారు.

సవాళ్లను ఎదుర్కోవడానికి జ్ఞానాన్ని, నైపుణ్యాలను ఎలా అన్వయించాలో వారికి అర్థమయ్యేలా వివరిస్తారు. ఒక మార్గదర్శకుడు ఒకే మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి మార్గదర్శకత్వం చేస్తారు కాబట్టి మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు తమ సామర్థ్యాలపై బలమైన నమ్మకాన్ని పెంపొందించుకుంటూ వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగడానికి సహకరిస్తుంది. మార్గదర్శకత్వం వారికి అంతర్దృష్టితో కూడిన ప్రయాణం అవుతుంది. ఇది మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వికాసానికి తోడ్పడుతుంది. తమ సమాజానికి సహకరించడానికి మార్గదర్శకులకు ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది.

## ఆ. బృంద మార్గదర్శకత్వం

బృంద మార్గదర్శకత్వంలో ఒకే విధమైన సవాళ్లను ఎదుర్కొంటున్న మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సమూహం పాల్గొంటుంది. సన్నిహితుల నుండి నేర్చుకుని, నెట్‌వర్క్‌ను నిర్మించాలనుకునే మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు ఇది సహాయపడుతుంది.

### i. చర్చా సమూహాలు (జ్ఞాన బదిలీ మార్గదర్శకత్వం)

సమాజ అవసరాలకు సంబంధించిన భావనలు (విధానాలు, పథకాలు మొదలైనవి), ఉత్తమ అభ్యాసాల వివరాలను చర్చా సమూహాలు (మార్గదర్శకత్వ సర్కిళ్లు) అందజేస్తాయి. జ్ఞానం, అనుభవాలు, అభ్యసనలను సులభతరం చేయడానికి, పంచుకోవడానికి మార్గదర్శకుల పాత్రను స్వీకరించే నిపుణులకు ఈ సమూహాలు సహాయపడతాయి. మార్గదర్శక సమూహాలు మార్గదర్శకత్వాన్ని క్రియాత్మక అభ్యసన అంశాలతో మిళితం చేస్తాయి. సామూహికంగా నేర్చుకోవడానికి, పురోగమించడానికి మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ప్రేరేపించేందుకు ఈ సర్కిళ్లను ప్రభావితం చేయవచ్చు. సారూప్య సవాళ్లను ఎదుర్కొంటున్న వ్యక్తులు లేదా సామూహిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలనుకునే వారు కలిసి రావడాన్ని ఇది సులభతరం చేస్తుంది. ఆ నిర్దిష్ట భావనలో జ్ఞానం, అనుభవం, నైపుణ్యం ఉన్నవారి ద్వారా మార్గదర్శకత్వం, సలహాలు పొందుతున్నప్పుడు అన్వేషించడానికి, చర్చించడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మార్గదర్శక బృందాలను ఎంచుకునే అవకాశం వారు ఏం నేర్చుకోవాలనుకుంటున్నారో, ఎవరి నుండి నేర్చుకోవాలనుకుంటున్నారో ఎంచుకోవడానికి మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు వీలు కల్పిస్తుంది.

### ii. సన్నిహితుల మార్గదర్శకత్వం

నిర్దిష్ట సవాళ్లకు విజయవంతంగా పరిష్కారాలు సాధించిన లేదా నిర్దిష్ట సీమ(డొమైన్)లలో నైపుణ్యాన్ని పెంపొందించుకున్న నిపుణుల సమూహం వారి సహచరులకు చర్చలు, మార్గదర్శకత్వ అవకాశాలను ఈ విధానంలో అందిస్తుంది. వివిధ దృక్కోణాల నుండి జ్ఞానం, అనుభవాలను పంచుకోవడం ద్వారా సన్నిహితుల మధ్య సహాయక సంబంధాలను పెంపొందించే అవకాశం సన్నిహిత మార్గదర్శకత్వం సదస్సులకు ఉంటుంది. ఇది సారూప్య అనుభవాలను కలిగి ఉన్న విశ్వసనీయ అనుసంధానాలకు చెందిన వ్యక్తుల ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. అదే సమయంలో వారి జ్ఞానాన్ని కూడా పెంపొందిస్తుంది. సన్నిహిత మార్గదర్శకత్వం అనేది రెండు మార్గాల్లో పరస్పర ప్రయోజనకరమైన అభ్యసన ప్రక్రియను సూచిస్తుంది. మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఇద్దరూ జ్ఞానం, అనుభవాలను పంచుకోవడం వల్ల ఇది ఉభయ పక్షాలకూ ప్రయోజనకరంగా ఉంటుంది.

మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి సన్నిహిత మార్గదర్శకులు మార్గనిర్దేశం చేయడం, సహకరించడంతో మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల తమ జ్ఞానాన్ని అర్థం చేసుకోవడానికి, వాటిని నేర్చుకోవడంలో సహాయపడే వివిధ మార్గాల్లో అన్వయించుకోవడానికి కృషి చేస్తారు. ఇది ఉత్తమ విధానాలను పంచుకునేందుకు వేదికగా కూడా పనిచేస్తుంది.

**iii. సందర్భ - ఆధారిత చర్చలు (పరిస్థితుల మేరకు మార్గదర్శకత్వం)**

ఈ విధానంలో మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల ఒక నిర్దిష్ట సాధారణ సమస్యతో యంత్రాంగం/మార్గదర్శకుడును సంప్రదించి, పరిష్కారాలను కనుగొనే ఆశతో ఉంటారు. సామూహిక సమస్య పరిష్కారానికి ఈ విధానం గొప్ప అవకాశంగా పనిచేస్తుంది.

**iv. మెరుపు మార్గదర్శకత్వం**

మెరుపు మార్గదర్శకత్వం స్వల్పకాలిక మార్గదర్శకత్వం. ఇది క్లుప్తంగా, దృష్టి కేంద్రీకృతమైన స్వల్పకాలంలో జరుగుతుంది. ఒక నిర్దిష్ట సమస్య లేదా అంశంపై వ్యక్తులకు శీఘ్ర మార్గదర్శకత్వం, సహకారం అవసరమైన సందర్భాల్లో ఇది సాధారణంగా ఉపయోగపడుతుంది. తక్కువ వ్యవధిలో విలువైన అంతర్దృష్టులు, సహకారం పొందేందుకు ఇది అనువైన, సమర్థవంతమైన మార్గం.

పైన గుర్తించిన రకాలు మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య పరస్పర చర్యను ప్రోత్సహించడానికి ఉద్దేశించినవి. అయితే మార్గదర్శక పరస్పర చర్యలను అమలు చేయడానికి అదనపు మార్గాలు కూడా సాధ్యమే. ఇది కింది పట్టికలో చూపిన విధంగా సమకాలిక లేదా అసమకాలిక పద్ధతులను ఉపయోగించి ఆన్‌లైన్, భౌతిక మాధ్యమాల సంయోగ పద్ధతుల్లో నిర్వహించవచ్చు.

**పట్టిక 4.2: మార్గదర్శకత్వ పద్ధతులు**

| పద్ధతులు → <br> మాధ్యమం ↓ | సమకాలిక | అసమకాలిక |
|---|---|---|
| **ఆన్‌లైన్** | పైన వివరించిన అన్ని విధానాల్లో ఆన్‌లైన్ కాన్ఫరెన్సింగ్ సాధనాల ద్వారా నిర్వహించడం <br> *ప్రత్యక్ష సదస్సుల నిర్వహణకు అవకాశం లేనిచోట్ల ఇది భారీ స్థాయి మార్గదర్శక కార్యక్రమాల నిర్వహణకు అనుకూలమైనది. ఎందుకంటే మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు వేర్వేరు భౌతిక స్థానాల్లో ఉండవచ్చు* | ప్రతిస్పందన అసైన్‌మెంట్లు, అనుబంధ ప్రశ్నలతో కూడిన కేస్ స్టడీస్ వంటి పనిని కేటాయించడానికి, అభిప్రాయాన్ని బదిలీ చేసుకోవడానికి వీలయ్యే ఆన్‌లైన్ సాధనాలు. <br> *స్వీయ ప్రతిస్పందన, స్వీయ అభ్యసన సమయాన్ని ప్రోత్సహించడానికి దీన్ని ఆన్‌లైన్ లో సమకాలిక కార్యక్రమంతో పాటు ఉపయోగిస్తారు.* |
| **ఆఫ్‌లైన్ (భౌతికపద్ధతి)** | భౌతిక పద్ధతుల్లో పైన వివరించిన విధంగా అన్ని విధానాల్లో నిర్వహించడం <br> ఈ కలయిక చిన్నస్థాయి కార్యక్రమాలకు అత్యంత ఉపయోగకరంగా ఉండవచ్చు. ఆన్‌లైన్ విధానాలకు మాత్రమే సమాచారప్రసారం పరిమితం కాకుండా మార్గదర్శకత్వాన్ని మెరుగుపరుస్తుంది. | పుస్తకాలు, కార్యకలాప సామగ్రి(యాక్టివిటీ కిట్లు), అనుభవాలు అందించే కార్యక్రమాలు మొదలైన భౌతిక సాధనాలను కేటాయించవచ్చు. <br> స్వీయ-అభ్యసనను ప్రోత్సహించడానికి మరింత అనుకూలంగా రూపొందించిన ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమకాలిక మార్గదర్శకత్వం కార్యక్రమంతో పాటు ఈ కలయికను ఉపయోగించవచ్చు. |

### 4.4.2 మార్గదర్శకుల కోసం నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి

మార్గదర్శకుని శిక్షణ అస్థిరంగా ఉండాలి. మార్గదర్శకుడు మరింత మార్గదర్శకత్వ పరస్పరచర్యలతో నిమగ్నమై ఉండేటట్లుగా ముందుకు సాగాలి. ఉదాహరణకు, మార్గదర్శకుని శిక్షణ వివిధ స్థాయిలలో వివిధ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, వారి సామర్థ్యనిర్మాణాన్ని పెంపొందించడంలో సహాయపడే తదుపరి భాగాన్ని పరిచయం చేయడానికి వివిధ స్థాయిలలో కొనసాగుతుంది:

**పట్టిక 4.3: మార్గదర్శకుని శిక్షణ & నైపుణ్యాల స్థాయి**

| స్థాయి -1 | స్థాయి-2 | స్థాయి-3 |
|---|---|---|
| మార్గదర్శకత్వం, దాని సారాంశం | చర్చా సమూహాలు | బాధ్యతాయుతతత్వ నిర్మాణం |
| దృక్కోణాన్ని, లక్ష్యాలను రూపొందించడం | సంస్కృతి నిర్మాణం | నెట్ వర్కింగ్(అనుసంధానం) |
| సమూహ సౌలభ్యం | వైయక్తిక మార్గదర్శకత్వం | సన్నిహితుల మార్గదర్శకత్వం |
| కేసు - ఆధారిత చర్చలు | అన్వేషాత్మక ప్రశ్నలు అడగడం | పరివర్తన |
| సమకాలిక సౌలభ్యం | ఇవ్వడం, ప్రతిపుష్టి స్వీకరించడం | వృద్ధి మనస్తత్వం |
| చురుకుగా వినడం | | సమయ పాలన |
| అసమకాలిక సౌలభ్యం | | |
| అన్వేషాత్మక ప్రశ్నలు అడగడం | | |

అదనంగా, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులతో వారి చర్చల పరిధులను విస్తృతం చేయడానికి, మరిన్ని దృక్కోణాలను తీసుకురావడానికి నిర్వాహక సంస్థలు అందించేదానికంటే మించి సామర్థ్యనిర్మాణంలో నిమగ్నమయ్యే అవకాశాలను మార్గదర్శకులు పొందాలి. నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల్లో మార్గదర్శకులను క్రమానుగతంగా నిమగ్నం చేసే నిర్మాణం మార్గదర్శకుడు అభివృద్ధికి చాలా అవసరం. నిపుణుల తరగతులు, వెబినార్లు, సామర్థ్య నిర్మాణం కోసం ఆన్‌లైన్ కోర్సులు మొదలైన వాటి ద్వారా వికాసం సాధించవచ్చు.

## 4.5 మార్గదర్శకత్వ క్షేత్రాలు

పైన పేర్కొన్న వివిధ రకాల మార్గదర్శకాలను వివిధ రంగాల్లో ప్రాథమిక స్థాయి మార్గదర్శకత్వానికి ఉపయోగించవచ్చు. మార్గదర్శక కార్యక్రమ లక్ష్యాలు, భాగస్వాముల అవసరాలు, సందర్భం ఆధారంగా ఏ రంగంలో అయినా మార్గదర్శకత్వం అందించవచ్చు. సదస్సు కోసం అత్యంత సంబంధిత మార్గదర్శక రంగాలను కనుగొనడానికి కింది విషయాలను (పట్టిక 4.4) ఉదాహరణలుగా ఉపయోగించవచ్చు. ఈ గుర్తించబడిన క్షేత్రాలు ఎన్ఈపి 2020కి అనుగుణంగా ఉన్నాయి. ఉద్భవించే ఇతర కొత్త రంగాలను కూడా గుర్తిస్తారు. కార్యక్రమ కొనసాగింపులో వాటిని చేరుస్తారు.

### పట్టిక 4.4: మార్గదర్శకత్వ క్షేత్రాలు-నిర్వచనం

| మార్గదర్శకత్వ క్షేత్రాలు | నిర్వచనం |
|---|---|
| **బోధనాంశ విషయ జ్ఞానం (పి.సి.కె.) - పాఠశాల సబ్జెక్టులు/విభాగాల అంశాలను తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం.** | పి.సి.కె. అనేది ఉపాధ్యాయుని విషయం, బోధనా జ్ఞానాన్ని వివరించడానికి పేర్కొనే పదబంధం. గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం, కళలు మొదలైన నిర్దిష్ట సబ్జెక్టులు/విభాగాలకు సంబంధించిన వాస్తవాలు, సిద్ధాంతాలు, సూత్రాలు, భావనలను అర్థం చేసుకోవడాన్ని విషయ పరిజ్ఞానం సూచిస్తుంది. మరోవైపు బోధన-అభ్యసన ప్రక్రియలో అభ్యాసకుడికి సహాయం చేయడానికి ఉపాధ్యాయుడు ఉపయోగించే పద్ధతులు, వ్యూహాలను బోధనా విజ్ఞానం సూచిస్తుంది. |
| **పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం** | ఎన్ఈపి 2020లో పేర్కొన్నట్టు 2025 నాటికి ప్రాథమిక పాఠశాలలో సార్వత్రిక పునాది అక్షరాస్యత, సంఖ్యా జ్ఞాన అవగాహన సాధించడం అత్యంత ప్రాధాన్యత అంశం. విద్యార్థి గ్రేడ్- 3కి చేరుకునే సమయానికి ఆమెకు/అతనికి అర్థవంతంగా చదవడం, రాయడం రావాలి. సంఖ్యా శాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక అవగాహన ఉండాలి. పునాది అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానాన్ని పాఠశాలను, వారి తరగతి గదుల వెలుపల జీవితాన్ని సమ్మిళితం చేయడం ద్వారా సాధించవచ్చు |
| **యోగ్యత మేరకు సమానమైన, సమ్మిళిత విద్య** | పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందాలనే భావనను పెంపొందించే సమాన, సమ్మిళిత విద్యను ఎన్ఈపి 2020 బలంగా నొక్కి చెబుతుంది. అణగారిన వర్గాలను (మహిళలు, ట్రాన్స్ జెండర్(ఉభయలింగ) సమూహాలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఓబీసీలు, దివ్యాంగులు, ఇతర వెనుకబడిన వర్గాలు) ఇది పరిగణనలోకి తీసుకుంది. ఈ విధానం పిల్లలందరికీ సమ్మిళిత అభ్యసన వాతావరణాన్ని కల్పించేలా నిర్ధారిస్తుంది. |
| **యోగ్యత ఆధారిత విద్య** | యోగ్యత ఆధారిత విద్య అనేది ఒక దృఢమైన పాఠ్యప్రణాళిక, కాలపరిమితి నిబంధనల ద్వారా కొనసాగడం కంటే పరిశీలించదగ్గ, కొలవగల వైఖరులు, జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించే విధానం. విద్యార్థులు తమ జ్ఞానాన్ని నిజ-జీవిత సందర్భాల్లో అనువర్తింపజేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా చూసుకోవడాన్ని యోగ్యత ఆధారిత విద్య లక్ష్యంగా పెట్టుకుంది. |
| **కథా కథనం, బొమ్మల ఆధారిత బోధన** | కథాకథనం, బొమ్మల ఆధారిత బోధనను ఎన్ఈపి 2020, పునాది స్థాయి జాతీయ పాఠ్య ప్రణాళికా రూపురేఖా చట్రం-2022 బలంగా ప్రతిపాదిస్తున్నాయి. ప్రారంభ దశల్లో పిల్లలు పొందిన భావనల అవగాహనను బొమ్మల ఆధారిత బోధనా పద్ధతి ద్వారా బలోపేతం చేయవచ్చు. ఇది పిల్లల సామాజిక-భావోద్వేగ వికాసం, బుద్ధి కుశలత, సృజనాత్మకతలను ప్రోత్సహిస్తుంది. |
| **అనుభవపూర్వకమైన అభ్యసన** | అనుభవపూర్వక అభ్యసనను స్వీకరించాలని ఎన్ఈపి 2020 సూచిస్తోంది. "ప్రతి సబ్జెక్ట్ ప్రామాణిక బోధనాశాస్త్ర పరిధిలో ప్రయోగాత్మక అభ్యసన, కళా సహిత, క్రీడా సహిత విద్య, కథాకథన ఆధారిత బోధనా శాస్త్రం ఏకీకరణతో సహా" ఉండాలని |

| | |
|---|---|
| | పేర్కొంటోంది. |
| **భారతీయ జ్ఞానం** | భారతీయ జ్ఞానం, ఆలోచనలు ఎల్లప్పుడూ జ్ఞానం, వివేకం, నిజాయితీ లను విద్యలో భాగంగా పరిగణిస్తాయి. భారతీయ జ్ఞానంలో విద్య లక్ష్యం అంతిమ స్వీయ-సాక్షాత్కారం, విముక్తి. అలాగే జీవితాన్ని గడిపేందుకు వ్యక్తులను సిద్ధం చేయడం కూడా. ప్రాచీన భారతీయ జ్ఞాన అంశాలను శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించవచ్చు. |
| **కృత్యాధార పరిశోధన** | తరగతి గదిలోని, పాఠశాలలోని నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించే ఒక రకమైన క్రమబద్ధమైన విచారణ కృత్యాధార పరిశోధన. వ్యూహాల గురించి మరింత తెలుసుకోవడానికి, బోధనాభ్యసన వాతావరణంలో నిర్ణయం తీసుకోవడంలో సహాయపడటానికి విద్యావేత్తలు ఈ పరిశోధనను నిర్వహించడం. |
| **నీతి, నైతికత, రాజ్యాంగ విలువలు** | సహానుభూతి, ఇతరుల పట్ల గౌరవం, పరిశుభ్రత, మర్యాద, ప్రజాస్వామిక స్ఫూర్తి, ప్రజా ఆస్తుల పట్ల గౌరవం, శాస్త్రీయ దృక్పథం, స్వేచ్ఛ, బాధ్యత, బహుత్వవాదం, సమానత్వం, న్యాయాలపై దృష్టి సారించే సూత్రాలు, నైతికత, రాజ్యాంగ విలువలతో ఒక ఉత్తమ విద్యా వ్యవస్థ నిర్దేశితమవుతుంది. |
| **అంకాత్మక (డిజిటల్) విద్య అక్షరాస్యత** | అందరికీ నాణ్యమైన విద్యను అందించడంలో సాంకేతికత ప్రయోజనాలను జాతీయ విద్యా విధానం-(ఎన్ఈపి) 2020 గుర్తించింది. అంకాత్మక వేదికలు, ఇన్ఫర్మేషన్ & కమ్యూనికేషన్ సాంకేతికత ఆధారిత విద్యా కార్యక్రమాలు చాలా అవసరం. భవిష్యత్ విద్యా రంగ సవాళ్లను పరిష్కరించడానికి వాటిని పెంచడం, విస్తరించడం అవసరం. |
| **వృత్తిపరమైన ప్రకాశనం, నైపుణ్యాలు** | వృత్తి విద్య, సాధారణ విద్యల మధ్య కఠినమైన విభజన లేని భావనను ఎన్ఈపి 2020 ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా విద్యార్థులు భవిష్యత్తులో తమ సొంత మార్గాన్ని(ఐచ్ఛికాన్ని) ఎంచుకునేందుకు వీలుగా తమ ఆసక్తికి అనుగుణమైన సబ్జెక్టును ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇంటర్న్‌షిప్ అవకాశాల ద్వారా వడ్రంగులు, తోటమాలి, కుమ్మరులు, కళాకారులతో సహా వివిధ రంగాలకు చెందిన వృత్తి నిపుణులను విద్యార్థులకు ఈ విద్యా విధానం పరిచయం చేస్తుంది. |
| **కళా సమీకృత విద్య** | బోధనా శాస్త్రాల్లో కళా సమీకృత విద్యను చేర్చడం పిల్లలకు సంతోషకరమైన, ఆనందకరమైన అభ్యసన వాతావరణాన్ని సృష్టిస్తుంది. భారతీయ కళ, సంస్కృతులను సమీకృతం చేయడం వల్ల అభ్యసనలో భారతీయ తత్వాలు, విలువలు ఉంటాయి. విద్య, సంస్కృతుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఇది ఏ దేశ విద్యా వ్యవస్థలోనైనా అత్యంత ముఖ్యమైన అంశం. |
| **క్రీడా సమీకృత విద్య** | "క్రీడా సమీకృత బోధనా విధానం స్వదేశీ క్రీడలతో సహా శారీరక కార్యకలాపాలతో కూడుకొని ఉంటుంది. ఇది సహకారం, స్వీయ చొరవ, స్వీయ-మార్గ నిర్దేశం, స్వీయ-క్రమశిక్షణ, జట్టుపని, బాధ్యత వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థులకు సహాయపడుతుంది." అని ఎన్ఈపి 2020 పేర్కొంటోంది. |

| | |
|---|---|
| **సమాజ పరస్పర చర్య** | సమర్థవంతమైన అభ్యసన కోసం పిల్లల విద్యా ప్రక్రియలో సమాజం నిమగ్నమవ్వాలని వివిధ అధ్యయనాలు పేర్కొన్నాయి. వివిధ మార్గాల్లో సమాజం అర్థవంతమైన ప్రమేయం పిల్లలలో సాంస్కృతిక గౌరవాన్ని, సామాజిక-భావోద్వేగ అభ్యసనాన్ని పెంచుతుంది. ఇది పాఠశాల వెలుపల సమాజంలోని గతిశీలతను తెలుసుకోవడానికి కూడా వారికి సహాయపడుతుంది. |
| **21వ శతాబ్దపు నైపుణ్యాలు** | ఇది అభివృద్ధి చెందుతున్న సమాజంలో, ప్రపంచంలో ఉండేందుకు అవసర మయ్యే విస్తృత నైపుణ్యాలు, సామర్థ్యాలను సూచిస్తుంది. ఈ నైపుణ్యాలలో సృజనాత్మకత, అంకాత్మకఅక్షరాస్యత, సమస్యా పరిష్కారం, సమాచార ప్రసారం, ఆవిష్కరణ, అనుసరణీయత ఉన్నాయి. కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞాన పురోగతితో ఈ నైపుణ్యాలు ఇప్పుడు ప్రపంచ పౌరులుగా ఎదగడానికి వ్యక్తులకు ఆవశ్యకం. |
| **సంపూర్ణ 360 డిగ్రీల మదింపు రూపకల్పన, పూర్తి చేయడం (సమగ్ర మదింపు)** | ఎన్ఈపి 2020 పిల్లలకు 360 డిగ్రీల బహుమితీయ సంపూర్ణ మదింపు పద్ధతిని సూచించింది. పిల్లల మదింపును ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహచరులు, స్వీయ-మదింపు ద్వారా సమగ్ర పద్ధతిలో చేయాలి. ఇందులో మేధాపర, భావాత్మక, మానసిక చలనాత్మక వికాసంలోని అన్ని అంశాలూ ఉంటాయి. |
| **ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యం** | ప్రస్తుత విద్యా వాతావరణంలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వారి వృత్తికి చాలా డిమాండ్ ఏర్పడింది. భావోద్వేగ డిమాండ్లు, పని-జీవిత సమతుల్యత, పనితీరు ఒత్తిడి వంటివి పాఠశాల ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కొన్ని అంశాలు. అందువల్ల పాఠశాలల్లో సహాయక, ఆరోగ్యకరమైన అభ్యసన వాతావరణాన్ని సృష్టించడం కోసం ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్య సమస్యను గుర్తించడం చాలా ముఖ్యం. |

## 4.6 మార్గదర్శకత్వ పరస్పర చర్యలు

విజయవంతమైన మార్గదర్శక సంబంధానికి నిర్మాణాత్మక మార్గదర్శక పరస్పర చర్య కీలకం. ఇది మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఇద్దరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. అయితే మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య సంబంధం కొంత కాల వ్యవధిలో అభివృద్ధి చెందుతుంది. మొత్తం పరస్పర చర్య సమయంలో మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య సంబంధం స్థిరంగా, విశ్వసనీయంగా ఉండాలి. వారు మార్గదర్శకత్వ సంబంధంలో పాల్గొనడానికి ఎంచుకున్న కారణాలపై ఆధారపడాలి. మార్గదర్శక కార్యక్రమ లక్ష్యాలు మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల పరస్పర చర్యపై ఆధారపడి ఉంటాయి. ఈ పరస్పర చర్యలో ఇవి ఉంటాయి:

అ. నమ్మకాన్ని పెంచుకోవడం, సత్సంబంధాల వృద్ధి

ఆ. లక్ష్యాలను నిర్ధారించడానికి సహకార పద్ధతిలో ప్రయత్నాలు

ఇ. మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల తరచుగా సమావేశమవడం

ఈ. పరస్పర ప్రశంసలు, ప్రేరణ

ఉ. వ్యక్తిగత, వృత్తిపర అభివృద్ధి

ఊ. సహకార మార్గదర్శకత్వం, ప్రతిపుష్టి

NMM

NATIONAL MISSION FOR MENTORING

అధ్యాయం V

# మార్గదర్శకత్వ కార్యక్రమ అంశాలు



# అధ్యాయం-V: మార్గదర్శకత్వ కార్యక్రమ అంశాలు

రూపకల్పన సమయంలో పరిగణించవలసిన అనేక అంశాలతో కూడిన ఒక క్లిష్టమైన నిర్మాణం మార్గదర్శకత్వ కార్యక్రమం కావచ్చు. మార్గదర్శక కార్యక్రమాన్ని సమర్థవంతంగా రూపొందించడంలో, అమలు చేయడంలో కింది అంశాలు సహాయపడతాయి:

## 5.1 కార్యక్రమ రూపకల్పన, ప్రణాళిక

అ. లక్షిత సమూహం (మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల)

ఆ. మార్గదర్శక కార్యక్రమ స్వభావం

ఇ. నియామకం కోసం శక్తిమంతులైన మార్గదర్శకులు

ఈ. కార్యక్రమంలోని మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల, నిర్వాహకులు మొదలైన భాగస్వాములందరి కోసం దృక్కోణం, లక్ష్యాలు, ఆశించిన ఫలితాలు

ఉ. సదస్సుల వ్యవధి, సదస్సుల మధ్య కాలపరిమితి

ఊ. మార్గదర్శకత్వ పరస్పర చర్యల విధానం

ఎ. కార్యక్రమ సంబంధిత సమాచార వ్యాప్తి

ఏ. మార్గదర్శకత్వం – మూల్యాంకన

ఐ. ప్రతిపుష్టి, అనంతర కార్యక్రమాలు

### 5.1.1 మార్గదర్శకుని పురోగతి

మార్గదర్శకత్వ కార్యక్రమం కేవలం మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య ఉండే సంబంధం మాత్రమే కాదు. క్షీణతను పరిగణనలోకి తీసుకుని, మార్గదర్శకులు వ్యవస్థకు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. మార్గదర్శకత్వ వ్యవస్థ స్థిరత్వానికి మద్దతు ఇచ్చే విధంగా రూపొందాలి. అంతే తప్ప వ్యవస్థను కొనసాగించడానికి ఎల్లప్పుడూ బాహ్య వనరులపై ఆధారపడేలా ఉండకూడదు. ఉదాహరణకు మార్గదర్శకులు తమకు తాముగా నిర్దిష్ట స్థాయి శిక్షణ పొందిన తర్వాత కొత్త మార్గదర్శకులకు శిక్షణ ఇవ్వవచ్చు. నాలుగు-దశల ప్రక్రియ ఉదాహరణను కింద చూడవచ్చు.

మార్గదర్శక సంబంధ పురోగతిని దృష్టిలో ఉంచుకుని మార్గదర్శక కార్యక్రమ పురోగతిని రూపొందించాలి.




చిత్రం 5.1: మార్గదర్శకుని పురోగతి

## 5.2 కార్యక్రమ నిర్వహణ

మార్గదర్శక కార్యక్రమాన్ని ప్రభావవంతమైన విధంగా అమలు చేసేందుకు కార్యక్రమ నిర్వహణ విభాగం (ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పి.ఎం.యు.)) లేదా నిర్వాహకుల బృందాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఇందులో ఈ కింది అంశాలు ఉంటాయి:

అ. సలహా బృందం ఏర్పాటు

ఆ. కార్యక్రమ నిర్వహణ కోసం ఒక వ్యవస్థ ఏర్పాటు

ఇ. అభివృద్ధి ప్రణాళికలు, వనరుల రూపకల్పన

ఈ. కార్యక్రమాన్ని పర్యవేక్షించే వ్యవస్థ

ఎ. భాగస్వాములు, సంస్థలు, కార్యక్రమాల కోసం అభిప్రాయ సేకరణ నెట్‌వర్క్

ఏ. మానవ వనరుల అభివృద్ధికి వ్యూహాలు

ఐ. ప్రభావవంతమైన ప్రజా సంబంధాలు, సమాచార ప్రసార ప్రయత్నాలు

ఒ. కార్యక్రమ అమలు కోసం నిధుల కేటాయింపు

## 5.3 కార్యక్రమ కార్యకలాపాలు

గుర్తుంచుకోవలసిన కార్యాచరణ విధులు:

అ. మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల, కార్యక్రమ సిబ్బందితో పాటు వాలంటీర్లు ఎవరైనా ఉంటే వారి సమూహాలను ఏర్పాటు చేయడం

ఆ. శక్తిమంతులైన మార్గదర్శకుల ఎంపిక, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల ధ్రువీకరణ

ఇ. మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల, కార్యక్రమ సిబ్బందికి పునర్బలనం, శిక్షణ అందించడం

ఈ. మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల బృందాల ఏర్పాటు

ఉ. నిర్ధారిత పరామితుల్లో మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల కోసం కార్యకలాపాలు, సదస్సుల ప్రణాళిక రూపకల్పన

ఊ. మార్గదర్శకత్వ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి సహాయక వ్యవస్థ

ఎ. కార్యక్రమ సమయంలో పాల్గొన్నవారి సహకారాన్ని గుర్తించడం

ఏ. లక్ష్యాల సాధనకు మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు సౌలభ్యం కలిగించడం

### 5.3.1 పాత్రలు, బాధ్యతలు

మార్గదర్శక కార్యక్రమంలో విభిన్న భాగస్వాముల సూచనాత్మక పాత్రలు, బాధ్యతలు కింద పేర్కొన్న విధంగా ఉంటాయి.

**పట్టిక 5.1: భాగస్వాములు & బాధ్యతలు**

| భాగస్వాములు | బాధ్యతలు |
|---|---|
| సీనియర్ అధికారులు / కార్యక్రమ నిర్వహణ విభాగం (ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పి.ఎం.యు.) | అ. మార్గదర్శకుడు శిక్షణ కోసం కార్యక్రమం, బాటపటం (రోడ్‌మ్యాప్), పాఠ్యాంశాల రూపకల్పన చేయాలి<br>ఆ. మార్గదర్శకులను ఎంపిక చేయాలి<br>ఇ. మార్గదర్శకుల సామర్థ్యాన్ని పెంపొందించాలి<br>ఈ. నిరంతర సామర్థ్య నిర్మాణం ద్వారా మార్గదర్శకులకు సహకారం అందించాలి<br>ఉ. ఉత్సాహం ఎక్కువగా ఉంచడానికి వీలుగా మార్గదర్శకత్వంపై ఆలోచనలను నమోదు చేయడానికి, పంచుకోవడానికి ప్రముఖ వక్తలను ఆహ్వానించాలి.<br>ఊ. కార్యక్రమం సమర్థవంతంగా అమలు జరిగేలా నిర్ధారించుకోవాలి<br>ఎ. కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి. మూల్యాంకన చేయాలి. |
| మార్గదర్శకుడు | అ. మార్గదర్శకుడు సర్టిఫికేషన్ కార్యక్రమం పూర్తి చేయాలి<br>ఆ. ఇతర ఉపాధ్యాయుల కోసం మార్గదర్శక కార్యక్రమాలను నిర్వహించాలి. సౌలభ్యకర్తగా సులభతరం చేయాలి.<br>ఇ. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల నుండి వారి మార్గదర్శక నైపుణ్యాలపై సూచనలు, అభిప్రాయాలను కోరాలి<br>ఈ. నిరంతరం సామర్థ్యాన్ని పెంపొందించడానికి శిక్షణ/కార్యశాలలకు హాజరు కావాలి |
| మార్గదర్శకత్వం పొందేవ్యక్తి | అ. మార్గదర్శక కార్యక్రమాలకు హాజరు కావాలి.<br>ఆ. నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి దిశగా నేర్చుకోవాలి. భాగస్వామ్యం చేయాలి. పరిష్కరించాలి. అనుసంధానం కావాలి. |

### 5.3.2 మార్గదర్శకత్వ శిక్షణలో వివిధ దశల్లో నిర్వహించవలసిన కార్యకలాపాలపై ప్రతిపాదనలు

#### అ. ప్రోగ్రామ్ రోల్-అవుట్

i. మార్గదర్శకులుగా మారడానికి దేశం/రాష్ట్రం/వ్యవస్థ అంతటా ఉన్న నిపుణుల కోసం ఎంపిక ప్రక్రియను రూపొందించండి

ii. మార్గదర్శకుడుగా నమోదు చేసుకోవడానికి విధి విధానాలను విడుదల చేయండి

iii. వ్యవస్థ భాగస్వాముల కోసం ప్రమాణాలు, ఎంపిక సమయసారిణిని విడుదల చేయండి

#### ఆ. మార్గదర్శకుల ఎంపిక ప్రక్రియ (అనుబంధం II చూడండి)

మార్గదర్శకుల ఎంపిక ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయవచ్చు:

i. దశ-1: ప్రాథమిక వివరాలను పేర్కొనే దరఖాస్తు పత్రంతో పాటు ఆన్‌లైన్ అభ్యసన వాతావరణంలో ఉండే సవాళ్లను పరిష్కరించడంలో దరఖాస్తుదారు సామర్థ్యాన్ని అంచనా వేసే కేస్ స్టడీని కూడా పరిగణనలోకి తీసుకుని ఈ దశలో ఎంపిక చేయాలి. ఈ దశలో ఎంపికైన దరఖాస్తుదారులు రెండో దశకు వెళ్తారు.

ii. దశ-2: సమాచార ప్రసార నైపుణ్యాలు, ప్రేరణ అందించగల సామర్థ్యం, విషయ పరిజ్ఞానం మొదలైనవాటిని అంచనా వేయడానికి ఒక పరస్పర చర్య/ముఖాముఖి జరపాలి. ఇంటర్వ్యూ ప్రక్రియను నిపుణుల కమిటీ నిర్వహిస్తుంది. ఎంపికైన దరఖాస్తుదారులు మార్గదర్శకత్వ వేదికలో మార్గదర్శకులుగా చేరతారు.

*ఒక నిర్దిష్ట సీమ(డొమైన్)లో ఉన్న ప్రసిద్ధ, అత్యుత్తమ నిపుణులను జాతీయ మార్గదర్శకత్వ వ్యవస్థలోకి జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి నేరుగా ఎంపిక చేస్తుంది.*

#### ఇ. మార్గదర్శకుల సామర్థ్య నిర్మాణం

i. మార్గదర్శకులు ప్రభావవంతంగా మార్గదర్శకత్వం చేసేందుకు అవసరమైన భావనలు, నైపుణ్యాలు, సాంకేతికతలపై జ్ఞానాన్ని పెంపొందించుకునే లక్ష్యంతో ఉండే కార్యశాలలను ఏర్పాటు చేయాలి. సౌలభ్యం కల్పించే నైపుణ్యాలు, అన్వేషాత్మక ప్రశ్నలను అడగడం, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సమూహంలో ఉత్తమ సంస్కృతి నిర్మాణం మొదలైన నైపుణ్యాలపై ఈ కార్యశాలలను తీర్చిదిద్దాలి.

ii. మార్గదర్శకత్వ పరస్పర చర్యలకు ముందు నిర్వహించాల్సిన వర్క్‌షాప్‌లను పునర్బలనం/సామర్థ్య నిర్మాణం కోసం క్షేత్ర స్థాయి నిపుణులను ఆహ్వానించడం ద్వారా ప్రారంభించాలి. సమాచారాన్ని అందించే వీడియోలు, ప్లాన్ చేసిన కార్యకలాపాల ద్వారా ఈ కార్యశాలలు మొదలవ్వాలి.

#### ఈ. మార్గదర్శకుల నియామక ప్రక్రియ

i. మార్గదర్శకత్వం వేదికలోకి మార్గదర్శకులను తీసుకోవడానికి సంబంధించి ఎన్.ఎం.ఎం. పోర్టల్/మొబైల్ అప్లికేషన్ మొదలైన మార్గదర్శక వ్యవస్థలను సిద్ధం చేయండి. పంచుకోండి.

ii. మార్గదర్శకులు వారి ప్రొఫైళ్లను రూపొందిస్తారు. అవసరమైన సమాచారాన్ని అందిస్తారు

### ఎ. మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను తీసుకునే ప్రక్రియ

i. మార్గదర్శకత్వం వేదికలోకి మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను తీసుకోవడానికి సంబంధించి మార్గదర్శకాలను సిద్ధం చేయండి. పంచుకోండి.

ii. మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను తీసుకునే ప్రక్రియలోని వివిధ దశల్లో పురోగతిని తెలుసుకునేందుకు వీలుగా నమోదులను నిర్వహించండి

### ఏ. మార్గదర్శక పరస్పర చర్యలు

i. మార్గదర్శకులు వేదికలో గ్రూప్ మార్గదర్శకత్వం సదస్సుల వివరాలను పంచుకోవచ్చు. ఆయా సదస్సులను నిర్వహించవచ్చు.

ii. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వేదికలో గ్రూప్ మార్గదర్శకత్వం సదస్సులు, మార్గదర్శకుల కోసం శోధించవచ్చు. సదస్సులకు హాజరు కావడానికి నమోదు చేసుకోవచ్చు

iii. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వారి సందేహాల నివృత్తి కోసం సంబంధిత డొమైన్‌లోని మార్గదర్శకులను వ్యక్తిగతంగా సంప్రదించవచ్చు. మార్గదర్శకత్వం పరస్పరచర్య కోసం మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి పరస్పర అనుకూల సమయం, చట్రాన్ని నిర్ణయించుకోవచ్చు

iv. మార్గదర్శకులకు మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల రేటింగులు ఇవ్వవచ్చు. అభిప్రాయాలను తెలియజేయవచ్చు.

*నియామకాలు లేదా మార్గదర్శక పరస్పర చర్యలకు సంబంధించి ఏదైనా సాంకేతిక లోపాన్ని పరిష్కరించడంలో ఐ.టి. బృందం సహకరిస్తుంది.*

### ఐ. పర్యవేక్షణ, విశ్లేషణ

i. వేదికలో మార్గదర్శకత్వ పనితీరును ఎప్పటికప్పుడు మదింపు చేయండి. అవసరమైన విధంగా నెలవారీ/త్రైమాసిక నివేదికలను రూపొందించండి.

ii. మార్గదర్శకత్వ కార్యక్రమ విశ్లేషణకు అన్ని నివేదికలను మదింపు చేయండి. సంకలన రూపంలోకి తీసుకురండి. తదనుగుణంగా అవసరమైన చర్యలను ప్రారంభించవలసిందిగా సూచించండి


## 5.4 కార్యక్రమ మూల్యాంకన

నిరంతర నాణ్యత మెరుగుదలకు వీలుగా మార్గదర్శక కార్యక్రమ మూల్యాంకన కోసం కిందివి అవసరం:

అ. కార్యక్రమ పురోగతిని కొలవడానికి ఒక ప్రణాళిక

ఆ. కార్యక్రమంలో ఆశించిన ఫలితాలను మదింపు చేసే ప్రక్రియ

ఇ. కార్యక్రమ మూల్యాంకన, కనుగొన్న విషయాలు, అన్వేషణలు, విస్తరణపై సమగ్ర నివేదిక. ఈ మూడు అంశాలను మూల్యాంకన చేయడం ద్వారా కార్యక్రమ విజయ స్థాయిని నిర్ధారించవచ్చు.




**చిత్రం 5.2: మార్గదర్శకత్వం కోసం మూల్యాంకన కొలమానాలు**

**అ. అందుబాటు:** - అవసరమయ్యే భాగస్వాములందరినీ మార్గదర్శకత్వ కార్యక్రమం ఇముడ్చుకుంటుందా?

మూల్యాంకన చేసేటప్పుడు పరిగణనలోకి తీసుకోవలసిన అత్యంత కీలకమైన అంశం కార్యక్రమ అందుబాటు. అనుకూలంగా రూపకల్పన జరిగి సమగ్రమైన వృత్తిపరమైన వికాసంలో నిమగ్నమయ్యే అవకాశాన్ని ఈ కార్యక్రమం అందిస్తుంది. కాబట్టి క్యాడర్‌లోని సభ్యులందరికీ మార్గదర్శకత్వం అందుబాటులో ఉండాలి. భాగస్వాముల ప్రస్తుత సమాచార నిధు(డేటాబేస్)లలో భద్రతానిధిని చూడటం ద్వారా ఈ సూచికను అంచనా వేయాలి. అనేక రకాల భిన్నత్వంతో కూడిన దేశంలో విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన సమగ్రత, వైవిధ్యం, కొలిచే వీలు, భాష, అందుబాటు వంటి ముఖ్యమైన అంశాలు కూడా ఈ కార్యక్రమంలో ఉండాలి.

మార్గదర్శకత్వాన్ని భాగస్వాములకు తప్పనిసరి అంశంగానో ఐచ్ఛికంగా ఎంపిక చేసుకునే అవకాశంగానో మార్చినప్పటికీ "మార్గదర్శకత్వం నుండి ప్రయోజనం పొందేవారు కార్యక్రమంలో పాల్గొంటున్నారా?" అనే ప్రశ్నఅడగడం చాలా ముఖ్యం. మార్గదర్శకత్వ కార్యక్రమం నిర్బంధ, ఎంపిక-ఆధారిత అంశాల కలయికగా ఉండాలని దీని నుండి తెలుస్తోంది. ఏదైనా వ్యవస్థలో కొత్త పద్ధతులను చేర్చడం సవాలుగా ఉంటుంది. లభ్యతను నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలి. అవసరమైన విధంగా తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అమలు చేయాలి.

**ఆ. సంతృప్తి:** మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులతో పాటు వారి సంబంధిత పాఠశాలలు/సంస్థలు కార్యక్రమంతో ఎంతవరకు సంతృప్తి చెందాయి?

ఈ సూచిక మార్గదర్శక పరస్పర చర్యల నాణ్యతపై దృష్టి పెడుతుంది. కార్యక్రమం కొనసాగేందుకు, కోరుకున్నట్లు జరిగిందని నిర్ధారించుకునేందుకు పాల్గొనే భాగస్వాములందరి సంతృప్తి చాలా అవసరం. కాలానుగుణ సర్వేలను ఉపయోగించి మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సంతృప్తిని కొలవవచ్చు. ఈ ప్రోగ్రామ్ వారి వృత్తిపరమైన జీవితాలకు జోడించే

విలువను, వారు పెట్టుబడి పెట్టిన కాలానికి పొందుతున్న రాబడి గురించి అడగాలి. భాగస్వాముల సంతృప్తిని రెండు వేర్వేరు కొలమానాలను ఉపయోగించి కొలవవచ్చు -

i. సౌలభ్యవంతమైన పరస్పర చర్యల నాణ్యత - మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవారు మార్గదర్శక సంభాషణల నిర్మాణాన్ని ఆస్వాదిస్తున్నారని ధ్రువీకరించుకోవాలి. ఈ కార్యకలాపాలపై గడిపిన సమయాన్ని పెంచడానికి రెండు వైపుల నుండి తగినంత అంగీకారం ఉందని నిర్ధారించుకోవాలి.

ii. పరస్పర చర్యల ద్వారా అందించబడిన అంశాల నాణ్యత - ఈ పరస్పర చర్యల సమయంలో అందించిన అంశాలు భాగస్వాముల వృత్తిపరమైన జీవితాలకు విలువను జోడిస్తాయని నిర్ధారించుకోవాలి. భాగస్వాములు తమ ప్రస్తుత పరిజ్ఞానంతో సంధానించుకోవడానికి, తమ ఆలోచనలను కొత్త దిశల్లోకి నెట్టడానికి తగినంత సవాలుగా అర్థం చేసుకునేలా ఉండాలి.

**ఇ. ప్రభావం:** పాఠశాల/సంస్థపై కార్యక్రమ ప్రభావం ఏమిటి?

ఈ సూచిక ప్రభావం కోసం మార్గదర్శక వ్యవస్థను అంచనా వేస్తుంది. ఇది కొలవడానికి కష్టతరమైనది కావచ్చు. మార్గదర్శక కార్యక్రమ లక్ష్యంపై ఆధారపడి, విద్యార్థులపై ప్రభావం, పాఠశాల సంస్కృతిలో మార్పులు మొదలైనవాటిని

అంచనా వేయవలసి ఉంటుంది. ఇది కొలవడానికి దీర్ఘకాలిక సూచిక కావడంవల్ల కార్యక్రమ ప్రారంభ దశల్లో సాధ్యం కాకపోవచ్చు. రోజువారీ అభ్యాసాలపై అభిప్రాయ సేకరణ లక్ష్య సాధనలో కార్యక్రమాన్ని సర్దుబాటు చేయడంలో సహాయపడుతుంది.

దీర్ఘకాలంలో కార్యక్రమ విజయం, దానితో కొనసాగే నిర్ణయాలు కార్యక్రమ ప్రభావంపై ఆధారపడి ఉండాలి. మార్గదర్శకత్వ కార్యక్రమంలో కొంత సమయం గడిపిన తర్వాత మాత్రమే దీనిని కొలవవచ్చు. అయినప్పటికీ ఇది కార్యక్రమ విజయానికి అత్యంత ముఖ్యమైన సూచిక. పాఠశాల అభివృద్ధి, కొత్త పని సంస్కృతి కోసం పరివర్తన సంసిద్ధత, మెరుగైన అభ్యసన ఫలితాలు మొదలైన విషయాల్లో కార్యక్రమ ప్రభావాన్ని సరైన విజయ సూచికలను ఉపయోగించి నిర్ధారించాలి. కార్యక్రమాన్ని సర్దుబాటు చేయడానికి ఇది తరచుగా సరిపోతుంది. ఇవి కొన్ని ఉదాహరణలు:

**పట్టిక 5.2: లక్ష్యం, ప్రభావాల సూచిక**

| మార్గదర్శక కార్యక్రమ లక్ష్యం | ఉపయోగించుకునే అవకాశం ఉన్న ప్రభావ సూచికలు |
|---|---|
| సేవకు-ముందు ఉపాధ్యాయులు శ్రమశక్తిలోకి వచ్చేందుకు పరివర్తనను సులభతరం చేయడానికి వారికి సేవలో-ఉన్న ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం వహిస్తారు. | అ. శ్రమశక్తి (వర్క్‌ఫోర్స్)లో చేరినప్పుడు ఉపాధ్యాయుల సంతృప్తి శాతం పెరుగుతుంది<br>ఆ. కొత్త ఉపాధ్యాయులు బోధించే విద్యార్థుల అభ్యసన ఫలితాలలో పెరుగుదల శాతం<br>ఇ. కొత్త ఉపాధ్యాయులు బోధించే విద్యార్థుల సంతృప్తి స్థాయిల్లో పెరుగుదల శాతం<br>ఈ) సేవలో ఉన్న ఉపాధ్యాయుల-మార్గదర్శకుల పనితీరు సూచికల్లో పెరుగుదల శాతం |
| పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల అభ్యసన ఫలితాలను | అ. పునాది అక్షరాస్యత, సంఖ్యా భావనల మదింపులో విద్యార్థుల ప్రగతిలో పెరుగుదల శాతం |

| | |
|---|---|
| మెరుగుపరచడానికి, క్లస్టర్‌లోని ఉపాధ్యాయులు పీర్-మార్గదర్శకత్వం సర్కిళ్లను సృష్టిస్తారు | ఆ. తరగతి గది పరిశీలనల సమయంలో నమోదైన తగిన బోధనాభ్యసన సామగ్రి, పనితీరులో పెరుగుదల శాతం<br>ఇ. ఉపాధ్యాయుల సంతృప్తిలో, సమాజ భావనలో పెరుగుదల శాతం |

సుస్థిర అభివృద్ధి లక్ష్యం-4 (నాణ్యతగల విద్య) ద్వారా జాతీయ మార్గదర్శకత్వ సంస్థ ప్రేరణ పొందినప్పటికీ ఈ వ్యవస్థ కేవలం సుస్థిర అభివృద్ధి లక్ష్య అమలు కాలక్రమానికి మాత్రమే పరిమితం కాలేదు. వ్యవస్థలో అంతర్గతంగా నిరంతర మార్గదర్శకత్వ ప్రక్రియను ప్రారంభించాలనే లక్ష్యంతో ఈ మిషన్ మొదలైంది. మార్గదర్శక కార్యక్రమం లక్ష్యాలు, ఉద్దేశించిన గమ్యాలకు సకాలంలో పునర్విమర్శలను నిర్వహించడానికి పైన రూపొందించిన ప్రభావ సూచికలు సహాయపడతాయి.

పరివర్తనను తేవడానికి సానుకూల పునర్బలనాన్ని ఉపయోగించే ప్రయత్నంలో సానుకూల ప్రభావానికి దారితీసే భాగస్వాముల పనికి ప్రోత్సాహకాలు లభించాలి. ఉత్తేజం లభించాలి. ఇది ఇతర ప్రయోజనాలతో పాటు మార్గదర్శకత్వ కార్యక్రమం తెచ్చిన మార్పు, సానుకూల ప్రభావంపై నిరంతర దృష్టిని నిర్ధారిస్తుంది. అంతిమంగా భారతదేశంలో విద్యలో సానుకూల మార్పులను తీసుకురావడంలో ఏర్పరచే సామర్థ్యాన్ని బట్టి మార్గదర్శక కార్యక్రమాన్ని అంచనా వేయాలి.

## 5.5 వ్యవస్థీకరణ

సంస్థాగత, వ్యవస్థాపరమైన, వ్యక్తిగత వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి మార్గదర్శకత్వం ఒక గొప్ప మార్గం. ఇది వ్యవస్థ సామూహిక విలువ సమర్పణను మెరుగుపరచడానికి పర్యావరణ వ్యవస్థలో ఇప్పటికే ఉన్న వనరులను ప్రభావితం చేస్తుంది. విద్యా వ్యవస్థ స్థాయిలలో ఒక ముఖ్యమైన కార్యాచరణగా దీన్ని భావించాలి. ఈ ముఖ్యమైన కార్యకలాపం నిరంతర ప్రక్రియగా ఉండాలి. ఇది భాగస్వాములందరి రోజువారీ అభ్యాసాల్లో స్థిరంగా చేర్చాలి.

మార్గదర్శకత్వ కార్యక్రమం లబ్ధిదారుల మధ్య స్నేహపూర్వక భావన కారణంగా ప్రారంభంలో వాటాదారులలో చాలా సంతృప్తిని ఇస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి, మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి, నిర్వాహకులకు చాలా సమయం, కృషి అవసరం. అటువంటి కార్యక్రమం కొనసాగాలంటే మార్గదర్శక కార్యక్రమాన్ని వ్యవస్థీకరించడం అవసరం.

వ్యవస్థీకరణ ఒక సంస్థ లేదా సంస్కృతిలో ఒక సంప్రదాయంగానో లేదా నిబంధనగానో ఏదో ఒకటి స్థాపించే చర్య. ఇది గణనీయమైన స్థాయిలో స్థిరంగా పని చేసేందుకు మార్గదర్శకత్వ కార్యక్రమంలోని అన్ని నిర్మాణాలు సంస్థాగత అభ్యాసాలు, ప్రయోజనాలతో అనుసంధానం కావాలి. ఏ స్థాయిలోనైనా మార్గదర్శకత్వం ని విజయవంతంగా వ్యవస్థీకరించడానికి రెండు మార్గాలు ఉన్నాయి.

## 5.6 ప్రోత్సాహకీకరణ

విద్యావ్యవస్థలో ఇప్పటికే ఉన్న నిర్మాణాల్లో మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల, వారి అనుబంధ సంస్థలు వృద్ధి చెందడంలో సహాయపడేలా ఈ కార్యక్రమం ఆర్థికేతర ప్రోత్సాహకాలను ఉపయోగిస్తుంది.

మార్గదర్శకులు లేదా మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను ఎలా ప్రోత్సహించవచ్చో చెప్పేందుకు ఇక్కడ కొన్ని ఉదాహరణలు చూడవచ్చు.

**పట్టిక 5.3: ప్రోత్సాహకాల రకాలు**

| ఉదాహరణ నం. | ప్రోత్సాహకం రకం | వివరాలు |
|---|---|---|
| ఉదాహరణ-1 | మార్గదర్శకులకు అవగాహన | అ. అత్యుత్తమ పనితీరు కనబరిచే మార్గదర్శకులకు ఒక ప్రముఖ సంస్థ నుండి ప్రత్యేకమైన నాయకత్వ వికాస కోర్సును పొందే సౌలభ్యం<br>ఆ. ఉపాధ్యాయుల జాతీయ వృత్తి ప్రమాణాలతో (ఎన్.పి.ఎస్.టి.) జాతీయ మార్గదర్శకత్వ సంస్థ అనుసంధానమవుతుంది. |
| ఉదాహరణ-2 | ఉత్తమ పనితీరు కనబరిచిన మార్గదర్శకులను గుర్తించడం | అ. ప్రశంసాపత్రాలు అందజేయడం<br>ఆ. ప్రాధాన్యత ఇవ్వడం. ఉదా. వెబ్‌సైట్‌లో ప్రత్యేక స్థానం కల్పించడం, అత్యుత్తమ పనితీరు కనబరిచిన మార్గదర్శకుల కథనాలను ప్రముఖంగా పేర్కొనడం మొదలైనవి.<br>ఇ. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ నిర్వహించే సంవత్సరాంతపు సెమినార్‌లో ఉత్తమ అభ్యాసాలను ప్రదర్శించే అవకాశం |

మార్గదర్శకత్వం పొందేవ్యక్తులలో కూడా అత్యుత్తమ పనితీరుకు గుర్తింపు లభిస్తుంది. వారికి ప్రశంసాపత్రం బహూకరిస్తారు.

## 5.7. మార్గదర్శకత్వ కార్యక్రమాలకు సవాళ్లు

మార్గదర్శక కార్యక్రమానికి కూడా అడ్డంకులుంటాయి. మార్గదర్శకత్వ కార్యక్రమాన్ని రూపొందించడం, అమలు చేయడంలో సవాళ్లు ఉంటాయి. అయితే ఈ సవాళ్ల గురించి మనకు అవగాహన ఉంటే వాటిని సాధారణ మార్గాల్లో పరిష్కరించవచ్చు.

### 5.7.1 సరిపోలని అంచనాలు

ఏదైనా మార్గదర్శకత్వ వ్యవస్థలో ముఖ్యమైన అంశం ఏమిటంటే పాల్గొనే భాగస్వాములందరి కోసం లక్ష్యాలను, స్పష్టమైన అంచనాలను రూపొందించడం. మార్గదర్శకత్వంలో తాము ఏం సాధించాలనుకుంటున్నారనే దానిపై మార్గదర్శకుడు లేదా మార్గదర్శకత్వం పొందేవ్యక్తి అస్పష్టంగా ఉన్నప్పుడు లక్ష్యాలను నిర్దేశించడం, అంచనాలను సమలేఖనం చేయడం సవాలుగా మారవచ్చు.

ఈ అవరోధాన్ని పూర్తిగా నివారించడానికి మార్గదర్శక కార్యక్రమం అంతటా నిరంతరంగా అంచనాల సమాచారాన్ని అందజేస్తూ ఉండాలి. ప్రతి ఒక్కరూ సమరీతుల్లో ఉండేలా ఆకస్మికంగా పరీక్షించడాన్ని ప్రవేశపెట్టడం చాలా అవసరం.

### 5.7.2 శ్రద్ధ చూపని మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల

మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మార్గదర్శకత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం, వాటిని ఎక్కువగా ఉపయోగించుకోవడం చాలా కీలకమైనప్పటికీ ఈ వ్యవస్థలో ఉండటానికి వారిని ప్రోత్సహించడం కూడా చాలా ముఖ్యం. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల శ్రద్ధ పోవడానికి దారితీసే అనేక అంతర్లీన కారణాలు ఉండవచ్చు. ఇది మార్గదర్శకుడు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల నిమగ్నత నాణ్యతను ప్రభావితం చేస్తుంది. వివిధ వ్యవహర్తలు చేసే ప్రయత్నాలను విస్మరిస్తుంది. మార్గదర్శకత్వ కార్యక్రమం నుండి గరిష్ట ప్రయోజనాలను పొందేందుకు అటువంటి ఆసక్తి చూపని మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను మార్గదర్శకులు ప్రేరేపించాలి, ప్రోత్సహించాలి.

### 5.7.3 మార్గదర్శకులలో ప్రేరణ లోపించడం

కార్యక్రమం కోసం తగిన సంఖ్యలో మార్గదర్శకుల ఎంపిక అత్యంత సాధారణ సవాళ్లలో ఒకటి. ఆ సవాలు లాగే మార్గదర్శకుల ప్రేరణలు, నైపుణ్యం కూడా అంతే ముఖ్యమైనవి. ప్రేరణ లేకపోవడం వల్ల మార్గదర్శకులు తక్కువ కార్యనిమగ్నులవుతారు. ప్రభావవంతమైన పనితీరు ప్రదర్శించరు. ఇది నిష్ఫల మార్గదర్శక సంబంధానికి దారితీస్తుంది. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల్లో పేలవమైన ఫలితాలకు దారి తీస్తుంది.

కాబట్టి కార్యక్రమ ప్రారంభంలో తగిన మార్గదర్శకులను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. దీనితో పాటు మార్గదర్శకులకు సరైన శిక్షణను అందించడం, మార్గదర్శకత్వ సంబంధం అంతటా వారితో సంభాషించడం చాలా కీలకం.

### 5.7.4 అదనపు లేదా తగినంత స్థాయిలో లేని నిర్మాణం

మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వ్యక్తిగత అవసరాలను గుర్తించడం చాలా ముఖ్యం. కొంతమంది మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల, మార్గదర్శకులు వివిధ రకాల సాధనాలు, వనరులు అందుబాటులో ఉండడాన్ని అభినందిస్తారు. అయితే మరికొందరు వాటిని ఉపయోగించాలని బలవంతం చేస్తే ఒత్తిడికి గురవుతారు. మార్గదర్శకులు/మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల వారి అవసరాలు, సౌలభ్యం ప్రకారం వనరులు అందుబాటులోకి తెచ్చుకునే విధంగా కార్యక్రమాన్ని సమతుల్యం చేయడానికి ఒక మార్గాన్ని కనుగొనడం కీలకం.

### 5.7.5 విస్మరించే పరీక్షా సమయాలు

మార్గదర్శకత్వ కార్యక్రమంలోని స్పష్టమైన పరీక్షా సమయాలు కార్యక్రమంలో సునిర్వచిత ప్రారంభం, మధ్యభాగం, ముగింపు గురించి మార్గదర్శకులకు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. ఇది మార్గదర్శకుడు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఇద్దరికీ సంతృప్తిని ఇస్తుంది. ఉదాహరణకు మార్గదర్శక సంబంధం ముగింపు ప్రభావవంతంగా లేకపోతే మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అసంతృప్తి చెందుతారు. అయోమయానికి గురవుతారు. అభ్యసన ఫలితాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంలో అవగాహన ఉండదు.

### 5.7.6 మార్గదర్శకత్వంపై అపోహలు

మార్గదర్శకత్వంపై ఉన్న కొన్ని సాధారణ అపోహలు అడ్డంకులను సృష్టించగలవు. మార్గదర్శకత్వం గురించి విస్తృత ప్రచారంలో ఉన్న కొన్ని అపోహలు అడ్డంకులను కలిగిస్తాయి. అనుభవాన్ని ఎక్కువగా పొందకుండా పాల్గొనేవారిని నిరుత్సాహపరుస్తాయి. అనేక సాధారణ అపోహలను కింద చూడవచ్చు.

- "మార్గదర్శకత్వం కాలహరణ ప్రక్రియ"
- "మార్గదర్శకత్వంలో వృత్తి లేదా వ్యక్తిగత జీవితాలకు విలువ లేదు"
- "మార్గదర్శకత్వ ప్రయోజనాలను కేవలం మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మాత్రమే పొందుతారు. మార్గదర్శకులకు ఎలాంటి ప్రయోజనమూ ఉండదు."

సునిర్వచిత పాత్రలు, బాధ్యతలు, ఫలితాలతో కార్యక్రమ ప్రారంభంలోనే స్పష్టమైన అంచనాలను రూపొందించడం ఈ అపోహలను పరిష్కరించడానికి సహాయపడుతుంది. సరైన ప్రణాళిక, సహకారంతో మార్గదర్శకత్వ కార్యక్రమం చాలా కాలం పాటు కొనసాగవచ్చు. తర్వాత కూడా కొనసాగేవిధంగా ప్రభావాన్ని చూపుతుంది. కార్యక్రమం ఊపందుకున్న తర్వాత మార్గదర్శకత్వ సంస్కృతి అంతర్గతంగా నిబిడీకృతమవుతుంది. అధికారిక మార్గదర్శకత్వ కార్యక్రమాలతో పాటు అనధికారిక మార్గదర్శకత్వం తరచుగా అభివృద్ధి చెందుతుంది.

### 5.7.7 అందుబాటులో లేని మార్గదర్శకత్వం


మార్గదర్శకత్వ పరస్పర చర్యల అందుబాటును పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఏదైనా మార్గదర్శక నిర్మాణాన్ని రూపొందించాలి. ఉదాహరణకు పాఠశాలలో మార్గదర్శకత్వం అనేది వ్యక్తిగతంగా, నిర్ణీత కాలపరిమితుల మధ్య జరుగుతుంది. తద్వారా ఇది మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులందరికీ సులభంగా అందుబాటులో ఉంటుంది. ఏదేమైనప్పటికీ సాంకేతిక వేదిక వంటి లక్ష్యాలను చేరుకోవడానికి దేశవ్యాప్త మార్గదర్శక కార్యక్రమానికి భారీగా మౌలిక సదుపాయాలు అవసరం కావచ్చు. విధానాలు, మాధ్యమాలను రూపొందించేటప్పుడు మల్టీ డిసిప్లినరీ విధానాన్ని ఉపయోగించడం ద్వారా మార్గదర్శకత్వం మరింత అందుబాటులోకి వస్తుంది.

## 5.8 ఫిర్యాదుల పరిష్కార నెట్‌వర్క్

మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్కు సంబంధించిన ఫిర్యాదులను మరింత పారదర్శకతతో నిర్వహించేందుకు, పరిష్కరించేందుకు ఫిర్యాదుల పరిష్కార కమిటీని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి ఏర్పాటు చేస్తుంది. మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సరైన విధంగా జోక్యం చేసుకోవడంలో ఈ కమిటీ సహాయపడుతుంది. మార్గదర్శకత్వ వ్యవస్థ వారి అవసరాలకు మరింత ప్రతిస్పందించేలా చేయడానికి వారి సమస్యలు, సూచనలను పంచుకోవడానికి మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు అవకాశం కల్పిస్తుంది.

# అధ్యాయం VI

# జాతీయ మార్గదర్శకత్వ మౌలిక సదుపాయాల వ్యవస్థ



# అధ్యాయం -VI: జాతీయ మార్గదర్శకత్వ మౌలిక సదుపాయాల వ్యవస్థ


## 6.1 పరిచయం

మార్గదర్శకత్వ వ్యవస్థను భారీ స్థాయిలో విజయవంతంగా స్థాపించాలని మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో ఈ సాంకేతికతను ప్రారంభించడం చాలా కీలకం. జాతీయ మార్గదర్శకత్వ మౌలిక సదుపాయాల వ్యవస్థ-నేషనల్ మార్గదర్శకత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎన్.ఎం.ఐ.) వివృత మూల నిర్మాణ చట్రాల సమితి. జాతీయ డిజిటల్ విద్యా నిర్మాణ శాస్త్ర (నేషనల్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్కిటెక్చర్-ఎన్.డి.ఇ.ఏ.ఆర్.) నియమాలకు లోబడి ప్రామాణికత, విశ్వసనీయతలతో ఇది రూపొందుతుంది. ప్రస్తుతం మార్గదర్శకత్వ వ్యవస్థ అనుసంధానం కాకుండా వేర్వేరుగా నిర్వహణలో ఉంది. మార్గదర్శకత్వ పరిష్కారాల్లో ప్రస్తుతం అధికారిక నియమాలు లేనందువల్ల ఇలా విభజితంగా ఉంది. మార్గదర్శకులను కనుగొనడానికి వివిధ పరిష్కారాలు లేదా వ్యవస్థలను మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల ఉపయోగిస్తున్నారు. ఈ లోపాన్ని అధిగమించేందుకు బెక్న్ డి.ఎస్.ఇ.పి. ప్రోటోకాల్‌పై అమలవుతున్న ఐక్య మార్గదర్శకత్వ వినిమయసీమ (యూనిఫైడ్ మార్గదర్శకత్వం ఇంటర్‌ఫేస్ (యు.ఎం.ఐ.) ని నిర్వచించి, ప్రారంభించాలని జాతీయ మార్గదర్శకత్వ మౌలిక సదుపాయాల వ్యవస్థ- ఎన్.ఎం.ఐ. లక్ష్యంగా పెట్టుకుంది. విభిన్న మార్గదర్శక సేవలు, పరిష్కారాలు స్వతంత్రంగా పనిచేసేలా చూడాలని యు.ఎం.ఐ. లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా బహిరంగ పద్ధతులు, వివరణలు, వినిమయసీమల ద్వారా విభిన్న సేవల్లో మార్గదర్శకులు, మార్గదర్శకత్వం కార్యక్రమాల ఆవిష్కరణ ప్రారంభించాలని భావిస్తోంది. ఆవిష్కరణ, వైవిధ్యం, సందర్భ ఔచిత్యాన్ని తీసుకురావడానికి పర్యావరణ వ్యవస్థను శక్తిమంతం చేయడం అవసరం. ఐక్య మార్గదర్శకత్వ నెట్‌వర్క్ (యు.ఎం.ఎన్.)ను సృష్టించడాన్ని యు.ఎం.ఐ. ప్రారంభిస్తుంది. ఇక్కడ వివిధ పర్యావరణ వ్యవస్థ భాగస్వాములు పరిష్కారాలను సృష్టించవచ్చు, ఉపయోగించుకోవచ్చు. ఉపయోగపడే సందర్భాలలో మార్గదర్శకత్వం కోసం వారి పరిష్కారాలు/సేవలను విస్తరించవచ్చు.

మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు విభిన్న సందర్భాల్లో మార్గదర్శకత్వం సేవలు, పరిష్కారాలు సులభతరంగా అందుబాటులో ఉండేలా చూడడాన్ని ఎన్.ఎం.ఐ. లక్ష్యంగా పెట్టుకుంది. సూత్రాలు, సాంకేతిక భాగాలతో సహా దాని రూపకల్పనలోని ప్రతి దశలో ఈ లక్షణాలు బలోపేతం అవుతాయి.

## 6.2 రూపకల్పన సూత్రాలు

ఈ విభాగంలో ప్రాథమిక రూపకల్పన సూత్రాలు, ఉత్తమ అభ్యాసాలను వివరించడం ద్వారా ఎన్.ఎం.ఐ. అంకాత్మక మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకృతమైంది.




**చిత్రం 6.1: జాతీయ మార్గదర్శకత్వ మౌలిక వ్యవస్థ రూపకల్పన సూత్రాలు**

**అ. సూక్ష్మసేవల నిర్మాణం:** ప్రమాణాలు, వైవిధ్యాలను పరిష్కరించేందుకు మాడ్యులర్ సేవలను అవసరానికి అనుగుణంగా ఏకీకృతం చేయవచ్చు. వేర్వేరుగా ఉపయోగించవచ్చు. ఇది స్వేచ్ఛాయుత సూక్ష్మ సేవల ద్వారా మారుతున్న అవసరాలు, సందర్భం ప్రకారం కార్యాచరణ ప్రారంభాన్ని అనుమతిస్తుంది.

**ఆ. సురక్షితం. విశ్వసనీయం:** భద్రత, గోప్యతను నిర్వహించడం చాలా ముఖ్యం. అందువల్ల ఇది రూపకల్పనలో కీలకమైన భాగం. వినియోగదారులకు డేటా భద్రత, గోప్యతను నిర్ధారించేటప్పుడు డేటాను అందుబాటులో ఉంచేందుకు మౌలిక సదుపాయాల రూపకల్పన జరిగింది.

**ఇ. బహిరంగ ప్రమాణాలు:** వివిధ వినియోగ సందర్భాల్లో సహకారం లభిస్తుందని నిర్ధారించడానికి మౌలిక సదుపాయాల రూపకల్పనలో బహిరంగ ప్రమాణాలు, స్వతంత్ర పనితీరు చూపే వ్యవస్థ తప్పనిసరి. నిర్దిష్ట వేదికలు, యంత్రాంగం టెక్నాలజీలు లేదా భాషలతో సంబంధం లేకుండా స్వతంత్ర పనితీరును నిర్ధారించే ఓపెన్ ప్రోటోకాల్‌లు, అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ (ఏపీఐ)లను ఉపయోగించి ఎన్.ఎం.ఐ. నిర్మితమైంది. ఇది స్వతంత్ర పనితీరును అందించే ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల భిన్నమైన సాంకేతికతలతో నిర్మితమైన విస్తృత శ్రేణిలోని విభిన్న మార్గదర్శక పరిష్కారాలతో కలిసి పనిచేయడానికి బహిరంగ ఏపీఐలు వీలు కల్పిస్తాయి.

**ఈ. మాపన అనుకూలత,** స్థితిస్థాపకత: పర్యావరణ వ్యవస్థలో పెద్ద సంఖ్యలో వినియోగదారుల కోసం మాపనం చేయగలగడానికి, ప్రామాణికత, సమతల మాపనం ద్వారా కార్యకలాపాల మాపనం నిర్ధారితమవుతుంది.

**ఉ. పరిశీలనాత్మకత:** మార్గదర్శకత్వ పరస్పర చర్యల్లో పంపిణీ జరిగిన విలువైన సమాచారం పరిశీలన టెలిమెట్రీ ద్వారా ధ్రువీకృతమవుతుంది. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి/ మార్గదర్శకులు పాల్గొన్న అన్ని కార్యక్రమాలను నమోదు చేయడానికి, వినియోగం, విశ్లేషణలకు వాటిని అందుబాటులో ఉంచడానికి దీన్ని రూపొందించారు.

**ఊ. విశ్వసనీయ వేదిక:** మౌలిక సదుపాయాల లక్ష్యం మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు- ఉభయ పక్షాలకు అంతర్దృష్టి, ఉద్దేశ్యపూర్వక మార్గదర్శక అనుభవాలను సులభతరం చేయడానికి విశ్వసనీయ వేదికగా ఉండడం.. విశ్వసనీయమైన రిజిస్ట్రీలు, మార్గదర్శకులను తీసుకోవడం పట్ల తగిన శ్రద్ధతో వేదికలో ప్రామాణీకృత, ధ్రువీకృత మార్గదర్శకులను నిర్ధారించడం ద్వారా ఇది జరుగుతుంది.

**ఎ. వికేంద్రీకృతం, విభజితం:** నెట్‌వర్క్‌లో భాగమైన వేర్వేరు ప్రాంతాలలోని విశ్వసనీయ వ్యక్తులు/ స్థలాల నుండి డేటాను పొందడానికి, మార్పిడి చేయడానికి అప్లికేషన్లు, పరిష్కారాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన జరిగింది.

**ఏ. వేదిక ఆలోచన**: భాగస్వాముల (పరిష్కార కర్తల) పర్యావరణ వ్యవస్థను జాతీయ స్థాయిలో పని చేయడానికి వీలుగా వారి పరిష్కారాలు/సేవలను సృష్టించడానికి, విస్తరించడానికి సౌలభ్యం కల్పిస్తుంది.

**ఐ. ఏకీకృతం. ఏకరీతి కాదు:** మౌలిక సదుపాయాలు బహిరంగ ప్రమాణాలపై ఆధారపడి ఉంటాయి. ఇవి ఏకీకృత కార్యకలాపాలను సులభతరం చేస్తాయి. కలిసి పనిచేయడానికి విభిన్న పరిష్కారాలను అందిస్తాయి.

**ఒ. పర్యావరణ వ్యవస్థకు సానుకూలత:** మార్గదర్శకత్వ పరిష్కారాలు/ అనువర్తనల పర్యావరణ వ్యవస్థను యు.ఎం.ఐ. అందిస్తుంది. వివిధ స్థలాలంతటా సమాచారాన్ని ప్రభావితం చేయడానికి, వినియోగదారులకు ఏక గవాక్ష అందుబాటు వ్యవస్థను అందించడానికి ఈ పరిష్కారాలు/అప్లికేషన్లు కలిసి పని చేస్తాయి.

**ఓ. విస్తరణీయత:** నెట్‌వర్క్‌లో సులభంగా పాల్గొనేందుకు కొత్త సామర్థ్యాలు/వ్యక్తులను చేర్చే విధంగా మౌలిక సదుపాయాలు నిర్మితమయ్యాయి.

ఈ సదుపాయాలను పాటించడం ద్వారా యంత్రాంగం ప్రస్తుత సామర్థ్యాలు, ప్రయోజనాలను కొత్త వ్యక్తులు ప్రభావితం చేయడానికి వీలవుతుంది.

**ఔ. సమ్మిళిత రూపకల్పన:**

**i. వినియోగదారులు :**


వినియోగదారుల సందర్భోచిత, విభిన్న అవసరాలను తీర్చే పరిష్కారాలను రూపొందించడానికి మౌలిక సదుపాయాలు వీలు కల్పిస్తాయి. ఉదా: వివిధ వేదికల్లో ఫోన్లు, అంతర్జాలం, వివిధ భాషలు మొదలైనవి.

**ii. వ్యవస్థలు & ప్రక్రియలు:**

ప్రస్తుతం ఉన్న అప్లికేషన్లు, పరిష్కారాలు, కంటెంట్‌తో సహా విభిన్న వ్యవస్థలు, ప్రక్రియలను అనుసంధానించేందుకు, ఉపయోగాలను పొందేందుకు మౌలిక సదుపాయాల వ్యవస్థ రూపకల్పన జరిగింది.

## 6.3 మార్గదర్శకుడు- మార్గదర్శకత్వం పొందేవ్యక్తి పరస్పర చర్యలను ప్రారంభించడం


మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య నిరంతరాయ సమకాలిక, అసమకాలిక మార్గదర్శకత్వ పరస్పర చర్యలను ప్రారంభించడం ఎన్.ఎం.ఐ. ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. సార్వత్రిక అన్వేషణ, విశ్వాసం ద్వారా పరస్పర చర్యలు ప్రారంభమవుతాయి. అభిప్రాయాలతో ఈ పరస్పర చర్యల నిర్వహణ జరుగుతుంది. సాంకేతిక సదుపాయాలు కింది 6 కీలక కార్యకలాపాలకు వీలు కల్పిస్తాయి.




**చిత్రం 6.2: సాంకేతిక సదుపాయాలు వీలు కల్పించే కీలక కార్యకలాపాలు**

## 6.4 సాంకేతిక అంగాలు

నిర్మాణ సూత్రాలకు అనుగుణంగా, బహుళ మార్గదర్శక పరిష్కారాలను ప్రారంభించే విభిన్న సాంకేతిక భాగాలను ఎన్.ఎం.ఐ. దాని వినియోగదారుల కోసం అందిస్తుంది.




**చిత్రం 6.3: ఐక్య మార్గదర్శకత్వ యంత్రాంగం (యు.ఎం.డబ్ల్యు.) – విభాగవారీ వీక్షణం**

**అ. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ఇంటర్ ఫేస్ (యాప్/వెబ్ సైట్/ఇతర పరిష్కారాలు):** మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల తమ ఆసక్తులు, అవసరాల ఆధారంగా మార్గదర్శకులు, సదస్సులను కనుగొనడానికి ఈ ఇంటర్‌ఫేస్‌ను ఉపయోగించవచ్చు. తమకు ఆసక్తి ఉన్న మార్గదర్శకత్వ కార్యక్రమాల్లో వారు నమోదు చేసుకోవచ్చు.

**ఆ. మార్గదర్శకుని వినిమయసీమ (యాప్/వెబ్ సైట్/ఇతర పరిష్కారాలు):** మార్గదర్శకత్వం పొందేవ్యక్తులతో పరస్పర చర్యలు/సదస్సుల రూపకల్పన ప్రణాళికకు మార్గదర్శకులు ఈ వినిమయసీమను ఉపయోగిస్తారు. వివిధ పరస్పర చర్యల అంతర్దృష్టులు, విశ్లేషణలను కూడా మార్గదర్శకులు పొందవచ్చు.

**ఇ. మార్గదర్శకత్వ వర్గీకరణ:** జాతీయ మార్గదర్శక వర్గీకరణను రూపొందించి, జాతీయ మౌలిక సదుపాయాలలో భాగంగా పొందుపరుస్తారు. ఈ వర్గీకరణలో మార్గదర్శకుల లక్షణాలు, మార్గదర్శకత్వ అంశాలు, పరస్పర చర్య మాధ్యమాల వంటి కీలక విషయాలుంటాయి.

**ఈ. ఐక్య మార్గదర్శకత్వ వినిమయసీమ యూనిఫైడ్ మోనిటరింగ్ ఇంటర్ ఫేస్ (యు.ఎం.ఐ) ప్రవేశ మార్గం:** విభిన్న మార్గదర్శకత్వ సేవలు/పరిష్కారాలు స్వతంత్రంగా పనిచేసేలా యు.ఎం.ఐ. కృషి చేస్తుంది. తద్వారా విభిన్న సేవల్లో మార్గదర్శకులు/కార్యక్రమాలను ఆవిష్కరిస్తుంది. బహిరంగ ప్రోటోకాల్‌లపై బహిరంగ నెట్‌వర్క్‌ని సృష్టించడం ద్వారా అభ్యసన/మార్గదర్శకత్వ సేవలను క్రమబద్ధీకరించడం యు.ఎం.ఐ. లక్ష్యం.

**ఉ. యాప్ రిజిస్ట్రీ:** ఇంటర్‌ఫేస్‌ను ఉపయోగించే అన్ని మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లు, ఇతర పరిష్కారాల రిజిస్ట్రీ ఇందులో ఉంటుంది.

**ఊ. సర్వీస్ రిజిస్ట్రీ:** గేట్‌వేకు సబ్‌స్క్రయిబ్ చేసిన మార్గదర్శకత్వ వ్యవస్థల (అప్లికేషన్స్) రిజిస్ట్రీ ఇందులో ఉంటుంది.

**ఎ. బహిర్గత రిజిస్ట్రీ:** పర్యావరణ వ్యవస్థలోని ధ్రువీకృత మార్గదర్శకులకు చెందిన వివిధ వికేంద్రీకృత విశ్వసనీయ రిజిస్ట్రీలు ఇందులో ఉంటాయి. (విద్యాసంస్థలు, రాష్ట్ర విభాగాలు, సి.ఎస్.ఓ. లు)

ఏ. మార్గదర్శకత్వ సేవలు: మౌలిక సదుపాయాలతో అందించే సూక్ష్మ సేవల ద్వారా మార్గదర్శకులు తమ సదస్సుల రూపకల్పనకు సంబంధించిన ప్రణాళిక పూర్తిచేయగలరు. మార్గదర్శకులు-మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల మధ్య ముఖ్యమైన పరస్పర చర్యలను ఈ సూక్ష్మ సేవలు అందించగలవు.

## 6.5 ఐక్య మార్గదర్శకత్వ వ్యవస్థ

టెక్స్ వికేంద్రీకృత నైపుణ్య, విద్యా ప్రోటోకాల్ (డీ-సెంట్రలైజ్డ్ స్కిల్లింగ్ అండ్ ఎడ్యుకేషన్ ప్రోటోకాల్- డి.ఎస్.ఇ.పి.) ప్రమాణాలపై రూపొందిన యంత్రాంగం ఇంటర్ ఫేస్ యు.ఎం.ఐ. ఈ యంత్రాంగం వివిధ ప్రొవైడర్లు, వినియోగదారులు సజావుగా పరస్పర చర్యల్లో పాల్గొనేందుకు అనుమతిస్తుంది.

### 6.5.1 కనుగొనగల సామర్థ్యం

అనుభవజ్ఞులైన రిసోర్స్ పర్సన్లు/ రిటైర్డ్ ప్రొఫెసర్లు/ఉపాధ్యాయులు మొదలైన మార్గదర్శకులు అందరూ తమ పరికరాల్లో ఏ మార్గదర్శకత్వం అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేసినప్పటికీ ఒకే ఇంటర్‌ఫేస్‌లో కనిపిస్తారు. యాక్సెస్ చేయగలరు. వినియోగదారులను వనరులతో కనెక్ట్ చేయడానికి అనేక అప్లికేషన్‌లను ఇన్‌స్టాల్ చేయడం కంటే ఒకే ప్లాట్‌ఫామ్‌లో భారీ సంఖ్యలో మార్గదర్శకులను యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది.

### 6.5.2 విశ్వాసం

ప్లాట్‌ఫాంలో నిమగ్నమై ఉన్న భాగస్వాములందరి మధ్య విశ్వాసం ఏర్పడినప్పుడు మాత్రమే ప్రభావవంతమైన మార్గదర్శక పరస్పర చర్యలు జరుగుతాయి. వివిధ విద్యాసంస్థలు, రాష్ట్ర విభాగాల విశ్వసనీయ మార్గదర్శకుల రిజిస్ట్రీల ద్వారా ట్రస్ట్ ప్రారంభమవుతుంది. ప్లాట్‌ఫారంలోని విశ్వసనీయ మార్గదర్శకులందరికీ ధృవీకృత యోగ్యతాపత్రం జారీ చేస్తారు.

## 6.6 ఏకీకృత మార్గదర్శకత్వ వ్యవస్థ (యూనిఫైడ్ మెంటరింగ్ యంత్రాంగం)

ఎన్.ఎం.ఐ. నిరంతర అభివృద్ధి, వినియోగం, మెరుగుదల కోసం పర్యావరణ వ్యవస్థ విధానాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. ఆవిష్కరణ, వైవిధ్యం, సందర్భ ఔచిత్యాన్ని తీసుకురావడానికి పర్యావరణ వ్యవస్థను శక్తిమంతం చేయడం అవసరం. వివిధ పర్యావరణ వ్యవస్థ వ్యవహర్తలను ప్రభావితం చేయడానికి, ఎన్.ఎం.ఐ.కి సహకరించడానికి ఉత్ప్రేరకపరిచే ప్రయత్నం యు.ఎం.ఎన్. పరిష్కారాలను ఉపయోగించడానికి, రూపొందించడానికి భాగస్వాముల పర్యావరణ వ్యవస్థకు ఇటువంటి మౌలిక సదుపాయాలు వీలు కల్పిస్తాయి. మార్గదర్శకత్వం అవసరమయ్యే సందర్భాల్లో మార్గదర్శకత్వం కోసం వారి పరిష్కారాలు/సేవలను విస్తరించడానికి అనుమతిస్తాయి. ప్లాట్‌ఫాం సమగ్ర, ఏకరీతి, అవిభాజ్య పరిష్కారంగా నిర్మితం కాలేదని నిర్ధారించడానికి ఇది మౌలిక మానసిక మార్పుల నుండి వస్తుంది.

ఈ నెట్‌వర్క్‌ను రూపొందించడంలో, కొనసాగించడంలో సంబంధిత భాగస్వాములందరితో క్రమం తప్పకుండా ప్రయత్నాలు జరుగుతాయి. యంత్రాంగం పెరుగుతూనే ఉండేలా బిల్డింగ్ బ్లాక్‌లు, ఓపెన్ ప్రోటోకాల్‌లతో కూడిన మౌలిక సదుపాయాల సాంకేతిక రూపకల్పన కృషి చేస్తుంది.

## 6.7 ప్లాట్ ఫాం నిర్వహణ

ఎన్.ఎం.ఐ.ని ప్రభావితం చేసే మార్గదర్శకత్వ కార్యక్రమం ఆశించిన ఫలితాలను సాధించేలా చేయడానికి ప్రభావవంతమైన పాలనా నెట్‌వర్క్ అవసరం. సుపరిపాలన కోసం కింది ప్రమాణాలు, ప్రశ్నలను పరిష్కరించాల్సి ఉంటుంది.

**పట్టిక 6.1: విధానం, ప్రశ్నలు**

| విధానం | ప్రశ్నలు |
|---|---|
| **అనుగుణ్యం** | • వినియోగదారుల స్థానిక, సామాజిక-ఆర్థిక పరిస్థితులకు సాంకేతిక మౌలిక సదుపాయాలు అనుగుణ్యంగా, అనుకూలంగా ఉన్నాయని మీరు ఎలా నిర్ధారిస్తారు?<br>• ప్లాట్‌ఫాం పరస్పర చర్యలు నిర్మాణాత్మక పరస్పర చర్యలపై ఆధారపడి ఉన్నాయని మీరు ఎలా నిర్ధారిస్తారు?<br>• మౌలిక సదుపాయాలను ప్రభావితం చేసే కార్యక్రమ యాజమానుల ద్వారా తగిన అభిప్రాయ సేకరణ నెట్‌వర్క్ ఏర్పాటు జరిగిందని మీరు ఎలా నిర్ధారిస్తారు? |
| **సుస్థిరత** | • ప్లాట్‌ఫాం, డేటా మొదలైనవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి?<br>• ప్లాట్‌ఫాం ఉపయోగం సమర్థవంతంగా జరిగిందని, తగిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటారని మీరు ఎలా నిర్ధారిస్తారు? ఇందులో శిక్షణ కార్యక్రమాలు, అభిప్రాయ సేకరణ నెట్‌వర్క్ ఉంటాయి. |
| **పరిణామశీలత** | • డేటా, సాఫ్ట్‌వేర్, కంటెంట్ మొదలైనవి అందించడానికి మీరు భాగస్వాములకు ఎలా వీలు కల్పిస్తారు?<br>• సేవల ఆవిష్కరణ, వినియోగానికి మీరు ఎలా వీలు కల్పిస్తారు?<br>• ప్లాట్‌ఫాం పొడిగింపుకు మీరు ఎలా వీలు కల్పిస్తారు? |

# అధ్యాయం VII

# ప్రయాణం, భవిష్యత్ మార్గం



# అధ్యాయం-VII: ప్రయాణం, భవిష్యత్ మార్గం

## 7.1 మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ ప్రయాణం

మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ ఏర్పాటును 2021-22 సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ విధిగా ప్రకటించారు. ఈ పనిని నిర్వహించే బాధ్యతను జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి- ఎన్.సి.టి.ఇ.కి విద్యామంత్రిత్వ శాఖ అప్పగించింది. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ అభివృద్ధి పద్ధతులపై పరిశోధనలు జరిగాయి. వివిధ భాగస్వాముల నుండి సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానించడం కోసం 2021 నవంబరులో జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి వెబ్‌సైట్, మై గవ్ పోర్టల్‌లలో మార్గదర్శకత్వంపై అధికారిక పత్రం ప్రాథమిక నమూనాను ఉంచారు. ఆ తర్వాత, మార్గదర్శకత్వంపై అధికారిక పత్రం రూపకల్పన కోసం క్షేత్ర స్థాయి నుండి ఉన్నత స్థాయి దాకా అభిప్రాయ క్రోడీకరణ విధానంలో అభిప్రాయాలు, ఆలోచనలను సేకరించేందుకు దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, విద్యా పరిపాలకులు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉపాధ్యాయ విద్యావేత్తలు, ఎస్.సి.ఇ.ఆర్.టి.లు, జిల్లా ఉపాధ్యాయ శిక్షణాసంస్థలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర భాగస్వాములతో 15 బహిరంగ సభా చర్చలు జరిగాయి. (ఉల్లేఖనం అనుబంధం-IV).

దేశవ్యాప్తంగా 2022 జులై 29న కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని 30 పాఠశాలల్లో (15 కేంద్రీయ విద్యాలయాలు, 10 జవహర్ నవోదయ విద్యాలయాలు, 5 సి.బి.ఎస్.ఇ. పాఠశాలలు) మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ కార్యకలాపాలను జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి పైలట్ పద్ధతిలో ప్రారంభించింది. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ పై 30 మంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారులతో రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. వివిధ డొమైన్‌ల నుండి 60 మంది మార్గదర్శకులను జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి ఎంపిక చేసింది. ఎంపిక చేసిన 60 మంది మార్గదర్శకుల కోసం రెండు రోజుల సామర్థ్య పెంపు కార్యశాల జరిగింది. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ వెబ్ పోర్టల్ (ఉల్లేఖనం అనుబంధం-V) ప్రారంభమైంది. ఆవిష్కరణ, విశ్వాసం, నిర్మాణాత్మక ప్రతిపుష్టిపై ఆధారపడిన సమర్థవంతమైన మార్గదర్శక సదస్సులను నిర్వహించడానికి ఇది మధ్యవర్తిగా పనిచేస్తుంది. మార్గదర్శకత్వ పరస్పర చర్యలను ప్రభావవంతంగా, సమర్థవంతంగా సులభతరం చేయడంలో మార్గదర్శకులకు సహాయం చేయడానికి వివిధ మాడ్యూళ్ల రూపకల్పన జరిగింది.

పైన పేర్కొన్న అంతర్గత సంప్రదింపులు, 15 బహిరంగ సభా చర్చలతో పాటు మార్గదర్శకులు, ఇతర భాగస్వాములు, ఔట్ రీచ్ కార్యక్రమాల నుండి స్వీకరించిన అభిప్రాయాలు, సూచనలను చేర్చిన తర్వాత మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ పై నీలిపుస్తకం ఖరారైంది. మార్గదర్శకత్వానికి జాతీయ మిషన్ అమలు, పర్యవేక్షణ, విశ్లేషణలను సులభతరం చేయడానికి జాతీయ ఉపాధ్యాయ విద్యామండలిలో డిజిటల్ వేదిక అయిన నేషనల్ సెంటర్ ఫర్ టీచర్ క్వాలిటీ (ఎన్.సి.టి.క్యూ.) ఏర్పాటు జరిగింది. ఈ జాతీయ ఉపాధ్యాయ నాణ్యతా కేంద్రం- ఎన్.సి.టి.క్యూ. నుండి యూనిఫైడ్ మోనిటరింగ్ ఇంటర్‌ఫేస్ (యు.ఎం.ఐ.) నిర్వహణ జరుగుతుంది.

## 7.2 భవిష్యత్ మార్గం

ఉపాధ్యాయుల వృత్తిపరమైన వికాసం, అభివృద్ధికి ఎన్.ఎం.ఎం. ఒక అమూల్యమైన చొరవ. మార్గదర్శకుల పాత్ర వారి మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు మార్గదర్శకత్వం, సహకారం, నైపుణ్యాన్ని అందించడం. ఇది జ్ఞానాన్ని పంచుకోవడం, సహకారం, ప్రతిఫలనం కోసం ఒక వేదిక. ఎన్.ఎం.ఎం. కోసం అమలు ప్రణాళిక రూపకల్పన కింది విధంగా జరిగింది.

**మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల కోసం మార్గదర్శకత్వ పరిష్కార**

- మార్గదర్శక కార్యక్రమాలకు సహాయపడే కార్యక్రమ వనరులు/సహాయక సామగ్రి, ప్రామాణిక పనితీరు విధానాలు (ఎస్.ఓ.పి.) మొదలైనవాటిని రూపొందించడం.

**ఎస్ఎస్ఎమ్ కార్యక్రమ ఆవిష్కరణ**

- వేయి మంది మార్గదర్శకుల సమూహ రూపకల్పన
- మార్గదర్శకుల కోసం మార్గదర్శక వనరుల సృష్టి/ అనువాదం
- కీలక రిసోర్స్ పర్సన్లు/మార్గదర్శకుల సామర్థ్య నిర్మాణం
- జాతీయ అవార్డులు/సర్టిఫికెట్లు/ ఎస్.పి.ఎస్.టి. కి అనుసంధానం మొదలైన ద్రవ్యేతర ప్రోత్సాహకాలు మార్గదర్శకులకు లభిస్తాయి.

**జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి ద్వారా పరిశోధన, సమీక్ష**

- కార్యక్రమ నిరంతర మూల్యాంకన
- మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల నుండి అభిప్రాయ సేకరణ

చిత్రం 7.1: భవిష్యత్ మార్గం

# ఆధారాలు


Hansman, C. A. (Ed.). (2002). Critical perspectives on mentoring: Trends and issues. ERIC Clearinghouse on Adult, Career, and Vocational Education, Center on Education and Training for Employment, College of Education, the Ohio State University.

Knowles, M. S. (1980). The modern practice of adult education: From pedagogy to andragogy. Englewood Cliffs, NJ: Cambridge Adult Education.

Kukreja, S., Arora, R., Mahajan, R., & Singh, T. (2020). Mentorship Program: Modern Outlook of Traditional Knowledge. International Journal of Applied and Basic Medical Research, 10(2), 65–67. https://doi.org/10.4103/ijabmr.IJABMR_109_20

Ministry of Human Resource Development. (2020, July 29). National Education Policy 2020. www.Education.Gov.In; Government of India.

https://www.education.gov.in/sites/upload_files/mhrd/files/NEP_Final_English_0.pdf#page=29&zoom=100,97,630

National Institute of Technical Teachers Training and Research. (2020, September). Making Mentoring Relevant: NEP 2020 PERSPECTIVE. NITTTR (nitttrc.ac.in); National Institute of Technical Teachers Training and Research. Retrieved from ReportonMakingMentoring.pdf (nitttrchd.ac.in)

National University of Educational Planning and Administration (NUEPA) New Delhi, Teachers in the Education System, How We Manage the Teacher Workforce in India. (2016).http://www.niepa.ac.in/download/Research/Teachers_in_the_Indian_Education_System.pdf

National University Of Educational Planning And Administration (NUEPA) (2014) School Leadership Development National Program Design and Curriculum Framework. National University of Educational Planning and Administration (NUEPA). https://www.education.gov.in/en/sites/upload_files/mhrd/files/upload_document/SLDP_Framework_NCSL_NUEPA.pdf

Parsloe, E., & Leedham, M. (2009). Coaching and mentoring: Practical conversations to improve learning. Kogan Page Publishers. Retrieved from https://rb.gy/9e732

Soka Gakkai. (2020). The Oneness of Mentor and Disciple. Soka Gakkai (Global).

https://www.sokaglobal.org/resources/study-materials/buddhist-concepts/the-oneness-of-mentor-and-disciple.html#:~:text=In%20Buddhism%2C%20which%20is%20concerned,to%20free%20them%20from%20suffering

Together Platform. “Mentor Handbook.” Together Platform, https://www.togetherplatform.com/handbook/mentor. Accessed 16 Aug. 2021.

# అనుబంధాలు

**I. మార్గదర్శకుడు ఎంపిక కోసం నిర్మాణ రూపకల్పన:**

మార్గదర్శకుడు ఎంపిక ప్రక్రియ కోసం ప్రతిపాదించిన రూపం

**II. మార్గదర్శకుల పాత్రలు, బాధ్యతలు**

మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం మార్గదర్శకుల పాత్రలు, బాధ్యతల జాబితాను సిద్ధం చేస్తున్నప్పుడు సంప్రదించవలసిన నమూనా సాధనం.

**III. ఎస్ఎస్ఎమ్ కోసం 15 బహిరంగ సభాచర్చలు**

**IV. ఎస్ఎస్ఎమ్ వెబ్ పోర్టల్**

*అనుబంధం - I*

## *మార్గదర్శకుల ఎంపిక కోసం నిర్మాణ రూపం*

*మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం*

### *మార్గదర్శకుల ఎంపిక*

**లక్ష్యం:** మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం మార్గదర్శకులను ఎంపిక చేయడానికి స్క్రీనింగ్ ప్రక్రియను రూపొందించడం, అమలు చేయడం.

**హోదా కు ఉద్దేశించిన:**


**కార్యక్రమం రూపశిల్పి**


**కార్యక్రమం నిర్వాహకుడు**

ఆదర్శవంతమైన మార్గదర్శకునికి కొన్ని లక్షణాలు ఉంటాయి. తద్వారా మార్గదర్శకులు, మార్గదర్శకత్వం పొందేవ్యక్తులు - ఉభయులూ సంబంధం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందుతారు.

### మార్గదర్శకుల లక్షణాలు


**వైవిధ్యం గురించిన అవగాహన**


**సమర్థవంతమైన సమాచార ప్రసార**


**సహానుభూతి**


**అనుభవం**


**సరళత**


**స్ఫూర్తిదాయకం**


**నాయకత్వ నైపుణ్యాలు**


**నైపుణ్యం**


**ప్రతిఫలనం**


**విమర్శనాత్మక ఆలోచన**


**సృజనాత్మకత**

మార్గదర్శకులుగా ఎంపిక కోసం ఉత్సాహం ప్రదర్శించేవారి లక్షణాలను స్క్రీనింగ్ ప్రక్రియను ఉపయోగించి పరీక్షించాలి. కార్యక్రమ అమలు స్థాయిని దృష్టిలో పెట్టుకుని స్క్రీనింగ్ ప్రక్రియను రూపొందించాలి. అందుబాటులో ఉన్న వనరులు, దరఖాస్తుదారుల సంఖ్యపై ఆధారపడి ఎంపిక ప్రక్రియను నిర్వహించాలి. ఈ ప్రక్రియ సాంకేతికత సహాయంతో సమాచార-సేకరణ పద్ధతులు, వ్యక్తిగత కార్యకలాపాలు, ఇంటర్వ్యూల మిశ్రమంగా ఉండాలి.

*మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం*

## మార్గదర్శకుని ఎంపిక

**దరఖాస్తు పత్రం**



ప్రాథమిక వివరాలు, మునుపటి అనుభవాలు, నైపుణ్యానికి సంబంధించిన ఆధారాలు మొదలైన వాటిపై సమాచారాన్ని సేకరించడానికి ప్రాథమిక దరఖాస్తు పత్రాన్ని ఉపయోగించాలి. ఆన్‌లైన్ అభ్యసన పరిస్థితుల్లో సవాళ్లను పరిష్కరించడంలో మార్గదర్శకుల ధోరణి/సామర్థ్యాన్ని అంచనా వేయడానికి దరఖాస్తు పత్రంలో కేస్ స్టడీ కూడా అంతర్భాగంగా ఉంటుంది. భారీ స్థాయి కార్యక్రమాల కోసం, తక్కువ వనరుల లభ్యత ఉండే ఇతర కార్యక్రమాల కోసం దరఖాస్తుదారులను అంచనా వేయడానికి ఉపయోగించే ఏకైక సాధనం ఈ పత్రం. చిన్న స్థాయి కార్యక్రమాల్లోనూ, అధిక వనరుల లభ్యత ఉండే కార్యక్రమాల్లోనూ ఈ పత్రంతో పాటు ఇంటర్వ్యూ కూడా నిర్వహించవచ్చు.

**పరస్పర చర్య/ మౌఖిక పరీక్ష**



దరఖాస్తుదారుని మరింత వ్యక్తిగతంగా అర్థం చేసుకోవడానికి, దరఖాస్తు పత్రం ద్వారా పరీక్షించడానికి కష్టతరమైన కొన్ని నైపుణ్యాలను విశ్లేషించడానికి ఇంటర్వ్యూ సహాయపడవచ్చు. శ్రద్ధ, క్రియాశీలత, విశ్లేషణాత్మక తార్కికత మొదలైన ప్రతిస్పందన లక్షణాలను పరీక్షించే ప్రశ్నలు ఇందులో ఉంటాయి.

ఆన్‌లైన్ వేదికలు, అనుబంధిత డేటాబేస్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు, వీడియో కాన్ఫరెన్సింగ్ సాధనాలు మొదలైనవాటిని దరఖాస్తులను స్వీకరించడానికి, అంచనా వేయడానికి, విశ్లేషించడానికి ఉపయోగించవచ్చు.

*మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం*

# మార్గదర్శకుల ఎంపిక

**ప్రాథమిక వివరాలు**

- పేరు
- సంప్రదింపు సమాచారం (ఫోన్/చిరునామా/ఇ-మెయిల్)
- భాషా నైపుణ్యత
- అనుబంధ సంస్థ (పేరు, నగరం, రాష్ట్రం, దేశం)

**అనుభవం**

- ప్రస్తుత పాత్ర/హోదా
- క్షేత్రస్థాయి అనుభవం
- ప్రస్తుత పాత్రలో పనిచేసిన అనుభవం

**జ్ఞానం, ప్రావీణ్యం**

- నైపుణ్య నిర్ధారణ పరీక్ష కోసం మార్గదర్శకత్వ కార్యక్రమం నిర్దేశించిన అంశాల ఆధారంగా ప్రశ్నాపత్రం
- మార్గదర్శక కార్యక్రమ విషయంతో నిమగ్నమవ్వడం గత అనుభవానికి సాక్ష్యం -. బోధన లేదా అభ్యసనల ద్వారా
- సంబంధిత అవార్డులు, సన్మానాలు, ఈ రంగంలో సాధించిన విజయాలు

**క్రియాశీలత**

వారు ఎందుకు మార్గదర్శకుడుగా ఉండాలనుకుంటున్నారనే విషయంపై వ్యాసరూప/ఇంటర్వ్యూ ప్రశ్నలు:

- కార్యక్రమానికి దరఖాస్తు చేయడంలో వారి లక్ష్యం ఏమిటి?
- కార్యక్రమానికి వారు ఏం లబ్ధి చేకూరుస్తారు?
- కార్యక్రమం నుండి వారు ఎలా ప్రయోజనం పొందుతారు?
- ఈ కార్యక్రమం ద్వారా విద్యావ్యవస్థ ఎలా ప్రయోజనం పొందుతుందని వారు భావిస్తున్నారు?

**శ్రద్ధ, ఆలోచనాత్మకత**

మార్గదర్శకత్వ కార్యక్రమం ద్వారా పరిష్కరించడానికి ఉద్దేశించిన సమస్యలకు సంబంధించిన కేస్ స్టడీస్.

తదుపరి ప్రశ్నలు బహుళైచ్ఛిక లేదా ఆత్మాశ్రయమైనవి. వీటిని దరఖాస్తు పత్రంలో కానీ వ్యక్తిగతంగా కానీ అడగవచ్చు. కింది అంశాల్లో వారి సామర్థ్య పరీక్ష:

- సవాళ్లను గుర్తించడం,
- తగిన సహకార రూపకల్పన,
- చట్రం సూచనలు & అభిప్రాయం,
- సమస్యలను పరిష్కరించడం।
- వివిధ నాయకత్వ శైలులను అర్థం చేసుకోవడం,
- అసమ్మతి, నిష్క్రియాత్మకతల నిర్వహణ
- సమాధానాలు తెలియకపోవడాన్ని నిర్వహించడం

**ప్రేరణాత్మకత, ఉత్ప్రేరకం**

వారు తమ బృందాన్ని నిరంతర అభ్యసన, అభివృద్ధి వైపు ఎలా ప్రేరేపిస్తారనే దానిపై వివరణ కోసం వీడియో ప్రాంప్ట్/ఇంటర్వ్యూ ప్రశ్నలు అడుగుతారు. దరఖాస్తుదారులో ఉండే కింది సామర్థ్యాలను ప్రతిస్పందన ద్వారా పరీక్షిస్తారు.

- స్పష్టమైన ప్రసంగం
- బాడీ లాంగ్వేజి సరైన ఉపయోగం
- ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి తగినంత వివరణ
- ప్రతిబింబించే ఆలోచన ప్రదర్శన
- ఉత్తేజిత ప్రసంగం
- స్ఫూర్తిదాయక కథనం

*అనుబంధం - II*

# *మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం*

*మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం*

## మార్గదర్శకుడు పాత్రలు, బాధ్యతలు

**లక్ష్యం:** విజయవంతమైన మార్గదర్శక సంబంధానికి మార్గదర్శకుల పాత్రలు, బాధ్యతలను గుర్తించడం

**పాత్ర**

మార్గదర్శకత్వం పొందేవ్యక్తితో చర్చల ఫలితంగా నిర్దిష్ట లక్ష్యాలు, గమ్యాలపై ఆధారపడి మార్గదర్శకులు మార్గదర్శకత్వం, సలహాలు, ప్రతిపుష్టి, సహకారాలను అందిస్తారు.


***బాధ్యతలు***



**సిద్ధపడటం**



**సహకారం**



**వృద్ధిపొందటం**

- మార్గదర్శకత్వం ముగియడానికి అంగీకరించిన సమయం వరకు మార్గదర్శకత్వం పొందేవ్యక్తి(ల)తో రోజూ సమావేశం కావడానికి నిబద్ధత, సంబంధాన్ని పెంపొందించడం
- గోప్యతకు వీలు కల్పించే సురక్షితమైన, సహాయక స్థలాన్ని సృష్టించడం ద్వారా మార్గదర్శకత్వం పొందేవ్యక్తి(ల)తో విశ్వసనీయ సంబంధాన్ని ఏర్పరచుకోవడం. మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల, మార్గదర్శకుల హద్దులను గౌరవించడం
- మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల తమ పెరుగుదల, అభివృద్ధి, కెరీర్ ప్లానింగ్‌కు బాధ్యత వహించే విధంగా మార్గదర్శకత్వం పొందేవ్యక్తి-ఆధారిత సంబంధం కోసం ఒక కార్యక్షేత్ర ఏర్పాటు
- మార్గదర్శకత్వం పొందేవ్యక్తి(లు), మార్గదర్శకత్వం కార్యకలాపాల పర్యవేక్షకులతో స్పష్టమైన సమాచార ప్రసారం



**సిద్ధపడటం**



**సహకారం**




**వృద్ధిపొందటం**

- మార్గదర్శకత్వం పొందేవ్యక్తితో మార్గదర్శకత్వ సంబంధం కోసం మార్గదర్శకత్వం పొందేవ్యక్తి స్పష్టమైన లక్ష్యాలు, గమ్యాలను నిర్ధారించడం. ఆ దృక్కోణం ఆధారంగా ఒక కార్యాచరణ ప్రణాళిక వైపు వారికి మార్గనిర్దేశం చేయడం
- తమ స్వంత ప్రయాణం గురించి ప్రతిస్పందించడం. నైపుణ్యాన్ని పంచుకోవడానికి తమ మార్గదర్శకత్వం పొందేవ్యక్తి(ల) కోసం సంబంధిత ఉదాహరణలను వ్యక్తీకరించడం.

*మార్గదర్శకత్వ కార్యక్రమం కోసం*

## మార్గదర్శకుని పాత్రలు, బాధ్యతలు

- సమస్య చుట్టూ ఆలోచనాత్మకమైన సంభాషణలను ప్రోత్సహించడం ద్వారా మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల సమూహాలకు మార్గదర్శక సదస్సులను సమర్థవంతంగా సులభతరం చేయడం
- తమ విభిన్న మార్గదర్శకుల దృక్కోణాల్లో వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం, ప్రశంసించడం
- సురక్షిత మార్గాల్లో వైరుధ్యాలను గుర్తించడం, వాటిపై పని చేయడం. మార్గదర్శకత్వం పొందేవ్యక్తితో విభేదాలపై చర్చను ఆహ్వానించడం
- సమస్యపై వారి అవగాహనను స్పష్టం చేయడానికి అన్వేషణాత్మక ప్రశ్నలను అడగడం (ఓపెన్ ఎండెడ్ గా ఉండే "ఎలా","ఏమిటి" మొదలైన ప్రశ్నలు)
- మార్గదర్శకత్వం పొందేవ్యక్తి మాటలను శ్రద్ధగా వినడం. తమ మాటలను విన్నట్టు మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల భావించేలా చేయడం
- మార్గదర్శకత్వం పొందేవ్యక్తికి సౌకర్యవంతమైన సవాళ్లను అందించడం ద్వారా మార్గదర్శకత్వం పొందేవ్యక్తులను మెరుగుపరిచే దిశగా కృషి చేయడం. ప్రస్తుత సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్తు కోసం పోరాట వ్యూహాలను అభివృద్ధి చేయడానికి వారికి సాధికారికత కల్పించడం.
- మార్గదర్శకత్వం పొందేవ్యక్తుల అవసరాల ఆధారంగా మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు సహకారాన్ని వర్గీకరించడం
- నిజాయితీగా ఉండే బహిరంగ, సానుకూల, నిర్మాణాత్మక అభిప్రాయాన్ని అందించడం
- వృత్తిపరమైన అభివృద్ధి కార్యకలాపాలను గుర్తించడంలో; అవసరమైన వనరులు, ఇతర మార్గదర్శకులతో సంబంధాన్ని కలిగించటం, అనుసంధానించడం ద్వారా ఇతర మార్గదర్శకత్వం పొందేవ్యక్తులకు తోడ్పడడం.
- వారి సహకారంతో రూపొందిన కార్యాచరణ ప్రణాళిక పట్ల మార్గదర్శకత్వం పొందేవ్యక్తి(ల)ని జవాబుదారీగా ఉంచడం. క్రమ వ్యవధుల్లో కార్యాచరణ ప్రణాళికను సమీక్షించడం




- వారి ఉద్యోగం, మార్గదర్శక బాధ్యతల మధ్య సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం
- శిక్షణలు, ప్రతిస్పందనల కాలపరిమితులు మొదలైన వాటి ద్వారా మార్గదర్శక నైపుణ్యాలను పెంపొందించడానికి, మెరుగుపరచడానికి వృత్తిపర వికాస కార్యక్రమాల్లో భాగస్వామ్యం.

***అనుబంధం - III***

***ఎస్ఎస్ఎమ్ పై 15 ఓపెన్ హౌస్ చర్చల***

## ఎస్ఎస్ఎమ్ పై బహిరంగ సభా చర్చల జాబితా

| క్ర. సం. | సంస్థ/ విశ్వవిద్యాలయం పేరు | చర్చా విధానం | తేదీ | పాల్గొన్న రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు |
|---|---|---|---|---|
| 1. | కాటన్ విశ్వవిద్యాలయం, గువాహటి, అస్సాం | భౌతిక | 16.11.2021 | అస్సాం, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్ |
| 2. | ఎస్.సి.ఇ.ఆర్.టి., గ్యాంగ్ టక్, సిక్కిం | మిశ్రమ | 10.12.2021 | సిక్కిం, మిజోరాం |
| 3. | ఎస్.సి.ఇ.ఆర్.టి., జమ్మూ & కాశ్మీర్ | మిశ్రమ | 13.12.2021 | జమ్మూ & కాశ్మీర్, లద్దాక్ |
| 4. | ఎస్.సి.ఇ.ఆర్.టి., పాట్నా, బిహార్ | మిశ్రమ | 15.12.2021 | బిహార్, జార్ఖండ్ |
| 5. | ఢిల్లీ విశ్వవిద్యాలయం | భౌతిక | 16.12.2021 | ఢిల్లీ, హర్యానా |
| 6. | బనస్థలి విద్యాపీఠ్, రాజస్థాన్ | మిశ్రమ | 17.12.2021 | రాజస్థాన్ |
| 7. | ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ | మిశ్రమ | 18.12.2021 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 8. | ఎస్.సి.ఇ.ఆర్.టి., పూణే, మహారాష్ట్ర | మిశ్రమ | 28.12.2021 | మహారాష్ట్ర, గోవా |
| 9. | ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్, గాంధీనగర్, గుజరాత్ | భౌతిక | 30.12.2021 | గుజరాత్ |
| 10. | బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి, ఉత్తరప్రదేశ్ | మిశ్రమ | 12.01.2022 | ఉత్తర ప్రదేశ్ |
| 11. | ఎస్.సి.ఇ.ఆర్.టి., భోపాల్, మధ్యప్రదేశ్ | మిశ్రమ | 17.01.2022 | మధ్యప్రదేశ్ |
| 12. | ఎస్.సి.ఇ.ఆర్.టి., హిమాచల్ ప్రదేశ్ | మిశ్రమ | 20.01.2022 | హిమాచల్ ప్రదేశ్ |
| 13. | ఎస్.సి.ఇ.ఆర్.టి., పంజాబ్ | మిశ్రమ | 24.01.2022 | పంజాబ్ |
| 14. | హర్యానా కేంద్రీయ విశ్వవిద్యాలయం | మిశ్రమ | 04.03.2022 | హర్యానా, చండీగఢ్ |
| 15. | పాఠశాల విద్యా డైరెక్టరేటు, పుదుచ్చేరి | భౌతిక | 07.03.2022 | పుదుచ్చేరి |


*అనుబంధం - IV*

***ఎస్ఎస్ఎమ్ వెబ్ పోర్టల్***

## ఎస్ఎస్ఎమ్ కోసం వెబ్ పోర్టల్

**మార్గదర్శకుడు కోసం**

1. ప్రవేశించండి



## 2. నా ప్రొఫైల్



Sangita Pradhan

★★★★★

### Language(s) Known

| Sr. No. | Language | Speak | Read | Write |
|---|---|---|---|---|
| 1. | Hindi | ☑ | ☑ | ☑ |
| 2. | Marathi | ☑ | ☑ | ☑ |
| 3. | English | ☑ | ☑ | ☑ |

| | |
|---|---|
| Registration No. | MTR000064 |
| Full Name | Sangita Pradhan |
| Email | sangita********@gmail.com |
| Contact Number | 954******* |
| Gender | Female |
| Address | Ganganagar, Rajasthan |
| **Languages** | **English** |
| **Role** | **Teacher (Primary)** |
| **Area of Mentoring** | **Instructional Leadership Skills - Social Science** |
| **Professional Experience (in years)** | **15+** |

### About Yourself

Credited with extensive experience and professionalism having numerous key responsibilities in the field of education. Around 20 years of experience as an art educator. Always been passionate about teaching, focussed on vigorous planning & implementation at both State and National levels in various capacities. More..

### Current Work Status

Working

### Name of the organisation/school

(If retired, please mention the name of the school/organisation last worked at)

**Kendriya Vidyalaya, Ganganagar**

Click Here to Update your Profile


## 1. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి నమోదు

### ఎన్ఎన్ఎమ్ కోసం వెబ్ పోర్టల్

**మార్గదర్శకత్వం పొందేవ్యక్తి కోసం**



2. మార్గదర్శకత్వం పొందేవ్యక్తి ప్రొఫైల్



3. మార్గదర్శకుల కోసం ప్రతిపుష్టి

Somit Mishra

**Feedback for Mentor: Sangeeta Pradhan (Instructional Leadership Skills-Social Science)**

**On a Scale of I to V, V being the highest**

| Sr. No. | Questions | V | VI | III | II | I |
|---|---|---|---|---|---|---|
| 1. | How effective was the mentor in providing guidance and support during your interactions? | 0 | 0 | 0 | 0 | 0 |
| 2. | How much did the mentor challenge you to think critically and independently? | 0 | 0 | 0 | 0 | 0 |
| 3. | How effective was the mentor in providing guidance and support during your interactions? | 0 | 0 | 0 | 0 | 0 |
| 4. | To what extent was the mentor able to create a comfortable and safe environment for open communication and learning? | 0 | 0 | 0 | 0 | 0 |
| 5. | Refrain from encouraging mentees to ask questions during the discussion | 0 | 0 | 0 | 0 | 0 |

**Other Remarks (If any)**

It was an insightful learning experience. The mentor was supportive throughout the session.

राष्ट्रीय अध्यापक शिक्षा परिषद्
(भारत सरकार का एक सांविधिक निकाय)

NCTE

**National Council for Teacher Education**
(A Statutory Body of the Government of India)

By e-mail / Hand / Speed Post / Fax

**File No. NCTE-Acad013/3/2021-Academic Section-HQ** 20th September 2021

**OFFICE ORDER**

In supersession to office order of even number dated 31st August 2021, a Committee is constituted to work out the modalities for the creation of a national document and an online platform for Mentoring in Teacher Education at National Council for Teacher Education (NCTE) under National Mission for Mentoring. The details of the committee are given below:

| S. No. | Name and Organization | Designation |
|---|---|---|
| 1. | **Prof. S.C. Roy,** North Eastern Regional Institute of Education, Shillong | Chairperson |
| 2. | **Dr. Ashok Pandey,** Director, Ahlcon International School, Mayur Vihar Phase 1 Delhi | Member |
| 3. | **Prof. Sharad Sinha,** NCERT | Member |
| 4. | **Ms. Kalpana Kapoor** Educationist, Mentor and Leadership Coach | Member |
| 5. | **Shri Sushant Tharappan** Head, Infosys Leadership Institute | Member |
| 6. | **Shri Jagdish Babu,** Chief Operating Officer, Ekstep Foundation. | Member |
| 7. | **Shri Sanjay Purohit,** Chief Curator, Societal Platform | Member |
| 8. | **Dr. Amina Charania,** Associate Professor, Tata Institute of Social Sciences, Mumbai | Member |
| 9. | **Ms. Khushboo Awasthi** Chief Operating Officer, ShikshaLokam. | Member |
| 10. | **Shri Sushil Bhardwaj** State co-ordinator, Punjab | Member |
| 11. | **Shri Abhimanyu Yadav,** Section Officer, National Council of Teacher Education, New Delhi | Convener |

Cont. 2/-

जी-7, सेक्टर-10, द्वारका, नई दिल्ली -110075
G-7, Sector-10, Dwarka, New Delhi - 110075
Phone : +91-11-20893266, Fax : +91-11-20893270 Email : ms@ncte-india.org
Website : www.ncte.gov.in

-2-

| | | |
|---|---|---|
| 12. | **Ms. Monika Mishra**<br>Academic Consultant, NCTE | Co-convener |
| 13. | **Ms. Shailla Draboo**<br>Academic Consultant, NCTE | Co-convener |

**2. The Terms of Reference (ToR):**

i. Various sub-committees may be formed from among these members by the chairperson of the committee as per need.
ii. Identification of the focus areas and structured planning for mentoring including formulation of programmatic norms for the effective implementation of the mission as per the directive of NEP 2020.
iii. Formulation of norms for cross linking of experts from school to college.
iv. Review of data and membership received through digital consultation /institutional consultation.
v. Development of the manual on National Mission on Mentoring (NMM) containing guidelines for the prospective mentors and mentees which may be adapted/ adopted by the states /UTs in their own chapters of State Mentoring Mission.
vi. Setting up of Data Strategy Center for the NMM, at the national and regional levels in the headquarters of the National Council for Teachers Education (NCTE).
vii. Preparation of the short term and long-term mentoring manual on Indian languages and subjects specifically for underrepresented population targets groups etc.
viii. Formulation of guidelines for tapping up the potential of senior experienced and retired teachers and also include experts drawn from different sections of societies including professionals from different sectors such as engineering, medical, subject expert teachers, defense personnel, craft persons, trade persons music and dance practitioners etc.
ix. Developing and designing of platform for mentoring including matching of mentor and mentees, agreement and certainty matrix.
x. Chalking out the strategies for reaching out to the target audience of NMM, monitoring and their communication process.
xi. The detailed plan of Action on pilot run of NMM and development of the framework for the national level pool of mentors and mentees.
xii. The Chairperson of the Committee may co-opt other experts to the committee as per need.

2. The committee is expected to submit the complete report along with a plan of Action within a period of 3 months from 31st August 2021.

Cont. 3/-

-3-

3. The NCTE shall provide secretarial assistance for holding of virtual and face to face meetings of the committee and arrangements for payments of TA /DA /Sitting charges as per NCTE norms.

This has the approval of the competent authority.

**(Kesang Y. Sherpa, IRS)**
**Member Secretary, NCTE**

**Copy to:**

1. PS/SO to CP/MS for information please.
2. Deputy Secretary /Under Secretary GA/Academics/Accounts, NCTE
3. Copy to all members etc.
4. Guard /Office file.

NMM

NATIONAL MISSION FOR MENTORING

**పేరా 15.11, జాతీయ విద్యా విధానం-2020**

**పాఠశాల ఉపాధ్యాయులకు స్వల్ప, దీర్ఘకాలిక మార్గదర్శకత్వం/ వృత్తిపరమైన సహకారాన్ని  అందించడానికి ఇష్టపడే అత్యుత్తమ నిపుణులతో కూడిన ఒక జాతీయ మార్గదర్శకత్వ మిషన్ ఏర్పాటవుతుంది.**

**Language consultancy and translation facilitated by**
**National Translation Mission**
**Central Institute of Indian Languages, Mysore**

**జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి**

**(భారత ప్రభుత్వ చట్టబద్ధ సంస్థ)**

**National Council for Teacher Education**

**(A Statutory Body of the Government of India)**